మన సమగ్ర
# ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY




| రాజన్న సిరిసిల్ల | బుధవారం | 06.05.2026 | సంపుటి : 01 | సంచిక : 120 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | WEDNESDAY | 06.05.2026 | Volume : 01 | Issue : 120 | Pages : 12 | Cost : 2/- |

## బెంగాల్, అసోంలలో ఓట్ చోరీ

**జనాదేశాన్ను చోరీ చేసిన బిజెపి: మరోమారు రాహుల్ విమర్శలు**



**న్యూఢిల్లీ,మే 5 :** బెంగాల్, అసోంలో ఓటు చోరీ జరిగిందని విపక్షనేత రాహుల్ మరోమారు ఆరోపించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు దేశ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) ఓటమి చెందడంతో కొందరు కాంగ్రెస్ నేతలు సంబరాలు చేసుకోవడంపె

మిగతా2లో...

## శాసనసభా పక్ష నేతగా విజయ్ ఎన్నిక

- ప్రభుత్వం ఏర్పాటుపై సమావేశంలో చర్చ
- మెజార్టీ కోసం గవర్నర్‌ను15 రోజులు గడువు కోరిన టివికె
- పొత్తు కోసం ఎవరినీ అడుక్కోబోమని స్పష్టీకరణ



**చెన్నై,మే 5 :** తమిళనాడులో అత్యధిక స్థానాలు సాధించిన టీవీకే పార్టీ మెజారిటీకి కొద్ది దూరంలో ఉంది. ఇదే సమయంలో పార్టీ లెజిస్లేటివ్ లీడర్‌గా విజయ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆ పార్టీ ప్రకటించింది.

మిగతా2లో...

## బెంగాల్, అసోంలకు బిజెపి పరిశీలకుల నియామకం



**న్యూఢిల్లీ,మే 5 :** పశ్చిమ బెంగాల్, అసోంలలో బీజేపీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో అక్కడ ప్రభుత్వాల ఏర్పాటుకు బిజెపి రంగం సిద్దం చేసింది. ఈ రెండు రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేయబోతుంది.

మిగతా2లో...

## ప్రాణహిత-చేవెళ్లకు జాతీయ హోదా
# కల్పించాలి

- పోలవరంకు జాతీయ హోదా ఇచ్చి, తెలంగాణను విస్మరిస్తే ఎలా
- ఒక్క ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా ఇవ్వక పోవడం వివక్షే
- ధాన్యాన్ని కేంద్రం తీసుకోకుండా కొర్రీలు పెట్టడం సరికాదు
- ప్రధాని మోడీకి భట్టి విక్రమార్క విజ్ఞప్తి

**రాజన్నసిరిసిల్ల,మే 5 :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ పర్యటనను పురస్కరించుకుని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో డిజైన్ చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును తక్షణమే జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. సిరిసిల్లా జిల్లా గంబిరావుపేట గ్రామంలోని పంతులుగారి తోటలో బయోస్ట్రాటమ్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటేడ్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ నిర్మాణానికి మంగళవారం డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్ లతో కలిసి భూమి పూజ చేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.రాష్ట్ర విభజన చట్టం ప్రకారం తెలంగాణలోని ఒక ప్రధాన సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పిస్తామని నాటి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వంపై ఉందని ఆయన గుర్తు చేశారు. 2014లో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఆంధ్రప్ర దేశ్‌లోని పోలవరం ప్రాజెక్టును

మిగతా2లో...




## దేశాభివృద్ధికి
# కీలక నిర్ణయాలు

● రూ. 1,52,702 కోట్ల నిధుల మంజూరు ● చెరుకు రైతుల కోసం లక్ష కోట్లు కేటాయింపు ● మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ' కింద రూ. 5,659 కోట్లు ● సెమికండక్టర్ యూనిట్ల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు ● ఉన్నత న్యాయస్థానంలో మరో నలుగురు జడ్జిల పెంపు ● కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు



**న్యూఢిల్లీ,మే 5 :** దేశాభివృద్ధిని పరుగులు పెట్టించే దిశగా కేంద్ర క్యాబినెట్ ఇవాళ సంచలన నిర్ణయాలు తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో పలు కీలక ప్రాజెక్టులు, సంక్షేమ పథకాలకు ఆమోదం తెలుపుతూ దాదాపు రూ. 1,52,702 కోట్ల నిధులను మంజూరు చేసింది. మౌలిక సదుపాయాలు, వ్యవసాయం, సెమికండక్టర్ రంగాలకు ఈ నిధులను కేటాయించారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కేంద్రం భారీ కేటాయింపులు చేసింది. చెరుకు రైతులకు తీపి కబురు అందించింది. 2026-27 సంవత్సరానికి గాను చెరుకు 'ఫెయిర్ అండ్ రెమ్యునరేటివ్ ప్రైస్' కోసం ఏకంగా రూ. 1 లక్ష కోట్లను కేటాయించింది. కాటన్ మిషన్.. పత్తి ఉత్పాదకతను పెంచేందుకు 'మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ' కింద రూ. 5,659 కోట్లు మంజూరు చేసింది. టెక్నాలజీ రంగంలో స్వయం సమృద్ధి

మిగతా2లో...



## బిఆర్ఎస్, బిజెపి కుమ్మక్కు
# రాజకీయాలు

- కాళేశ్వరంపై సిబిఐ విచారణ ఎందుకు తొక్కి పెట్టారు
- వరంగల్ రైతుమేళా కార్యక్రమంలో మంత్రి పొంగులేటి

**హనుమకొండ,మే 5 :** బిఆర్ఎస్, బిజెపిలవి కుమ్మక్కు రాజకీయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. బిఆర్ఎస్‌తో కుమ్మక్కు కాకపోతే కాళేశ్వరంపై సిబిఐ విచారణకు ఎందుకు ఆదేశించడం లేదన్నారు. మోడీకి దమ్ముంటే తెలంగాణకు

మిగతా2లో...

## కాళేశ్వరంపై సిబిఐ విచారణ
# ఎందుకు చేయరు

- బిఆర్ఎస్‌తో బిజెపి కుమ్మక్కు రాజకీయాలకు నిదర్శనం
- కేంద్రమంత్రులు బండి, కిషన్ రెడ్డిలు సమాధానం చెప్పాలి
- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్



**హైదరాబాద్,మే 5 :** కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో అవినీతిపై సీబీఐ విచారణ ఎందుకు ఆలస్యం అవుతుందో సమాధానం చెప్పాలని తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలను టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈనెల 10వ తేదీన ప్రధాని మోదీ తెలంగాణలో పర్యటించనున్నారని.. ఆ లోపు దీనిపై స్పష్టత ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. మంగళవారం

మిగతా2లో...

## ప్రధాని పర్యటనలో భారీ భద్రత

**కట్టుదిట్టమైన భద్రతా చర్యలు: అధికారులతో సమీక్షలో సిఎస్ ఆదేశం**



**హైదరాబాద్,మే 5 :** ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ మే 10వ తెలంగాణలో పర్యటించనున్న నేపథ్యంలో భద్రతా పరంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణా రావు ఆదేశించారు. అలాగే మిగతా2లో...

## ఉపరితల ద్రోణితో పిడుగులతో కూడిన
# వర్షాలు

## - తెలుగు రాష్ట్రాలకు వర్ష హెచ్చరిక



**విశాఖపట్టణం,మే 5 :** తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణశాఖ కీలక హెచ్చరిక జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో రాబోయే మూడు రోజుల పాటు పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. తెలంగాణ, రాయల సీమ, తమిళనాడు మీదుగా కొమోరిన్ ప్రాంతం వరకు ఉపరితల ద్రోణి కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు. ఈ పరిస్థితుల

మిగతా2లో...




## ఏరోస్పేస్ దిగ్గజాలకు తెలంగాణ
# వ్యూహాత్మక భాగస్వామి

- డ్రోన్ టెక్నాలజీ, శాటిలైట్ కమ్యూనికేషన్స్ లోనూ గ్లోబల్ లీడర్
- ఎకోసిస్టమ్, ఇన్నోవేషన్, ఆర్‌అండ్ డీ, ఇండస్ట్రీ రెడీ వర్క్ ఫోర్స్ పైదృష్టి
- 'ఐటీపీ ఏరో - ఇండియా' ప్లాంట్‌కు మంత్రి శ్రీధర్ బాబు భూమిపూజ

**హైదరాబాద్,మే 5 :** అంతర్జాతీయ ఏరోస్పేస్ దిగ్గజాలకు తెలంగాణను ఒక వ్యూహాత్మక భాగస్వామిగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. రాష్ట్రాన్ని కేవలం విడిభాగాల తయారీకే పరిమితం చేయకుండా.... గ్లోబల్ ఏరోస్పేస్ ఆర్ అండ్ డీ హబ్‌గా మార్చేందుకు

మిగతా2లో...

## మక్కల కొనుగోళ్లలో
# కావాలనే జాప్యం

- రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం
- నేటిలోగా సమాధానం రాకపోతే ఆందోళన తీవ్రం
- ప్రభుత్వాన్ని హెచ్చరించిన కెటిఆర్



2లో

# దేశాభివృద్ధికి కీలక నిర్ణయాలు

(మొదటి పేజీ తరువాయి)

సాధించేందుకు సెమీకండక్టర్ యూనిట్ల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు ప్రకటించింది. క్రిస్టల్ మ్యాట్రిక్స్ లిమిటెడ్.. సెమీకండక్టర్ యూనిట్ ఏర్పాటు కోసం ఈ సంస్థకు రూ. 3,068 కోట్లు కేటాయించారు. సుచి సెమికాన్ ప్రైవేట్ లిమిటెడ్.. మరో యూనిట్ కోసం రూ. 868 కోట్లు మంజూరు చేశారు. రైల్వే నెట్‌వర్క్‌ను బలోపేతం చేసేందుకు మూడు కీలక మార్గాల్లో 3వ, 4వ లైన్ల నిర్మాణానికి ఆమోదం తెలిపారు. నగద - మథుర రైల్వే లైన్ నిర్మాణానికి రూ. 16,403 కోట్లు, గుంతకల్ - వాడి లైన్ నిర్మాణానికి రూ. 4,758 కోట్లు కేటాయించారు. ఇది తెలుగు రాష్ట్రాల ప్రయాణికులకు ఎంతో మేలు చేకూరుస్తుంది. బుర్హ్వాల్ - సీతాపూర్ రైల్వే లైన్‌కు రూ. 2,276 కోట్లు కేటాయించారు. వీటితోపాటు మరికొన్ని ఇతర కీలక నిర్ణయాలను కేంద్ర క్యాబినెట్ తీసుకుంది. ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారంటీ స్కీమ్ కోసం రూ. 18,100 కోట్లు కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. షిప్పింగ్ రంగం.. వడినర్‌లో ఓడల మరమ్మత్తుల సౌకర్యాల అభివృద్ధికి రూ. 1,570 కోట్లు కేటాయించారు. సుప్రీంకోర్టు బలోపేతం.. అత్యున్నత న్యాయస్థానం పనితీరును మరింత మెరుగుపరచడానికి, మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి ఒక కీలక విధాన నిర్ణయాన్ని క్యాబినెట్ ఆమోదించింది. దీంతోపాటు, సుప్రీంకోర్టులో మరో నలుగురు న్యాయమూర్తులను పెంచడానికి కూడా కేంద్రం ఆమోదం తెలిపింది. దీంతో దేశ అత్యున్నత న్యాయస్థానంలో జడ్జిల సంఖ్య 33 నుంచి 37కు చేరుతుంది. ఈ భారీ కేటాయింపులు దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా, భారీగా ఉద్యోగ అవకాశాలను కల్పిస్తాయని కేంద్రం ఆశాభావం వ్యక్తం చేసింది.

# ఉపరితల ద్రోణితో పిడుగులతో కూడిన వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని పోలవరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, అంబేద్కర్ కోనసీమ, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశముందని అంచనా వేశారు. అదేవిధంగా తిరుపతి, చిత్తూరు, పశ్చిమగోదావరి, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో కూడా వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించారు. పిడుగుపాటు ప్రమాదం ఉన్నందున ఉరుములు, మెరుపులు సంభవించే సమయంలో చెట్ల కింద ఆశ్రయం తీసుకోకూడదని ప్రజలకు సూచించారు. క సోమ వారం ప్రకాశం, పార్వతీపురం మన్యం, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో ఇప్పటికే వర్షాలు కురిశాయి. కొన్ని ప్రాంతాల్లో గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచి, పిడుగులు పడినట్లు సమాచారం. రాష్ట్రంలో ఒకవైపు వర్షాలు కురుస్తుండగా, మరోవైపు వేడి కూడా కొనసాగుతోంది. కృష్ణా జిల్లాలో 43.9 డిగ్రీల సెల్సియస్ గరిష్ట ఉష్ణోగ్రత నమోదవగా, అనేక మండలాల్లో 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. తెలంగాణలో కూడా అకాల వర్షాలు కొనసాగుతున్నాయి. సోమవారం పలు జిల్లాల్లో వడగళ్ల వాన కురిసి నష్టం కలిగించింది. రాష్ట్రంలో వచ్చే మూడు రోజుల పాటు వర్షాలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణశాఖ తెలిపింది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశముండడంతో రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఇటీవల ఖమ్మం, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం, మంచి ర్యాల జిల్లాల్లో గణనీయమైన వర్షపాతం నమోదైంది. కొన్నిచోట్ల 2 నుంచి 7 సెంటీమీటర్ల వరకు వర్షం పడినట్లు అధికారులు వెల్లడించారు. ఈ అకాల వర్షాల కారణంగా పంటలకు నష్టం కలగొచ్చుని ఆందోళన వ్యక్తమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా పరిస్థితిని గ మనిస్తూ రైతులకు జాగ్రత్తలు పాటించాలని సూచిస్తోంది.

# మక్కల కొనుగోళ్లలో కావాలనే జాప్యం

**జనగామ,మే 5 :** రాష్ట్రంలో సుమారు 14 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పండించారని, అయితే ఆ మేరకు కొనుగోలు ప్రణాళికలు రూపొందించలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వం కేవలం 10 లక్షల టన్నుల పంటను మాత్రమే కొనుగోలు చేయాలని భావిస్తోందని, మిగతా పంటను నిర్లక్ష్యం చేస్తున్నదని విమర్శించారు. పంటను కొనుగోలు చేయకుండా ఆలస్యం చేయడం వల్ల వర్షాల కారణంగా పంట దెబ్బతింటుందని, దీంతో రైతులు నష్టపోతున్నారని అన్నారు. కేటీఆర్ వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా జనగామ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికాయి. అనంతరం జనగామ మండలంలోని యశ్వంతపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కేటీఆర్ సందర్శించారు. అక్కడ రైతులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలులో తీవ్ర జాప్యం జరుగుతోందని రైతులు కేటీఆర్ దృష్టికి తీసుకువచ్చారు. 15 నుంచి 20 రోజులుగా ధాన్యం కొనుగోలు జరగకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై వెంటనే స్పందించిన కేటీఆర్, మార్క్‌ఫెడ్ ఎండీ శ్రీనివాస్ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి, మొక్కజొన్న కొనుగోళ్లను వేగవంతం చేయాలని కోరారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. అలాగే మార్క్‌ఫెడ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రూ.22,000 కోట్ల అప్పులు తీసుకువచ్చిందని కేటీఆర్ ఆరోపించారు. సివిల్ సప్లై కార్పొరేషన్‌లో జరిగిన అక్రమాల కారణంగా అక్కడి నుంచి నిధులు రాకపోవడంతో, మార్క్‌ఫెడ్ నిధులను వాడుకుంటున్నారని చెప్పారు. తాను చెప్పిన లెక్కలు తప్పైతే ప్రభుత్వం రుజువు చేయాలని సవాల్ విసిరారు. రైతులను ఇలాగే ఇబ్బందులకు గురి చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని కేటీఆర్ హెచ్చరించారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, రేపటి వరకు గడువు ఇస్తున్నామని తెలిపారు. లేకపోతే రైతుల తరఫున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు.

# ప్రధాని పర్యటనలో భారీ భద్రత

(మొదటి పేజీ తరువాయి)

తగిన భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడా పొరపాట్లు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రధాని పర్యటన ఏర్పాట్లపై మంగళవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణా రావు సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రధాన మంత్రి పర్యటనకు సంబంధించి జరుగుతున్న ఏర్పాట్ల వివరాలను ఆయన సమీక్షించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పర్యటనలో ప్రధానమంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. దీంతో పాటు అదేరోజు బహిరంగసభలో పాల్గొననున్నారు. అందుకు అనుగుణంగా బ్లూ బుక్ ప్రకారం తగిన భద్రతా ఏర్పాట్లు, శాంతిభద్రతలు, ట్రాఫిక్, బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని పోలీసుశాఖకు ప్రధాన కార్యదర్శి సూచించారు. బేగంపేట్ విమానాశ్రయం, హెలిప్యాడ్‌లతో పాటు అన్ని వేదికల వద్ద తగినన్ని అగ్నిమాపక వాహనాలు ఏర్పాటు చేయాలని ఫైర్ సర్వీసెస్ శాఖ అధికారులను, అవసరమైన వైద్య సదుపాయాలు కూడా ఏర్పాటు చేయాలని, ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి కాన్వాయ్ పర్యటించే మార్గాలలో రోడ్లను పరిశీలించాలని ఏ వైన మరమ్మత్తులు ఉంటే యుద్ధప్రాతిపధికన పూర్తి చేయాలని పోలీసు, ఉఊఓఅ, రోడ్లు భవణాల శాఖల అధికారులను ఆదేశించారు. ప్రధాని పర్యటించే అన్ని ప్రాంతాల్లో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖను ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని, ప్రధానమంత్రి పర్యటన విజయవంతంగా జరిగేలా చూడాలని సూచించారు. సమావేశంలో డీజీపీ సీవీ ఆనంద్, స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్ , నవీన్ మిట్టల్, దానకిషోర్, వాణిప్రసాద్, హోంశాఖ ముఖ్య కార్యదర్శి శిఖా గోయల్, ఇంటిలిజెన్స్ అడిషనల్ డిజి అనిల్ కుమార్, హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి పోలీస్ కమిషనర్లు విసి సజ్జనార్, రమేష్ , సుమతి,,÷ర్ సర్వీసెస్ డీజీ, విక్రమ్ సింగ్ మన్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ముకుంద రెడ్డి, హైదరాబాద్ వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

# ఏరోస్పేస్ దిగ్గజాలకు తెలంగాణ వ్యూహాత్మక భాగస్వామి

(మొదటి పేజీ తరువాయి)

అవసరమైన 'కాంప్రహెన్సివ్ రోడ్డు మ్యాప్'ను సిద్ధం చేస్తున్నామన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ హార్డ్ వేర్ పార్క్‌లో రూ.453 కోట్ల పెట్టుబడితో 10 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న 'ఐటీపీ ఏరో - ఇండియా' మ్యానుఫ్యాక్చరింగ్ ప్లాంట్‌కు ఆయన భూమి పూజ నిర్వహించారు.

మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... ఆనతికాలంలో ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఏరోస్పేస్, డిఫెన్స్ హబ్‌లలో ఒకటిగా తెలంగాణను నిలిపామన్నారు. వరుసగా అయిదేళ్లు కేంద్రం నుంచి 'బెస్ట్ స్టేట్ ఫర్ ఏరోస్పేస్' అవార్డును అందుకోవడం రాష్ట్రంలోని పటిష్ఠమైన ఎకో సిస్టమ్‌కు నిదర్శనమన్నారు. బోయింగ్, జీఈ ఏవియేషన్, సాఫ్రాన్, లాక్హీడ్ మార్టిన్, టాటా వంటి గ్లోబల్ ఏరోస్పేస్ దిగ్గజాలు ఇప్పటికే మన దగ్గర కార్యకలాపాలు నిర్వహిస్తున్నా యన్నారు. తాజాగా... ఈ జాబితాలో స్పెయిన్ దిగ్గజ సంస్థ 'ఐటీపీ ఏరో' కూడా చేరడంతో 'మేడ్ ఇన్ తెలంగాణ' బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తమవుతుందన్నారు.

సంప్రదాయ తయారీ రంగంతో పాటు డ్రోన్ టెక్నాలజీ, శాటిలైట్ కమ్యూనికేషన్స్ లాంటి నెక్స్ట్ జనరేషన్ టెక్నాలజీస్ లోనూ రాష్ట్రాన్ని గ్లోబల్ లీడర్‌గా నిలిపేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. అందుకు అవసరమైన... మౌలిక సదుపాయాల కల్పన, ఎకోసిస్టమ్ అభివృద్ధి, ఇన్నోవేషన్, ఆర్ అండ్ డీ, ఇండస్ట్రీ రెడీ వర్క్ ఫోర్స్ తయారీ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు.

విమాన ఇంజిన్ల తయారీలో వినియోగించే అత్యంత కీలకమైన విడిభాగాలు ఈ 'ఐటీపీ ఏరో ? ఇండియా' నూతన మ్యానుఫ్యాక్చరింగ్ ప్లాంట్ లో ఉత్పత్తి అవుతాయన్నారు. వచ్చే ఏడాది నాటికి ఇక్కడ కార్యకలాపాలు పూర్తిస్థాయిలో ప్రారంభమవుతాయన్నారు.

ప్రిసిషన్ ఇంజనీరింగ్, అడ్వాన్స్డ్ మ్యానుఫ్యాక్చరింగ్, క్వాలిటీ కంట్రోల్ తదితర విభాగాల్లో ప్రాథమికంగా 350 మంది నిపుణులకు ఉపాధి లభిస్తుందని, రాబోయే రోజుల్లో ఈ సంఖ్య 600కు పెరుగుతుందన్నారు.

ఐటీపీ గ్రూప్ సీఈవో ఈవా అజూలే, ఎండీ కార్లోస్ అల్జోలా, వైస్ ప్రెసిడెంట్(ఆపరేషన్స్) వాలెంటిన్ గొరోనో, ఐటీపీ ఇండియా ఎండీ సందీప్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్, బిజెపి కుమ్మక్కు రాజకీయాలు

(మొదటి పేజీ తరువాయి)

వచ్చేలోగా సిబిఐ విచారణకు ఆదేశించాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రైతుల పక్షపాత ప్రభుత్వం నడుస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రూ.లక్ష రుణమాఫీ చేసేందుకు గత ప్రభుత్వానికి పదేళ్లు పట్టిందని విమర్శించారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టినా రైతులకు రూ.21వేల కోట్లు చెల్లించామని చెప్పారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మెగా రైతు మేళా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో వరి వేస్తే ఉరి అన్నారని, కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వరివేసిన రైతులకు మద్దతు ధర కల్పిస్తూ.. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నామన్నారు. 'రైతులకు ఎకరానికి రూ.12వేల ఆర్థిక సాయంతోపాటు వ్యవసాయ పరికరాలు ఇస్తున్నాం. కేంద్ర ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్‌కు రూ.1200 కోట్లు చెల్లిస్తున్నాం. రైతును రాజు చేసే వరకు విశ్రమించబోము' అని పొంగులేటి అన్నారు.

# బెంగాల్, అసోంలలో ఓట్ చోరీ

(మొదటి పేజీ తరువాయి)

ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బెంగాల్, అస్సాం రాష్ట్రాల్లో జనాదేశాన్ని బీజేపీ చోరీచేసిందని ఆరోపించారు. ఇది కేవలం ఓ పార్టీ ఓటమి కాదని, దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను కూనీ చేసే ప్రమాదకర పరిణామం అని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. సంకుచిత రాజకీయ ప్రయోజనా లను పక్కనపెట్టి.. దేశ ప్రజాస్వామ్య పరిరక్షణపై అన్ని పార్టీలు దృష్టి సారించాలని రాహుల్ పిలుపునిచ్చారు. 'ఇది ఒక పార్టీకి సంబంధించిన విషయం కాదు. దేశ అస్తిత్వానికి సంబంధించిన సమస్య' అని ఆయన పేర్కొన్నారు. విపక్ష పార్టీల మధ్య అనైక్యత పెరుగుతున్న నేపథ్యంలో.. అది బీజేపీకి వరంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. బెంగాల్, అస్సాం రాష్ట్రాల్లో చోటుచేసుకున్న పరిణామాలు దేశ ప్రజాస్వామ్య వినాశనానికి సంకేతాలుగా పరిగణించాల్సిన అవసరం ఉందని రాహుల్ హెచ్చరించారు. విపక్షాలు పరస్పర విభేదాలను తగ్గించి, ప్రజాస్వామ్య రక్షణ కోసం ఒకే వేదికపైకి రావాలని సూచించారు. దేశ భవిష్యత్తు దృష్ట్యా రాజకీయ పార్టీలన్నీ బాధ్యతతో వ్యవహరించాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన అభిప్రాయపడ్డారు.

# శాసనసభా పక్ష నేతగా విజయ్ ఎన్నిక

(మొదటి పేజీ తరువాయి)

మంగళవారం జరిగిన పార్టీ సమావేశంలో విజయ్‌ను శాసనసభాపక్ష నేతగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ఏర్పాటుపై కూడా చర్చించారు. ప్రభుత్వ ఏర్పాటుకు కొన్ని సీట్లు తక్కువగా ఉన్న అంశాన్ని నేతలు ప్రస్తావించారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు మాట్లాడుతూ.. రాజకీయపరంగా ఆత్మగౌరవం విషయంలో తమ పార్టీ రాజీపడబోదన్నారు. పొత్తు విషయంలోనూ తమ పార్టీ స్పష్టమైన వైఖరితో ఉందని ఆ పార్టీ నేతలు తెలిపారు. అధికారం చేపట్టేందుకు అవసరమైన మద్దతు కోసం తమ పార్టీ ఎవరినీ అడుక్కోబోదని తెలిపారు. ఇక, మెజారిటీ నిరూపించుకునేందుకు టీవీకే నేతలు గవర్నర్‌ను కలిసి 15 రోజుల సమయం కోరారు. 234 అసెంబ్లీ స్థానాలున్న తమిళనాడులో టీవీకే 108 సీట్లు సాధించి, అతిపెద్ద పార్టీగా మారింది. అధికారం చేపట్టాలంటే మరో 10 సీట్లు అవసరం. టీవీకేకు 35 శాతం ఓట్లు పోలయ్యాయి. మరోవైపు కాంగ్రెస్‌తో పొత్తు కోసం టీవీకే ప్రయత్నిస్తోందని ప్రచారం జరుగుతోంది. ఈ మేరకు కాంగ్రెస్‌తో రాయబారం నడుస్తోందని తెలుస్తోంది. విజయ్ తండ్రి చంద్రశేఖర్ కూడా కాంగ్రెస్ పార్టీవైపు మొగ్గు చూపుతున్నారు. విజయ్ పార్టీ టీవీకే అధికారం చేపట్టాలంటే పొత్తు పెట్టుకోక తప్పని పరిస్థితి. విజయ్ ఎవరితో పొత్తువైపు మొగ్గు చూపుతారో తెలియాలి.

# బెంగాల్, అసోంలకు బిజెపి పరిశీలకుల నియామకం

(మొదటి పేజీ తరువాయి)

బెంగాల్ సీఎం ఎవరూ అనేదానిపై ఉత్కంఠ నెలకొంది. ఈ నేపథ్యంలో పశ్చిమ బెంగాల్‌లో ప్రభుత్వ ఏర్పాటుకు సంబంధించి కేంద్ర పరిశీలకుడిగా కేంద్ర హోంమంత్రి అమిత్ షాను బీజేపీ అధిష్టానం నియమించింది . అలాగే, ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాఝిని సహ పరిశీలకుడిగా నియమించింది. అమిత్ షా, మోహన్ చరణ్ ఆధ్వర్యంలో బెంగాల్‌లో బీజేపీ ఎమ్మెల్యేలు, అగ్రనేతలు సమావేశమవుతారు. బెంగాల్ బీజేపీ లెజిస్లేటివ్ నేతను ఎన్నుకుంటారు. ముఖ్యమంత్రి అభ్యర్థిని ఎన్నుకోవడం, కొత్త ప్రభుత్వ ఏర్పాటును షా, మోహన్ పర్యవేక్షిస్తారు. బెంగాల్‌లో ఈ నెల 9న కొత్త ప్రభుత్వం ఏర్పాటు కానుంది. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ 207 సీట్లు గెలుచుకుంది. మరోవైపు అసోంకు సంబంధించి ప్రభుత్వ ఏర్పాటుకోసం కేంద్ర పరిశీలకుడిగా కేంద్ర మంత్రి, బీజేపీ మాజీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డాను బీజేపీ నియమించింది. నడ్డాతోపాటు సహపరిశీలకుడిగా హరియాణా సీఎం నయాబ్ సింగ్ సైని వ్యవహరిస్తారు. వీరు ఇద్దరూ అసోంలో బీజేపీ కూటమి ప్రభుత్వ ఏర్పాటు, లెజిస్లేటివ్ పార్టీ లీడర్ ఎన్నికను పర్యవేక్షిస్తారు. అసోంలో బీజేపీ కూటమి 82 సీట్లు గెలుచుకుంది. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ తొలిసారి అధికారం చేపట్టబోతుంది. దీంతో ముఖ్యమంత్రి అభ్యర్థి విషయంలో ఆసక్తి నెలకొంది. బీజేపీ అధిష్టానం ఎవరిని నియమిస్తుందో చూడాలి. ప్రస్తుతానికి సువేందు అధికారి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. అసోంలో ఇప్పటికే బీజేపీ నుంచి సీఎంగా ఉన్న హిమంత బిశ్వ శర్మ అదే పదవిలో కొనసాగుతారు.

# ప్రాణహిత-చేవెళ్లకు జాతీయ హోదా కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి)

జాతీయ ప్రాజెక్టుగా గుర్తించినప్పటికీ, తెలంగాణలో ఏ ఒక్క ప్రాజెక్టుకు కూడా ఆ హోదా కల్పించకపోవడం తెలంగాణ రాష్ట్రం పట్ల చూపుతున్న వివక్షతకు నిదర్శనమన్నారు. తెలంగాణలో రైతులు పండించే ప్రతి పంటను కేంద్రం నిర్ణయించిన కనీస మద్దతు ధర ప్రకారమే రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అయితే, రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన ధాన్యాన్ని కేంద్రం తీసుకోకుండా కొర్రీలు పెట్టడం, నిధుల విడుదలలో జాప్యం చేయడం రైతుల్ని మోసం చేయడమేనని ఆయన విమర్శించారు. కేవలం కొన్ని పంటలకే మద్దతు ధర ప్రకటించి మిగిలిన వాటి విషయంలో కేంద్రం తప్పించుకునే ప్రయత్నం చేయవద్దని, రాష్ట్రం సేకరించిన ప్రతి గింజను కేంద్రమే సేకరించి సకాలంలో నిధులు విడుదల చేయాలని కోరారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతు సంక్షేమం కోసం బహుళార్థక సాధక ప్రాజెక్టులను నిర్మించి, వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి రైతులకు అనేక రకాల ప్రోత్సహకాలు అందించి రైతులకు అండగా నిలబడిందన్నారు.కేవలం వరి మీదనే ఆధారపడకుండా ఉద్యానవన పంటలు, చిరుధాన్యాలు, ఆయిల్ పామ్ వంటి లాభదాయకమైన పంటల వైపు రైతులు దృష్టి సారించిన ప్పుడే ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయని తెలిపారు. వీటి సాగు వల్ల రైతులకు ఆదాయం పెరగడమే కాకుండా సమాజానికి పోషక విలువలతో కూడిన ఆహారం అందించిన వారవుతారని చెప్పారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, పండించిన ప్రతి గింజకూ కనీస మద్దతు ధర (ఓ÷ూఖ) కల్పించేందుకు కృతనిశ్చయంతో ఉందని. మద్దతు ధర ప్రకటించడమే కాకుండా, క్షేత్రస్థాయిలో కొనుగోలు పక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన వ్యవస్థను ఏర్పుట చేసిందన్నారు. పాత పద్ధతులకు స్వస్తి పలికి, ఆధునిక సాగు పద్ధతులను అవలంబించడం ద్వారానే వ్యవసాయం పండుగలా మారుతుందని, ఈ మార్పులో రైతులందరూ భాగస్వాములు కావాలని కోరారు.

# కాళేశ్వరంపై సిబిఐ విచారణ ఎందుకు చేయరు

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్ గాంధీ భవన్‌లో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు విషయం లో సీబీఐ దర్యాప్తుపై ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. దీనిపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సమాధానం చెప్పాలని పేర్కొన్నారు. బండి సంజయ్ కేంద్ర మంత్రి అనే ఫీలింగే రావటం లేదని చెప్పారు. గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో రూ. వేల కోట్ల అవినీతికి పాల్పడిందని విమర్శించారు. అలాగే రూ. వేల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం అయిందని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ అవినీతిపై కిషన్ రెడ్డి, బండి సంజయ్ పలుమార్లు ఆరోపణలు చేశారని.. అలాగే సీబీఐ విచారణను కోరారని గుర్తు చేశారు. ఈ అంశంపై అసెంబ్లీలో చర్చ పెట్టి 8 నెలల క్రితం ఈ కేసును సీబీఐకు బదిలీ చేశామని పేర్కొన్నారు.

బండి సంజయ్.. చేతిలోని తుపాకీ కాల్చకుండా కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే లాభం ఏమిటి? అంటూ టీపీసీసీ చీఫ్ సూటిగా ప్రశ్నించారు. బండి సంజయ్ లోపాయికారీ ఒప్పందంలో ఉండి ఈ దర్యాప్తునకు అడ్డుపడు తున్నారని మండిపడ్డారు. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మద్దతు లేకుండానే బీజేపీకి ఓట్లు పడ్డాయా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. ఎంపీ సీట్లకి కృతజ్ఞతగా 8 నెలలుగా జరగాల్సిన సీబీఐ దర్యాప్తును అడ్డుకుంటున్నారని తెలిపారు. ఈ కేసు విచారణ ఆలస్యం ఎందుకు అవుతుందో కేంద్ర మంత్రులు సమాధానం చెప్పాలని టీపీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు. బెంగాల్‌లో ఓటు చోరీ జరిగిందని ఆరోపించారు. తెలంగాణలో కూడా అదే పరిస్థితి జరగొచ్చు అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ఓటు హక్కు కాపాడుకోవాలంటూ తెలంగాణ పౌరులకు ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు.

అయినా తెలంగాణలో అలాంటి ఆటలు సాగవు అని పేర్కొన్నారు. సర్ పేరిట ఓట్లు దొంగలించడం హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు.

# ముస్తాబైన సీతారామ ఆలయం..

- ఆలయ ప్రారంభోత్సవానికి సిద్ధం...
- భక్తులను ఆహ్వానిస్తున్న పుల్లాయిగూడెం ఆలయ కమిటీ





**మన ప్రజావాణి/పాల్వంచ (మే 05):** పాల్వంచ మండలం పుల్లాయిగూడెం గ్రామంలోని శ్రీ సీతారామాలయం ప్రారంభోత్సవానికి సర్వాంగ, సుందరంగా ముస్తాబైంది. ఆలయ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపిస్తూ, భక్తులను ఆకర్షిస్తోంది. కొత్తగా నిర్మించిన ఈ సీతారామాలయం శిల్పకళా సౌందర్యంతో ప్రత్యేకంగా నిలుస్తోంది. ఆలయ గోపురం నుంచి ప్రాంగణం వరకు విద్యుత్ దీపాలతో అలంకరించగా, పూలతోరణాలు, రంగవల్లులు ఆలయానికి మరింత శోభను చేకూరుస్తున్నాయి. రాత్రివేళల్లో వెలుగుల కాంతిలో ఆలయం అద్భుతంగా మెరిసిపోతోంది. ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు, యాగాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. యాగశాలలో శాస్త్రోక్తంగా హోమాలు నిర్వహించేందుకు అగ్నికుండాలు సిద్ధంగా ఉంచగా, పండితులు వేదమంత్రాల నడుమ కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. భక్తులు సౌకర్యవంతంగా దర్శనం చేసుకునేందుకు ప్రత్యేక క్యూలైన్లు, కూర్చునే ఏర్పాట్లు కల్పించగా తాగునీరు, ప్రసాదం పంపిణీ వంటి సౌకర్యాలు కూడా అందుబాటులో ఉంచారు. గ్రామస్తులు, యువకులు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. ఈ ఆలయ ప్రారంభోత్సవం పుల్లాయిగూడెం గ్రామానికి ఆధ్యాత్మికంగా కొత్త ఊపునిచ్చే కార్యక్రమంగా భావిస్తూ, పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవుతారని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. ముస్తాబైన శ్రీ సీతారామాలయం ప్రారంభోత్సవ వేడుకలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి, దేవుని ఆశీర్వాదం పొందాలని నిర్వాహకులు కోరుతున్నారు.

# శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం



**నంద్యాల జిల్లా శ్రీశై మే5 (ప్రజావాణి ):**లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (05.05.2026) ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమారస్వామి) వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. కుమారస్వామి వారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది.ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్ర పారాయణలు చేయబడ్డాయి.సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు,పెరుగు,తేనె,నెయ్యి, కొబ్బరి నీళ్ళు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పండ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

# భవన నిర్మాణ కార్మికులకు చేయూత





**రాయికల్:మే05(ప్రజావాణి):**భవన,ఇతర నిర్మాణ రంగాల్లో పనిచేసే కార్మికుల సంక్షేమానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని మెట్ పల్లి సహాయ కార్మికశాఖ అధికారి కృష్ణసాగర్ అన్నారు.మంగళవారం మే డే కార్మిక దినోత్సవ సంబరాల్లో భాగంగా రాయికల్ మున్సిపల్ కార్యాలయంలో భవన,ఇతర నిర్మాణ కార్మికుల సమావేశంలో పాల్గొని కార్మికులకు కార్మిక శాఖ అందజేస్తున్న ప్రయోజనాల కరపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.......గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కార్మికులకు లేబర్ కార్డుపై అవగాహన లేకపోవడం వల్ల చాలామంది ప్రభుత్వం అందించే ప్రయోజనాలను పొందలేకపోతున్నారని అన్నారు. భవన నిర్మాణ రంగంలో కార్మికుడిగా నమోదు చేసుకోవడానికి తాపీ మేస్త్రీ, ఎలక్ట్రీషియన్లు,ప్లంబర్లు, పెయింటర్లు, టైల్స్ పని చేసేవారు,వడ్రంగి,వెల్డింగ్, వడ్డెర, ఇతర నిర్మాణ కార్మికులై కనీసం ఏడాదిలో 90 రోజులు నిర్మాణ రంగంలో పనిచేసిన అనుభవం ఉండాలని పేర్కొన్నారు.లేబర్ కార్డు పొందాలనుకునేవారు ఆధార్ కార్డు,రేషన్ కార్డు, బ్యాంకు ఖాతా పుస్తకం పని వివరాలను దరఖాస్తు ఫారం లో నమోదు చేసి మీసేవ కేంద్రానికి వెళ్లి సంబంధిత వెబ్ సైట్ లో ఆధార్ కార్డు నెంబరు, వేలిముద్రలను నమోదు చేసి పూర్తయిన దరఖాస్తులను మెట్ పల్లి కార్మిక శాఖ కార్యాలయంలో అందజేయాలని తదుపరి వాటిని పరిశీలించి కార్డులు జారీ చేస్తామన్నారు.లేబర్ కార్డు పొందిన కార్మికుల కూతురు పెళ్లికి 30 వేలు, కార్మికుల భార్యకి లేదా కూతురి ప్రసూతికి 30 వేలు, సహజంగా మరణిస్తే దహన సంస్కారాలకు 30వేలతో పాటు బాధిత కుటుంబానికి 2 లక్షలు,పని ప్రదేశాల్లో ప్రమాదవశాత్తు కార్మికుడు మరణిస్తే 10 లక్షలు ఎక్స్ గ్రేషియో ప్రభుత్వం అందజేస్తుందన్నారు. లేబర్ కార్డు పొందాలనుకునేవారు ఏమైనా సందేహాలు ఉంటే మెట్పల్లి కార్మిక శాఖ కార్యాలయం ను సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, కౌన్సిలర్లు,మున్సిపల్ సిబ్బంది, కార్మిక శాఖ సిబ్బంది గణేష్,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా - బచ్చలకూరి కృష్ణ



**గరిడేపల్లి ప్రజావాణి మే 5:**రాష్ట్ర భారీ నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశీస్సులతో సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా బచ్చలకూరి కృష్ణ నియమించబడ్డారు బచ్చలకూరి కృష్ణ గరిడేపల్లి మండలం కల్మలచెరువు గ్రామానికి చెందినవారు మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ గల చురుకైన కార్యకర్తగా గరిడేపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా హుజూర్నగర్ నియోజకవర్గ సోషల్ మీడియా కో - ఆర్డినేటర్ గా బూత్ ఎన్రోలర్ గా పనిచేసి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రియ శిష్యుడుగా అంచలంచెలుగా ఎదిగారు.ఈ యొక్క కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా నియమించబడినందుకు సహకరించిన కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి నరసయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులకు,ప్రజాప్రతినిధులకు,అందరికి కూడా ఆయన ధన్యవాదాలు తెలియజేశారు

# గిరిజన సంక్షేమశాఖ గురుకులంలో స్పాట్ కౌన్సిలింగ్

- ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో ప్రవేశమునకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహణ
- ఐటీడీఏ భద్రాచలం పీవో బి.రాహుల్



**మన ప్రజావాణి/భద్రాచలం (మే 05):** 2026-27 విద్యా సంవత్సరానికి గాను భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలలోని గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరంలో (జూనియర్ ఇంటర్) సీట్ల భర్తీ కొరకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనునట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 16 నాడు బాలురకు ఆర్.జె.సి దమ్మపేట సీఈసీ గ్రూపు, కిన్నెరసాని డ్యాం సైడ్ సీఈసీ, ఏటి, ఈటి, గుండాల ఎంపీసీ, బైపిసి, సిఇసి, కృష్ణ సాగర్ ఎంపీసీ, బైపిసి, సీఈసీ, హెచ్ఈసి, యుఆర్జెసి సింగరేణి ఎంపీసీ, బైపీసీ, తిరుమలాయపాలెం ఎంపీసీ బైపీసీ కోర్సులకు అలాగే, ఈ నెల 18న బాలికలకు ఆర్.జె.సి భద్రాచలం సీఈసీ, హెచ్ఇసి, పిఎస్ టీ టి, ఐ ఎం, సిఎస్, ఏటి, సుదిమళ్ళ ఎంపీసీ, బైపిసి, సిఇసి, హెఈసి, అంకంపాలెం ఎంపీసీ, బైపీసీ, సిఇసి, హెచ్ఈసి, అన్నపురెడ్డిపల్లి సిఇ సి, హెచ్ఈసి, యుఆర్.జె.సి మణుగూరు ఎంపీసీ, బైపీసీ, కొత్తగూడెం ఎంపీసీ, బైపీసీ, వైరా ఎంపీసీ బైపీసీ, కోర్సులకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు.కావున ఆసక్తి గల విద్యార్థినీ విద్యార్థులు, ఇటీవలే పదవ తరగతి (2025-26 విద్యా సంవత్సరం) పూర్తయిన అభ్యర్థులు తప్పకుండ తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఈనెల 16-05-2026. న ఉదయం 9.00 గంటలకు బాలురకు, తేది: 18-05-2026 న ఉదయం 9.00 గంటలకు బాలికలకు స్పాట్ కౌన్సెల్లింగ్ గిరిజన గురుకుల పాఠశాల(బాలికలు), భద్రాచలం వద్ద స్పాట్ అడ్మిషన్ ప్రక్రియకు హాజరు కాగలరని కోరుతూ ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చేయండి



**గరిడేపల్లి ప్రజావాణి మే 5:**గరిడేపల్లి మండల కేంద్రంలో మంగళవారం నాడు బిజెపి మండల కార్యవర్గ సమావేశం రాష్ట్ర జిల్లా పార్టీ ఆదేశాల మేరకు మండల కార్యవర్గ సమావేశం నిర్వహించబడినది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈనెల 10వ తారీకు నాడు హైదరాబాదులోని పరేడ్ గ్రౌండ్స్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభ నిర్వహించబడుతున్నది కావున గరిడేపల్లి మండలం నుండి అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగినది అదేవిధంగా తెలంగాణ గడ్డమీద బిజెపి జెండా ఎగరడం ఖాయమన్నారు నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కుక్కడపు వెంకటేశ్వర్లు గౌడ్ జిల్లా నాయకులు చిత్తలూరు సోమయ్య గౌడ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు నర్సింగ్ అంజయ్య గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి కామ్పాటి రాజు మండల ఉపాధ్యక్షులు కుక్కడప్పు లక్ష్మయ్య గౌడ్ నర్సింగ్ నాగ సైదులు పగిడి రాధాకృష్ణ బొమ్మ బాలకృష్ణ కి తా రమేష్ గుగులోతు రాజు నాయక్ మాలోతు నరసింహ తదితరులు పాల్గొన్నారు

# అధిక రాబడి వచ్చే పంటలపై దృష్టి పెట్టాలి...

- భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి.
- ఉద్యాన పంట సాగుకు 1 రూపాయి పెట్టుబడికి 3 రూపాయల ఆదాయం...
- భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.
- ఆయిల్ పామ్ ఉద్యాన పంటల సాగు వైపు మొగ్గు చూపాలి...
- ఉద్యాన పట్టు పరిశ్రమల శాఖ అధికారిణి మాధవి.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 05:**జిల్లాల్లో వ్యవసాయ , ఉద్యాన శాఖల సమన్వయంతో సాగు విధానాల్లో విప్లవాత్మక మార్పులు రావాలని , ముఖ్యంగా రైతులకు అధిక ఆదాయం అందించే పంటలపై దృష్టి సారించాలని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజు కలెక్టరేట్ సమావేశం మందిరంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా మంగళవారం రోజు భువనగిరి నియోజకవర్గ స్థాయి ఉద్యాన రైతుల సమావేశంనకు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి , భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భువనగిరి పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ పంటల మార్పిడి , ప్రత్యామ్నాయ పంటల సాగులో భాగంగా ఆయిల్ ఫామ్ యొక్క ప్రాధాన్యతను రైతులకు సవివరంగా వివరించారు. వరి పంట నుండి రైతులు ఆయిల్ పామ్ , ఉద్యాన పంటల సాగు వైపు మొగ్గు చూపాలని తెలియ జేయడం జరిగింది. రైతుల తోట లలో క్షేత్ర స్థాయి పర్యటన చేయించి రైతుల నమ్మకాన్ని కూడగట్టుకుని ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని పెంచాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులలో నుండి నాయకులను తయారు చేసి ఆయిల్ పామ్ సాగును ఒక ఉద్యమంలా ముందుకు తీసుకువెళ్లాలని ఆదేశించారు. భువనగిరి శాసనసభ్యులు మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట యొక్క ప్రాధాన్యతను మరియు ఆయిల్ పామ్ సాగు ద్వారా వంట నూనెల దిగుమతు లను తగ్గించుకోవడం ద్వారా విదేశీ మారక ద్రవ్యం ఆదా చేసుకోవచ్చునని , తద్వారా రైతులకు లాభాలు చేకూరు తాయని వివరించడం జరిగింది. ఉద్యాన పంటల సాగుతో ఒక రూపాయి పెట్టుబడికి 3 రూపాయల ఆదాయం వస్తుందని చెప్పారు. రాష్ట్రంలో ఉద్యాన పంటల సాగు 7 శాతం మాత్రమే అయినప్పటికీ దేశ జీడీపీకి ఉద్యాన పంటల ఉత్పత్తులు 25 శాతం సమకూరుస్తున్నా యని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర రావు మాట్లాడుతూ ఆయిల్ పామ్ , ఉద్యాన పంటలు సాగుకు మంచి భవిష్యత్తు ఉందని ఈ పంటల సాగు ద్వారా రైతులు ఆదాయాన్ని పెంపొందించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఉద్యాన , పట్టు పరిశ్రమ శాఖ అధికారిణి మాధవి మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో గత సంవత్సరం సాధించిన ఉద్యాన ప్రగతిని , ప్రస్తుత సంవత్సరానికి సంబంధించిన వివిధ రకాల ఉద్యాన పథకాలను వాటి యొక్క రాయితీలను రైతులందరికీ తెలియజేశారు. కొంతమంది ఆదర్శ రైతులు వారి యొక్క అనుభవాలను ఉద్యాన పంటల సాగు వివరాలను ఇతర రైతులకు తెలియజేసి ఉద్యాన పంటల వైపు మళ్లించేలా ప్రోత్సహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కో- ఆపరేటివ్ అధికారి మురళి , జిల్లా మార్కెటింగ్ అధికారి , జిల్లా గ్రంథాల సంస్థల చైర్మన్ ఆవేజ్ చిస్తీ , భువనగిరి మున్సిపల్ చైర్మన్ శ్రీవాణి , వైస్ చైర్మన్ మంజుల , అగ్రికల్చర్ ఏడీఏలు , ఉద్యాన అధికారులు , వ్యవసాయ అధికారులు , ఆయిల్ ఫెడ్ సిబ్బంది , మైక్రో ఇరిగేషన్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# నేటితో జనగణన శిక్షణా తరగతులు పూర్తి...

- నెడోక ప్రకటనలో తెలిపిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 05:**యాదాద్రి భువనగిరి జిల్లాలో జనగణన కార్యక్రమానికి సంబంధించి నాలుగు దఫాలుగా నిర్వహించిన శిక్షణ తరగతులు నేటితో విజయ వంతంగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు మొత్తం 1,461 మంది ఎన్యుమరేటర్లు , 258 మంది సూపర్వైజర్లుకి సమగ్ర శిక్షణ అందించబడినది. శిక్షణ పొందిన సిబ్బంది అందరూ మే 11 , 2026 నుండి ప్రారంభమయ్యే గృహ గణన కార్యక్రమంలో పాల్గొన నున్నారు. హౌస్ లిస్టింగ్/గృహ గణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వ హించేందుకు జిల్లా యంత్రాంగం అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అదే విధంగా, ప్రజలు తమకు అనుకూలంగా ఉంటే మే 10 , 2026 లోపు స్వీయ గణన పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ విధంగా ముందుగానే స్వీయ గణన పూర్తి చేసుకుంటే , ఎన్యుమరేటర్లు గృహాలకు వచ్చినప్పుడు ప్రక్రియ వేగ వంతంగా , సులభంగా పూర్త వుతుందని తెలిపారు. జన గణన వంటి ముఖ్యమైన జాతీయ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వ హించడంలో జిల్లా ప్రజలందరూ సహకరించాలని జిల్లా పరిపాలన తరపున విజ్ఞప్తి చేయడమైనది.

# వేసవి కాలంలో త్రాగునీటి సరఫరా నిరంతరంగా ఉండేలా చర్యలు

- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్
- డ్రింకింగ్ వాటర్, సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**వేసవికాలంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు.డ్రింకింగ్ వాటర్, సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ త్రాగునీటి సరఫరాపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమన్వయం ఉండాలని, ఫీల్డ్ స్థాయిలో అవసరమైన సమన్వయం చేసి సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. పీక్ సమ్మర్ సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు కార్యాలయాలకు పరిమితం కాకుండా ఫీల్డ్‌లోనే ఉండి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించాలని, ఎంపీడీఓలు, ఎంపీఓలు క్రమం తప్పకుండా ఫీల్డ్ విజిట్లు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజాసేవలో స్పందన అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు.త్రాగునీటి సమస్యలు కేవలం ఆర్డబ్ల్యూఎస్ శాఖకు మాత్రమే సంబంధించినవి కావని, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీఓలు, ఎంపీఓలు కూడా బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. కొన్ని ప్రాంతాల్లో మే నెలలో త్రాగునీటి సమస్యలు తలెత్తే అవకాశముండటంతో ముందుగానే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పైప్‌లైన్ లీకేజీలు, నష్టాలను వెంటనే పరిష్కరించాలని, ఏ సమస్య వచ్చినా వెంటనే తెలియజేయాలని సూచించారు. రోడ్డు పనుల సమయంలో పైప్‌లైన్ దెబ్బతిన్నట్లయితే సంబంధిత కాంట్రాక్టర్ ద్వారా ఖర్చు భరింపజేయాలని తెలిపారు.మండలాల వారీగా త్రాగునీటి పరిస్థితిని సమీక్షించిన కలెక్టర్, మొదట మిషన్ భగీరథ నీరు ప్రజలకు చేరేలా చూడాలని, తదుపరి స్థానిక వనరులను వినియోగించాలని, అవసరమైతే బోర్వెల్ ఏర్పాటు చేయాలని, చివరిగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని దశలవారీ చర్యలు సూచించారు.ఎత్తైన గ్రామాలకు అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటినీ సరఫరా చేయాలని, సమస్య తలెత్తిన వెంటనే స్పందించాలని తెలిపారు. త్రాగునీటి సమస్యలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నాయని, వాటిని సమర్థవంతంగా వినియోగించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన త్రాగునీటి నిధులను జెడ్పీ సీఈఓ సమన్వయంతో అవసరమైన చోట వినియోగించాలని సూచించారు. సరఫరా లేని ఇళ్లను గుర్తించి క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు.వేసవి కాలంలో వీధి జంతువులు, చిన్న పక్షులు కూడా నీటి కొరతను ఎదుర్కొంటా యని, గ్రామాలు, మున్సిపాలిటీలలో స్థానిక సంస్థలు చిన్న, చిన్న నీటి గుంతలు (వాటర్ పిట్స్) ఏర్పాటు చేసి వాటికి తగినంత నీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.హీట్ వేవ్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఓఆర్ఎస్ ప్యాకెట్లను పోలీస్ ఎస్‌హెచ్‌ఓలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆసుపత్రులు, కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని తెలిపారు. సన్‌స్ట్రోక్ బాధితుల వివరాలను సేకరించి అవసరమైన చర్యలు తీసుకోవాలని, తగిన ఓఆర్ఎస్ అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు.లేబర్ శాఖతో సమన్వయం చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, కోచింగ్ సెంటర్లు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు బయట నిద్రించకుండా అవగాహన కల్పించాలని, మార్కెట్లు, బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు వంటి ప్రజా ప్రదేశాల్లో త్రాగునీరు, ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు, డిపిఓ రాంబాబు, సిపిఓ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, మిషన్ భగీరథ ఎస్ఈ, ఈఈ, ఎస్ఈ పి.హెచ్., గ్రౌండ్ వాటర్ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, ఏపిడిలు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మిస్టరీగా మారిన హత్య కేసును ఛేదించిన భువనగిరి పోలీసులు...

- సాంకేతిక ఆధారాలతో నిందితుడి గుర్తింపు.. అరెస్ట్.
- మిత్రుడిని చంపి..శవాన్ని తగలబెట్టిన.. మరో మిత్రుడు.
- రూరల్ సిఐ చంద్రబాబును ఎస్ఐ శ్రీశైలంను అభినందించిన జిల్లా ఎస్పీ.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 05:**

మద్యం తాపించి ప్రాణ స్నేహితుడిని దారుణంగా హత్య చేసి , ఆధారాలు దొరక కుండా శవాన్ని తగలబెట్టిన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఎలాంటి క్లూ లేని ఈ కేసును పోలీసులు అత్యంత చాక చక్యంగా , సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఛేదించారు. మంగళవారం రోజు ఉదయం నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

పాత కక్షలే కారణం..

పోలీసుల కథనం ప్రకారం సికింద్రాబాద్ , ఆల్వాల్ పరిధిలోని జొన్నబండకు చెందిన పొన్నకంటి కాశి అలియాస్ ప్రభ (23) జీఎంహెచ్ ఎంసీ అల్వాల్ ఏరియాలో గార్బేజ్ కలెక్షన్ బాయ్ గా , రాపిడో రైడర్ గా పని చేస్తుంటాడు. ఇతనికి అదే ప్రాంతానికి చెందిన పొన్నకంటి శేఖర్ (మృతుడు) మిత్రుడు. గతంలో వీరిద్దరూ కలిసి ఒక స్క్రాప్ షాపులో రాగి తీగను దొంగతనం చేశారు. ఆ సమయంలో యజమాని శేఖర్‌ను పట్టుకోగా , అతను కాశి పేరును బయటపెట్టాడు. ఈ విషయంలో జరిగిన పంచాయతీలో కాశి నష్ట పరిహారం చెల్లించాల్సి వచ్చింది. తన పేరు చెప్పి అవమాన పరిచాడన్న కక్షతో కాశి , శేఖర్‌ను ఎలాగైనా హత మార్చాలని నిర్ణయించు కున్నాడు.

హత్య చేసి..పెట్రోల్‌తో తగలబెట్టి..

ఎలాగైన శేఖర్ ను హత్య చేయాలని నిర్ణయించుకున్న కాశీ మృతుడిని బొల్లారం దగ్గర బైక్ ఎక్కించుకున్నాడు. మొదట బొల్లారం దగ్గర మద్యం సేవించారు. అనంతరం హకీంపేట , తూం కుంట మధ్యలో పెట్రోల్ బంకులో 100 వంద రూపాయల పెట్రోల్ కొనుగోలు చేశారు. అప్పటికి కాశీని బాటిలో పెట్రోల్ ఎందుకు అని ప్రశ్నించాడు. దానికి బైక్ మైలేజ్ తక్కువ వస్తుందని , అందుకే బాటిల్ లో పెట్రోల్ తీసుకుంటున్నని చెప్పాడు. తరువాత షామీర్‌పేట్ నుంచి తిమ్మాయిపల్లి మీదుగా కీసరకు వచ్చారు. అక్కడి నుంచి సర్వీస్ రోడ్డు మీదుగా ఘట్కేసర్ వైపుకు వచ్చారు. అక్కడి నుంచి వరంగల్ హైవే నుంచి భువనగిరి వైపుకు వచ్చి , అక్కడి నుంచి హన్మాపురం మీదుగా వడపర్తి , మర్యాల వైపుకు వెళ్లారు. అక్కడ ఒక నిర్మానుశ్య ప్రదేశానికి వెళ్లి మళ్లీ మద్యం సేవించారు. అక్కడ శేఖర్ మద్యం ఎక్కువై కిందపడిపోగా వెంటనే కాశీ మృతుడి గొంతు నులిమి హత్య చేసాడు. అనంతరం బాటిల్ లో తెచ్చుకున్న పెట్రోల్ పోసి తగలబెట్టాడు. అనంతరం మృతుడి ఫోన్ ను తీసుకెళ్లి రాళ్లతో కొట్టి చెట్ల ల్లో విసిరేసి అక్కడి నుండి పరారయ్యాడు.

పోలీసుల అద్భుత దర్యాప్తు:

ఘటనా స్థలంలో మృతదేహం పూర్తిగా కాలిపోవడంతో పోలీసులకు ఎలాంటి ఆధారాలు లభించలేదు. అయితే , భువనగిరి డీఎస్పీ బి. రవీందర్ , భువనగిరి రూరల్ సీఐ ఎన్. చంద్రబాబు , బొమ్మల రామారం ఎస్ఐ బి. శ్రీశైలం బృందం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆశ్రయించింది.వివిధ జిల్లాల్లో నమోదైన మిస్సింగ్ కేసుల డేటాను పరిశీలించారు. ఘటనా స్థలం పరిసరాల్లోని సెల్ టవర్ లోకేషన్లు , మొబైల్ డేటా విశ్లేషణ చేశారు. సీసీ టీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా తనిఖీ చేసి నిందితుడిని గుర్తించారు.

అరెస్ట్ – రికవరీ:

మంగళవారం తెల్లవారు జామున ఆల్వాల్‌లోని శివనగర్ కాలనీలో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన యాక్టివా బైక్ (TS-08-JV-2293) మరియు మృతుడికి చెందిన వివో మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.

ఎస్పీ అభినందనలు:

ఎలాంటి ఆధారాలు లేని కేసును కేవలం సాంకేతిక పరిజ్ఞానంతో ఛేదించి నిందితుడిని పట్టుకున్న భువనగిరి రూరల్ సిఐ చంద్రబాబును , ఎస్ఐ శ్రీశైలంను మరియు పోలీసు సిబ్బందిని యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

# జనగణన-2027కు సిద్ధం... కొండాపూర్‌లో సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్ల శిక్షణ ముగింపు



**కొండాపూర్, మే 05 (ప్రజావాణి):**కొండాపూర్ మండలంలో నిర్వహించనున్న జనగణన (2027) కార్యక్రమానికి సంబంధించి సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్లకు నిర్వహించిన రెండో విడత మూడు రోజుల శిక్షణా కార్యక్రమం నేడు ఘనంగా ముగిసింది. ఈ శిక్షణా కార్యక్రమం కొండాపూర్‌లోని సంయుక్త ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిర్వహించారు.ముగింపు కార్యక్రమానికి కొండాపూర్ తహసీల్దార్ మరియు ఛార్జ్ ఆఫీసర్ శ్రీ అశోక్ గారు, మండల విద్యాధికారి శ్రీ దశరథ్ గారు, అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ శ్రీమతి లావణ్య గారు హాజరయ్యారు. అలాగే ఫీల్డ్ ట్రైనర్లు శ్రీ ప్రవీణ్ కుమార్ గారు, శ్రీ రాజమల్లు గారు, కంప్యూటర్ ఆపరేటర్ కిషోర్, సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రతి సూపర్వైజర్ మరియు ఎన్యూమరేటర్ తప్పనిసరిగా సెల్ఫ్ ఎన్యూమరేషన్ పూర్తి చేయాలని సూచించారు. జనగణన ప్రక్రియ ఈ నెల 11వ తేదీ నుండి ప్రారంభం కానుందని తెలిపారు.మండలంలోని ప్రతి కుటుంబం బాధ్యతగా జనగణనలో భాగస్వామ్యం కావాలని, అధికారులు అడిగే వివరాలను నిజాయితీగా అందించాలని కోరారు. ప్రతి గ్రామానికి ప్రత్యేకంగా సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్లను నియమించినట్లు తెలిపారు.ఇంటి యజమానులు తమ కుటుంబానికి సంబంధించిన పూర్తి వివరాలను సమగ్రంగా అందించాల్సిన బాధ్యత ఉందని స్పష్టం చేశారు. జనగణన కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రజల సహకారం అత్యంత అవసరమని అధికారులు పేర్కొన్నారు

# క్షయ రహిత పంచాయతీగా చెరువు మాదారం లక్ష్యం

- వైద్యాధికారి శ్రావణ్ కుమార్



**నేలకొండపల్లి ప్రతినిధి, మన ప్రజావాణి మే 5 మంగళవారం :**ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలోని నేలకొండపల్లి మండల పరిధిలో చెరువు మాదారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ టీబి ముక్త్ భారత్ లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళికలు తయారు చేశారని ఆ మేరకు ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ శిబిరంలో సూపర్వైజర్ దేవయ్య క్షయ లక్షణాలు ఉచిత చికిత్సపై వివరించారు. సకాలంలో పుట్టిస్తే పూర్తిగా నయమవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అమరగాని ఎల్లయ్య వైద్యులు సిబ్బంది ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అధిక యూరియాను తగ్గించాలి



**కన్నాల. మన ప్రజావాణి.** మంథని మండలం కన్నాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈరోజు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు భాగంగా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా శాస్త్రవేత్త డాక్టర్ అరుణ్ కుమార్ డాక్టర్ రాకేష్ డాక్టర్ రవళి పాల్గొని రైతుల వివిధ అంశాలపై అవగాహన కల్పించారు ఈ సంవత్సరం ముఖ్య ఉద్దేశం అధిక యూరియా వాడకం తగ్గించాలి అవసరానికి మించి పురుగు మందు వాడకం వల్ల జరిగే నష్టాలను రైతులకు వివరించారు విశ్వవిద్యాలయం నుండి రూపొందించిన వివిధ వరి రకాల వంగడాల గురించి వివరించి వాటి లాభాలు గూర్చి వివరించారు ఈ సమావేశంలో వ్యవసాయ విస్తరణ అధికారి స్రవంతి గ్రామ సర్పంచ్ గట్టయ్య యాదవ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ రెడ్డి సెక్రటరీ మధుకర్ గ్రామ రైతులు పాల్గొన్నారు

# శాయంపేట మండల కేంద్రంలో గండ్ర వెంకటరమణారెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**ప్రజావాణి శాయంపేట:**మండల కేంద్రంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా జరుపుకోవడం జరిగింది.బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో శాయంపేట మండల కేంద్రంలో కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గండ్ర వెంకటరమణారెడ్డి ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ, భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలకు ఎంతో సేవ చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, వివిధ గ్రామాల సర్పంచ్లు, వార్డ్ మెంబర్లు, గ్రామశాఖ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు, కోశాధికారులు, యూత్ నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, వివిధ సంఘాల అధ్యక్షులు, రైతుబంధు సమితి నాయకులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కో ఆప్షన్ సభ్యుల ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న ప్రభుత్వ విప్...

- ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.






**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 05:**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపాలిటీ, ఆలేరు మున్సిపాలిటీల్లో, ఎనిమిది మంది కో ఆప్షన్స్ సభ్యుల ఎన్నిక ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య మంగళ వారం రోజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించిన యాదగిరిగుట్ట పట్టణంలో గౌలికార్ అరుణ , సయ్యద్ రహిమ , బండి జంగమ్మ , షరీఫ్ , ఎంఎస్ విజయ్ కుమార్ , చింతకింది మురళి , గుత్తా శమంతారెడ్డి , సిపిఎం కు చెందిన ఇంతియాజ్ ఇర్ఫాన్ కోఆప్షన్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఎన్నికైన వారికి ధ్రువ పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఆలేరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**నెలవారి తనిఖీల్లో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గల ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి తో కలిసి మంగళవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ గోడౌన్ రూం సీల్ ను పరిశీలించి, భద్రతా సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, భద్రతా సిబ్బంది షిఫ్టుల వారీగా డ్యూటీలో ఖచ్చితంగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. అనంతరం తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు.జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ అన్సారి సంబంధిత అధికారులు ఉన్నారు.

# కో ఆప్షన్ మెంబర్ దక్కించుకున్న నలుగురు అభ్యర్థులు

- మంత్రి ఆదేశాల మేరకు అభ్యర్థులకు కో ఆప్షన్ పదవులు





**మన సమగ్ర ప్రజావాణి మే 05** సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండల్ జోగిపేట మున్సిపల్ కార్యాలయంలో ఎప్పుడు ఎప్పుడు అని ఎదురుచూస్తున్న కో ఆప్షన్ పదవులకు ఈరోజుతో స్వస్తి పలికారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు కో ఆప్షన్ పదవులు నలుగురు దక్కించుకున్నారు ఇందులో ఇద్దరు మహిళలు ఇద్దరు పురుషులు ఎంపికయ్యారు. కో ఆప్షన్ సభ్యుల ఎన్నికల లో భాగంగా ఈరోజు చైర్మన్ మరియు వైస్ చైర్మన్ అధ్యక్షతన నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో నలుగురు అభ్యర్థులను కోఆప్షన్ మెంబర్ గా ఎన్నుకోబడింది. వివరాల్లోకొస్తే 1. పిట్ల భాగ్యలక్ష్మి 2. ముంతాజ్ 3. మ్యాతరి ప్రవీణ్ 4. మహమ్మద్ జీషాన్ ఈ నలుగురిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సోమిరెడ్డి కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు ) మున్సిపల్ కమిషనర్ రవీందర్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఒంటరి మహిళ ఉపాధిని దెబ్బతీసిన గాలులు

- సుమారు 50,000 రూపాయల ఆస్తి నష్టం
- ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూస్తున్న ఒంటరి మహిళ

**ముదిగొండ ప్రతినిధి మన ప్రజావాణి మే 5 :**ఖమ్మం జిల్లా ముదిగొండ మండల పరిధిలోని అమ్మపేట గ్రామానికి చెందిన చెంగపొంగు నాగేంద్ర ఒంటరి మహిళకు ఇటీవల వచ్చిన తీవ్ర గాలులు పెద్ద నష్టం మిగిల్చాయి.భర్త లేని ఈ మహిళ తన ఇద్దరు ఆడపిల్లలతో కలిసి అమ్మపేట బస్ స్టాండ్ సెంటర్ లో చిన్న గ్యాస్ సోడా దుకాణం నడుపుతూ జీవనం సాగిస్తోంది. అదే ఆమె కుటుంబానికి ఏకైక ఆదాయ వనరు మొన్న సంభవించిన తీవ్రమైన గాలివాన కారణంగా ఆమె షాప్ వెనుక వున్న పెద్ద రావి చెట్టు విరిగి ఆమె దుకాణంపై పడింది. దీంతో దుకాణం పూర్తిగా ధ్వంసమైపోయిందని బాధితురాలు కన్నీటిపర్యంతమయ్యారు. దుకాణంలో ఉన్న బత్తాయి జ్యూస్ చేసే మిషన్, నిమ్మకాయ సోడా గ్యాస్ మిషన్, మరియు పండ్లు కొన్ని సరుకులు కూడా నాశనం కావడంతో ఆమెకు 50,000 రూపాయల నష్టం వాటిల్లినట్లు



తెలుస్తోంది. రోజువారీ ఆదాయంపై ఆధారపడి జీవిస్తున్న



ఒంటరి మహిళ ఈ ఘటనతో ఆమె కుటుంబం జీవనోపాధి పూర్తిగా నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో బాధిత మహిళకు తక్షణ ఆర్థిక సహాయం అందించి, దుకాణం పునర్నిర్మాణానికి చేయూత అందించాలని జిల్లా కలెక్టర్ ను వేడుకుంటున్నారు. కాగా భర్త లేని ఒంటరి మహిళ కు జరిగిన నష్టం పై నివేదిక తయారు చేసి ఆర్థిక సహాయం అందేందుకు చర్యలు తీసుకోవాలని అమ్మపేట యువత తో పాటు గ్రామస్తులు స్థానికులు కోరుతున్నారు.

# చెంచుల సమస్యలపై స్పందించిన కమిషనర్. రామచంద్ర మోహన్



**నంద్యాల జిల్లా శ్రీశైలం మే 5 (ప్రజావాణి )** విజయవాడ. లో దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యాలయంలో. ఎండోమెంట్ కమిషనర్ రామచంద్ర మోహన్.కి కలిసి . ఆదివాసి గిరిజన మహిళ శ్రీమతి గుండ్ల గంగమ్మ శ్రీశైలం టెస్ట్ బోర్డ్ నెంబర్. కొమరం భీం ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు వై ఆశీర్వాదం. వారు కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం ఆయనతో వారు మాట్లాడుతూ. శ్రీశైల దేవస్థానంలో పరిష్కారకుల ఖాళీగా ఉన్న పోస్టులను చెంచు గిరిజన యువత ఇవ్వాలని. అదేవిధంగా. శానిటేషన్ విభాగంలో చెంచు గిరిజన యువతి యువకులకు ఉద్యోగ ఉపాధి కల్పించాలని. వ్యాపారాలు చేసుకునేందుకు చెంచులకు షాపులు. సమస్యలపై స్పందించిన ఆయన మీ సమస్యలు ఆయన తెలిపారు ఆయన కలిసిన వారిలో తోకల పార్వతి. గంగమ్మ. చెంచు గిరిజన మహిళలు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశం...

- దిశా నిర్దేశం చేసిన భువనగిరి ఎంపి ప్రభుత్వ విప్...

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 05:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం బైపాస్ రోడ్డులో గల న్యూ వివేరా హోటల్లో మంగళవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశాన్ని ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు , డీసీసీ అధ్యక్షుడు బీర్ల అయిలయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ప్రస్తుత రాజకీయ పరిణామాలు జిల్లా అభివృద్ధి పై చర్చించి బూత్ స్థాయి నుండి పార్టీని పటిష్టం చేసే దిశగా దిశ నిర్దేశం చేయడం జరిగింది. సంఘటన సృజన అభియాన్ లో భాగంగా పార్టీని ప్రజల్లోకి బలంగా తీసు కెళ్లేందుకు భవిష్యత్తు ప్రణాళికను రూపొందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ చామల , విప్ బీర్ల ఐలయ్యలు కలసి మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ పరిణా మాల పై సమగ్రంగా విశ్లేషణ చేస్తూ జిల్లా అభివృద్ధికి సంబం ధించిన కీలక అంశాల పై విస్తృతంగా చర్చించారు. మారుతున్న రాజకీయ పరిస్థితుల్లో పార్టీ బలోపేతం ఎంతో ముఖ్యమని పేర్కొంటూ , గ్రామ స్థాయి నుండి బూత్ స్థాయి వరకు సంస్థాగత నిర్మాణాన్ని మరింత దృఢంగా తీర్చి దిద్దాల్సిన అవసరాన్ని వివరించారు. పార్టీ కార్యకర్తలే పార్టీకి బలం అని పేర్కొంటూ ,



ప్రతి కార్యకర్త ప్రజలతో నిరంతరం సంబంధాలు కొన సాగిస్తూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కార దిశగా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని తెలిపారు. అలాగే , సంఘటన సృజన అభియాన్ల భాగంగా పార్టీని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లేందుకు ప్రత్యేకకార్యాచరణ ప్రణాళికను రూపొందించి నట్లు వెల్లడించారు. భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యక్రమాలు , ప్రచార విధానాలు , యువత , మహిళల భాగస్వామ్యాన్ని పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలు , నాయకత్వం పై ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ,



రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని క్రమబద్ధమైన ప్రణాళికతో ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. జిల్లా అభివృద్ధి , ప్రజల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేస్తూ , అందరూ ఐక్యంగా పనిచేసి పార్టీ విజయానికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీ చామల కిరణ కుమార్ రెడ్డి , విప్ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం , ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , మందుల సామేల్ , సంఘటన సృజన అభ్యాన్' జిల్లా కోఆర్డినేటర్ ఎమ్మెల్సీ శంకర్ నాయక్ , నూతి శ్రీకాంత్ , వివిధ జిల్లాల అధ్యక్షులు , నియోజకవర్గ కోఆర్డినేటర్లు , మున్సిపల్ చైర్మన్లు , అను బంధ సంఘాల ప్రతినిధులు , కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రైతులకు ఊరట... కొండాపూర్ మండలంలో వరి కొనుగోలు కేంద్రాల ఘన ప్రారంభం





**కొండాపూర్, మే 05 (ప్రజావాణి):** రైతులకు మేలు చేసే దిశగా కొండాపూర్ మండలంలో వరి కొనుగోలు కేంద్రాలను ఘనంగా ప్రారంభించారు. మండలంలోని మల్కాపూర్, కొండాపూర్, తేర్పాల్, మారేపల్లి, గొల్లపల్లి సొసైటీ కేంద్రాలలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర అందించడంలో తమ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. ప్రతి క్వింటాల్ వరికి రూ. 2,389 మద్దతు ధరను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు. రైతులు ఎటువంటి మధ్యవర్తులపై ఆధారపడకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలకు తమ పంటను తీసుకురావాలని సూచించారు.వరి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు వల్ల రైతులకు సులభంగా పంట విక్రయించే అవకాశం కలుగుతుందని, సరైన ధరతో పాటు పారదర్శక వ్యవస్థ ద్వారా చెల్లింపులు జరగనున్నాయని చెప్పారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొండాపూర్ సీఈఓ సిరాజ్, మల్కాపూర్ సీఈవో మధుసూదన్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహారెడ్డి, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ మండల యువ నాయకుడు అశోక్, నాయకులు, గ్రామస్తులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాతృమూర్తి జన్మ నిస్తే... హెల్మెట్ పునర్ జన్మ నిస్తుంది..

- హెల్మెట్ లేని ప్రయాణ ప్రమాదము ..
- కుటుంబాలు రోడ్డున పడతాయి...
- కాశీబుగ్గ పోలీసులు అభయం పేరుతో అవగాహన సదస్సు నిర్వహించారూ..
- కాశీబుగ్గ డిఎస్పీ పి.భవానీ ఆధ్వర్యములో జరిగిన అవగాహన సదస్సు సక్సెస్ అయింది..
- మొగలిపాడు నుంచి కాశీబుగ్గ మూడు రోడ్లు కూడలి వరకు ర్యాలీ జరిగింది..

**పలాస ప్రజావాణి ప్రతినిధి :**వాహనాలు నడిపే వారు నిబంధనలు పాటించక పోతే ప్రమాదాలు జరుగుతున్నాయన్న గణాంకాలు వెల్లడిస్తున్నాయి. దీంతో జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి రెడ్డి ఆదేశాలు మేరకు కాశీబుగ్గ పోలీస్ లు ప్రత్యేక కార్యక్రమము నిర్వహించారు. ఈ మేరకు వాహన దారులు నిబంధనలు పాటించక పోవడము వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ,ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు వీలుగా కాశీబుగ్గ డీఎస్పీ పి భవానీ ఆధ్వర్యములో హెల్మెట్ వాడకము పై అవగాహన కార్యక్రమం కాశీబుగ్గలో జరిగింది. జిల్లా ఎస్పి మహేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు పలాస లో హెల్మెట్ వాడకం పై పెద్ద ఎత్తున అవగాహన ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా కాశీబుగ్గ డిఎస్పీ పి భవానీ మాట్లాడుతూ అత్యంత కీలకమైనదిగా ఉన్న రోడ్డు ప్రమాదాల సమయంలో తలకు తగిలే తీవ్రమైన గాయాల వల్ల మరణాలు లేదా శాశ్వత వైకల్యం సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని గుర్తు చేశారు. ఈ ప్రమాదాల నుంచి రక్షణ పొందడానికి హెల్మెట్ ఒక రక్షణ కవచంలా పనిచేస్తుందనీ హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రధాన ప్రయోజనాలు ప్రాణరక్షణ, నాణ్యమైన హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదంలో చనిపోయే ప్రమాదం 6 రెట్లు తగ్గుతుందన్నారు. మెదడుకు రక్షణ: హెల్మెట్ తలపై పడే (తాకిడి) శక్తిని పీల్చుకుని, మెదడుకు, పుర్రెకు కలిగే తీవ్రమైన గాయాలను 74% వరకు తగ్గిస్తుందనీ అన్నారు. ట్రాఫిక్ నిబంధనల ప్రకారం ద్విచక్ర వాహనదారులు, వెనుక కూర్చున్నవారు కూడా తప్పనిసరిగా ఐఎస్ఐ మార్క్ కలిగిన హెల్మెట్ ధరించాలనీ. తెలిపారు





.నిబంధనలు అతిక్రమిస్తే జరిమానాలు విధిస్తారు.సురక్షిత ప్రయాణం కోసము హెల్మెట్ కంటికి దుమ్ము, ధూళి, కీటకాలు పడకుండా కాపాడి, సురక్షితమైన ప్రయాణానికి సహాయపడు తుందనీ పేర్కున్నారు.హెల్మెట్ ధరించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలుపై అవగాహన కోసము ఎల్లప్పుడూ ఐఎస్ఐ సర్టిఫికేషన్ ఉన్న నాణ్యమైన హెల్మెట్‌లను మాత్రమే కొనుగోలు చేయండి.క్లిప్ బిగించ హెల్మెట్ ధరించడం మాత్రమే కాదు, దాని క్లిప్ (స్ట్రాప్) ను తప్పనిసరిగా బిగించాలి. క్లిప్ లేకపోతే ప్రమాద సమయంలో హెల్మెట్ జారిపోయే ప్రమాదం ఉంది.సరైన సైజ్:ను హెల్మెట్ తలకు సరిగ్గా సరిపోవాలి. మరీ వదులుగా లేదా మరీ బిగుతుగా ఉండకూడదనీ గుర్తు చేశారు.చాలామంది హెల్మెట్‌ను పోలీసుల జరిమానాల నుంచి తప్పించుకోవడానికి మాత్రమే ధరిస్తారనీ కానీ,అది ప్రాణాలను కాపాడే సాధనమని గుర్తించాలన్నారు.








“సురక్షితంగా ఉండండి, హెల్మెట్ ధరించండి” అనే నినాదాన్ని పాటిస్తూ, బాధ్యతాయుతమైన వాహనదారులుగా వ్యవహరిద్దాం. హెల్మెట్ ధరించండనీ కాశీబుగ్గ పోలీసులు అభయం పేరుతో అవగాహన నిర్వహించిన కార్య క్రమంలోకాశీబుగ్గ సీఐ వై రామకృష్ణ, ఎస్ఐ నరసింహమూర్తి పలువురు వాహన దారులు అలాగే పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# స్నేహ సమ్మర్ 2026 క్యాలెండర్ ప్రకారం స్నేహ సంఘం బాలికలతో సమావేశం



**గరిడేపల్లి ప్రజావాణి మే 5 గరిడేపల్లి** మండలం గరిడేపల్లిగ్రామపంచాయతీ కార్యాలయం నందు స్నేహ సమ్మర్ 2026 క్యాలెండర్ ప్రకారం స్నేహ సంఘం బాలికలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది కిషోర్ బాలికలు హాజరు కావడం జరిగింది ఈ కార్యక్రమంలో కిషోర్ బాలికలకు సంబంధించి సమ్మర్ క్యాంపు లో 13 రకాల అంశాలను గురించి కిషోర్ బాలికలకు వివరించడం జరిగినది ఈ కార్యక్రమానికి గ్రామపంచాయతీ సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ ఉప సర్పంచ్ మాతంగి సంజీవ చలి కంటి నరేష్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గరిడేపల్లి పంచాయతీ కార్యదర్శి గుగులోతు నాగేశ్వరరావు గరిడేపల్లి గ్రామపంచాయతీ సిబ్బంది ఏఎన్ఎం అంగన్వాడీ టీచర్స్ మరియు ఆశ కార్యకర్తలు మరియు గరిడేపల్లి వివో ఏ లు బొంత స్రవంతి కొప్పుల పద్మ కొలిపాక శ్రీవాణి బచ్చలకూరి కమల బండా రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ఈ ప్రాంతం సస్యశ్యామలంకావాలి

- ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

**రాయపోల్.ఏప్రిల్.05.( ప్రజావాణి)ం:** సిద్దిపేట. జిల్లా రాయపోల్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఏ కష్టం వొచ్చినా ఎల్లమ్మ తల్లికి మొక్కుకుంటామని, అమ్మ ఆశీస్సులతో ఈ ప్రాంతం ఎల్లప్పుడూ సస్యశ్యామలంగా మారి, సమృద్ధిగా వర్షాలు కురిసి, పాడిపంటలు పుష్కలంగా పండాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారు కోరుకున్నారు. సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం కొత్తపల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు ఆయనకు శాలుతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. భక్తి, విశ్వాసంతో ఎల్లమ్మ తల్లిని మొక్కుకుంటే అమ్మవారి కృపతో కోరికలు నెరవేరుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు.ఆధ్యాత్మిక వైభవానికి నిదర్శనంగా నిలుస్తున్నా. ఈ మహోత్సవాలను నిర్వహించిన గౌడ సంఘం సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఎమ్మెల్యే ను సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమం లో బి ఆర్ ఎస్ రాయపోల్ మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ. ఉపాధ్యక్షులు కర్నాల సత్యనారాయణ. తాజా మాజీ జెడ్పిటిసి యాదగిరి. బీఆర్ఎస్ రాష్ట్ర యూత్ నాయకులు రాజిరెడ్డి. ఇప్ప దయాకర్. గ్రామ గౌడ సంఘం నాయకులు సత్యనారాయణ గౌడ్. నాగుల్ గౌడ్. కృష్ణ గౌడ్. మండల నాయకులు రాజారాం మధు. దాసరి బుజ్జి. రాజనర్సు. మల్లేశం. మంద స్వామి. టెంకంపేట మాజీ సర్పంచ్ తిరుపతి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.





# చెంచుగూడెములలో ‘మా స్వామి మల్లన్న - మా చెంతకే’ కార్యక్రమం



**నంద్యాల జిల్లా శ్రీశైలం మే 5 (ప్రజావాణి ):**హిందూ ధర్మప్రచారంలో భాగంగా పలు చెంచుగూడెములలో ‘మా స్వామి మల్లన్న – మా చెంతకే’ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లుగా ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీపోతుగుంట రమేష్‌నాయుడు మరియు కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు సంయుక్తంగా తెలియజేశారు.ఇందులో భాగంగా మే 6వ తేదీన స్థానిక మేకలబండ,చెంచుగూడెములో మరియు మే 7వ తేదీన మార్కాపురం జిల్లా చింతలలో ఈ ధర్మప్రచార కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని వారు తెలిపారు. ఇంకా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమాలలో భాగంగా సాయంకాలం శోభాయాత్ర ఆ తరువాత శ్రీస్వామిఅమ్మవార్ల కల్యాణోత్సవం జరిపించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమ నిర్వహణకై ఇప్పటికే దేవస్థాన అధికారుల సమన్వయబృందం ఆయా ఏర్పాట్లకై స్థానిక మేకలబండ మరియు చింతలలో పర్యటించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఆయా చెంచుగూడెములలో కార్యక్రమ నిర్వహణకై స్థానిక సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐ.టి.డి.ఏ) వారి సహకారం కూడా పొందడం జరుగుతోందన్నారు.ఈ కార్యక్రమములో పాల్గొనే చెంచు భక్తులందరికీ కూడా దేవస్థానం ఆశీర్వచనముతో శేషవస్త్రాలను (పురుషులకు పంచ – కండువా మరియు మహిళలకు చీర -- రవిక వస్త్రము) అందజేయబడుతాయన్నారు.కాగా శ్రీశైలక్షేత్ర సంస్కృతీ సంప్రదాయాలలో గిరిజన చెంచులకు ఎంతో ప్రత్యేకస్థానం వున్నది. చెంచు భక్తులు ఈ క్షేత్రాధిదేవత అయిన శ్రీభ్రమరాంబాదేవివారిని తమ కుమార్తెగా, క్షేత్రాధిదేవుడైన శ్రీ మల్లికార్జునస్వామివారిని తమ అల్లునిగా భావిస్తారు. ఇందుకు సంబంధించిన జానపద కథలు కూడా శ్రీశైల సంబంధి సాహిత్యంలో ఎంతో విశేషంగా చెప్పబడ్డాయి.ఈ ప్రసిద్ధకథను తెలియజేసే శిల్పాలను కూడా మనం శ్రీశైల ప్రధానాలయ ప్రాకారంపై చూడవచ్చు.కాగా నల్లమల ప్రాంతంలోని చెంచు భక్తులకు శ్రీశైల మల్లికార్జునుడే ఆరాధ్యదైవం. పలువురు చెంచు కుటుంబాల వారు శ్రీశైలమల్లికార్జునస్వామివారిని ఇలవేల్పుగా భావిస్తారు.

# మెగా జాబ్ మేళా పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎంపీ,విప్ లు,ఎమ్మెల్యేలు...




**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 05:**యాదాద్రి భువనగిరి జిల్లా బైపాస్ న్యూ వివేరా హోటల్లో మంగళవారం రోజు కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశం అనంతరం ఈనెల 8 9 10 తేదీలలో భువనగిరి పట్టణ న్యూ డైమెన్షన్ పాఠశాలలో కుంభం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా పోస్టర్ను ఆవిష్కరించిన భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి , డీసీసీ యాదాద్రి భువనగిరి అధ్యక్షుడు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య , నకిరేకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ వేముల వీరేశం , తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామ్యూల్ , ఎమ్మెల్సీ శంకర్ నాయక్ , డీసీసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి , డీసీసీ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య , డీసీసీ జనగాం జిల్లా అధ్యక్షురాలు దమయంతి పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తీ , జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ , మున్సిపల్ చైర్మన్ శ్రీవాణి , వైస్ చైర్మన్ మంజుల , కౌన్సిలర్లు , మండల , గ్రామాల ప్రజా ప్రతినిధులు , సీనియర్ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఈ మెగా జాబ్ మేళా ఎంతో ఉపయోగ పడుతుందని , ఎక్కువ మంది యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

# లక్ష్మీపూర్‌లో ఘనంగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు



**బెజ్జంకి, మే 5 (ప్రజావాణి):**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నూతన గృహప్రవేశ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ముక్కిస కవిత, రత్నాకర్ రెడ్డి కలిసి ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు ఉతుకం నర్సవ్వ, నర్సయ్య దంపతుల నూతన గృహప్రవేశాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. ఇందిరమ్మ ఇళ్లతో పాటు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ. 2 లక్షల వరకు రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. అదేవిధంగా పేద ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చేసి ఆహార భద్రత కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాసరెడ్డి, ఉపసర్పంచ్ గంగాధర్, హరీష్, బైర మనసా, సంతోష్, గాదె రవళి, శ్రీను, ముక్కిస శ్రీనివాస్ రెడ్డి, అనంతరెడ్డి, చిలువేరు రాజిరెడ్డి, రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ పాలిటెక్నిక్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం




**మన ప్రజావాణి పుంగనూరు, మే 5:**పుంగనూరులోని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో ఉన్న వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ మదన్మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 5వ తేదీ నుండి 21వ తేదీ వరకు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తులను స్వీకరిస్తున్నామని వెల్లడించారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ డిప్లొమా కోర్సులో ప్రవేశానికి అర్హులని చెప్పారు. వ్యవసాయ పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సు వ్యవధి రెండు సంవత్సరాలు కాగా, బోధన పూర్తిగా ఇంగ్లీష్ మీడియంలో నిర్వహించబడుతుందని వివరించారు. విద్యార్థుల ఎంపిక పదవ తరగతి మార్కుల ఆధారంగా జరుగుతుందని తెలిపారు. ఈ కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థులకు ఉన్నత విద్యతో పాటు మంచి ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో ఆసక్తి ఉన్న విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 9381359956 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

# గ్రామీణ నాయకులను జిల్లా పదవులు వరించాయి....

● మోతే మండలానికి చెందిన ఇద్దరు రైతు బిడ్డలకు జిల్లా పదవులు......




**మోతే ప్రజావాణి మే 5:**రాష్ట్ర భారీ నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు కోదాడ ఎంఎల్ఏ ఉత్తమ్ పద్మావతి గార్ల ఆశీస్సులతో సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా కుప్పంరాజు సంతోష్ బాబు మరియు కార్యదర్శిగా నంద్యాల అరుణ నియమించబడ్డారు. కుప్పంరాజు సంతోష్ బాబు మోతే మండలం సిరికొండ గ్రామానికి మరియు నంద్యాల అరుణ తుమ్మలపల్లి గ్రామానికి చెందినవారు. వీరిద్దరు కూడ మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ గల చురుకైన కార్యకర్తగా జననాయకులుగా బడుగు బలహీనవర్గాలకు ఆపన్న హస్తాలుగా పేరుపొంది నారు. ఈ యొక్క కాంగ్రెస్ పార్టీ ఉపధ్యక్షులుగా, కార్యదర్శి గా నియమించబడినందుకు సహకరించిన కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి నరసయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులకు, ప్రజాప్రతినిధులకు, అందరికి కూడా వారివురు ధన్యవాదాలు తెలియజేశారు

# రైతులు పంట మార్పిడి, లాభదాయక పంటలపై దృష్టి సారించాలి:

● ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు




**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి మే 05:**ఎలిగేడు, మంగళవారం:ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా ఎలిగేడు మండల కేంద్రంలో నిర్వహించిన రైతు వారోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయిల్ పామ్ రైతులకు చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రైతులు పంట మార్పిడి చేపట్టి మార్కెట్ డిమాండ్ ఉన్న లాభదాయక పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. వరి పంటపై మాత్రమే ఆధారపడకుండా ప్రత్యామ్నాయ పంటలను కూడా పండించాలని పేర్కొన్నారు. తన చిన్ననాటి రోజుల్లో ఎలిగేడు మండలంలో కాలువ నీరు అందుబాటులో లేకపోయేదని గుర్తుచేసిన ఆయన, జవహర్‌లాల్ నెహ్రూ మరియు ఇందిరా గాంధీ నాయకత్వంలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిర్మాణం జరిగి కాలువల ద్వారా రైతులకు నీరు అందించబడిందన్నారు. మొదటి దశలో అప్పటి కరీంనగర్ జిల్లాలో 5.4 లక్షల ఎకరాలకు నీరు అందించగా, అందులో 1.4 లక్షల ఎకరాలు పెద్దపల్లి జిల్లాలో ఉన్నాయని తెలిపారు. 2014 తరువాత అప్పటి ప్రభుత్వం శ్రీరాంసాగర్ కాలువలను నిర్లక్ష్యం చేసి ఇతర ప్రాజెక్టులపై దృష్టి సారించడం వల్ల ఈ ప్రాంత రైతులు నష్టపోయారని విమర్శించారు. గతంలో పెసర్లు, జొన్నలు, కందులు వంటి పంటలు పండించిన రైతులు ప్రస్తుతం వరి పంటపైనే అధికంగా ఆధారపడుతున్నారని, ఇది లాభదాయకం కాదని అన్నారు. రైతులు ఆయిల్ పామ్ వంటి పంటలను సాగు చేసి మంచి ఆదాయం పొందవచ్చని తెలిపారు. భూమి సారాన్ని కాపాడేందుకు యూరియా వినియోగాన్ని తగ్గించాలని, పంట అవశేషాలను కాల్చడం మానుకోవాలని సూచించారు. మన నియోజకవర్గంలో కొంతమంది రైతులు ఎకరానికి రూ. 1 లక్ష నుంచి రూ. 1.5 లక్షల వరకు ఆదాయం పొందుతున్నారని వెల్లడించారు. వచ్చే ఏడాది ఎలిగేడు మండలంలో కనీసం 1000 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా పెట్టుకొని అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేయాలనిపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, తహసిల్దార్ యాకన్న, పలు గ్రామాల సర్పంచ్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళా నిర్వహించే స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే...

● కుంభం అనిల్ కుమార్ రెడ్డి.




**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 05:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక న్యూ డైమెన్షన్ పాఠశాలలో ఈ నెల 8 9 10 తేదీలలో కుంభం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా ఏర్పాట్లను భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా జాబ్ మేళా నిర్వహణకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను ఎమ్మెల్యే సమగ్రంగా స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. అభ్యర్థుల నమోదు కేంద్రాలు , ఇంటర్వ్యూ హాల్స్ , వేచి చూడే ప్రదేశాలు , తాగు నీరు , పారిశుధ్యం , పార్కింగ్ తదితర సదుపాయాలు సక్రమంగా ఉండేలా చూసు కోవాలని నిర్వాహకులకు సూచించారు. ముఖ్యంగా మేళాకు హాజరయ్యే అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి స్థాయిలో ఉండాలని స్పష్టం చేశారు. ఈ జాబ్ మేళా ద్వారా వివిధ ప్రముఖ కంపెనీలు పాల్గొని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. స్థానిక యువత పెద్ద ఎత్తున ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ కెరీర్‌ను ముందుకు తీసుకెళ్లాలని భువనగిరి ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కుంభం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి నిర్వాహకులు సమన్వయంతో పని చేయాలని , ప్రతి అంశాన్ని పర్యవేక్షిస్తూ సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పట్టణ , మండల , గ్రామాల ప్రజా ప్రతినిధులు , నాయకులు పాల్గొన్నారు.

# పలాస పల్లెలు నుంచి పట్టణాలకు ఎగుమతి జరుగుతున్న రేషన్ బియ్యము..

- పట్టపగలే వాహనాలపై రేషన్ బియ్యము పక్కదారి లోకి పోతున్నాయి..
- అధికారుల నిఘా. నీడలో రేషన్ బియ్యము
- బహిరంగంగా అమ్మకాలు చేస్తున్నారు.







**పలాస ప్రజావాణి ప్రతినిధి :**పలాస నియోజకవర్గంలో పేదలకు కేంద్రము ఇచ్చే పేదల బియ్యము బహిరంగ గా అమ్మకాలు చేస్తున్నారూ.. పల్లెలు నుంచి పట్టణాలకు రేషన్ బియ్యము బహిరంగంగా అమ్మకాలు చేస్తున్నారు. అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదని పలువురు పేర్కొంటున్నారు. దళారులు లబర్జన కోసము కేజీ పది రూపాయల కు రేషన్ బియ్యము కొనుగోలు చేసి మిల్లర్లు వద్దకు పేదలకు ఇచ్చే బియ్యము పెద్దోళ్ళ కి ఎగుమతి జరుగుతున్నాయి. అధికారులు చూసి చూడనట్లు ఉన్నారని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.. ఇప్పటి కైన అధికారులు జోక్యం చేసుకొని రేషన్ బియ్యము అక్రం రవాణా పై చర్యలు తీసుకోవాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు..

# కామ్రేడ్ కార్ల్ మార్క్స్ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన

● ఏపీ రైతు కూలీ సంఘం రాష్ట్ర నేత కర్నాకుల.ఆంజనేయులు




**పలాస ప్రజావాణి ప్రతినిధి :** జర్మన్ శాస్త్రవేత్త–తత్వవేత్త– ఆర్థికవేత్త– సామాజిక వేత్త– పాత్రికేయుడు– సోషలిస్టు విప్లవకారుడు అయిన కామ్రేడ్ కార్ల్ మార్క్స్ 208 జయంతి సందర్భంగా కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం రామవరం గ్రామపంచాయతీ రంగవల్లి నగర్ లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్ణాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ కామ్రేడ్ కార్ల మార్క్ మే 5, 1818 జర్మనీలో ట్రీయార్ లో జన్మించడం జరిగిందని,ఆయన తండ్రి హెన్రిచ్ మార్క్స్ న్యాయవాది, మధ్యతరగతి కుటుంబశీ నుంచి వచ్చారని ఆయన తెలిపారు. కార్ల మార్క్స్ రాజకీయ కార్యకర్తగా, పత్రిక సంపాదికుడిగా పనిచేశారు, కానీ విప్లవాత్మక రచనలు, విమర్శల కారణంగా ప్రభుత్వాలు ఆయనను జర్మనీ, ప్రాన్స్,బెల్జియం నుంచి బహిష్కరించారని ఆయన తెలిపారు. తర్వాత 1949లో లండన్ కు వలస వెళ్లి అక్కడే జీవితం గడిపారని, లండన్ లో ఆయన ఆర్థిక కష్టాలను ఎదుర్కొన్నప్పటికీ బ్రిటిష్ మ్యూజియం లైబ్రరీలో విస్తృతమైన పరిశోధన చేసి తన ముఖ్య రచనలైన దాస్ కాపిటల్ మరియు కమ్యూనిస్టు మేనిఫెస్టో రాశారని ఆయన తెలిపారు. ఈ వ్యవస్థ సంపదను కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతం చేస్తుందని, కార్మికుల దోపిడీ,ఆర్థిక సంక్షోభావాలకు దారితీస్తుందని కార్ల మార్క్స్ వాదించారని ఆయన తెలిపారు. కామ్రేడ్ కార్ల మార్క్స్ ఆలోచన విధానం, సిద్ధాంతాలను భారతదేశ యువత ఆయన ఆవశ్యకత తెలుసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు విజృంభణ రాష్ట్ర కార్యదర్శి కడితి సతీష్, మహిళా సంఘం నాయకురాలు కొండేపూడి మంగాయ్యమ్మా, శ్రావణి, దేవి, రవణ, సత్తిబాబు, సూరిబాబు, నాగు, తదితరులు పాల్గొన్నారు.

# దైవ దర్శనానికి వెళ్లి వస్తూ రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

- సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ వద్ద ఘటన
- మృతులంతా చేవెళ్ల మండల వాసులు








**చేవెళ్ల //మే 5( ప్రజావాణి):** మహారాష్ట్రలోని తుల్జాపూర్ అమ్మవారి దర్శనానికి వెళ్లి తిరిగి వస్తుశీ దంగా రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ వద్ద మంగళవారం ఉదయం చోటుచేసుకుంది.మృతులంతా రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఆలూరు, కేసరం గ్రామాలకు చెందిన వారు.వీరంతా గత రెండు రోజుల క్రితం అక్కడికి వెళ్లారు. గ్రూప్ ప్రయాణంలో చేవెళ్ల మున్సిపల్ కేసారం వార్డుకు చెందిన గాల హోటల్ 'రెస్టారెంట్' నిర్వాహకులు కాసుల మహేందర్ గౌడ్ దైవ దర్శనానికి వెళ్లి వస్తుండగా జహిరాబాద్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. పోస్ట్ మార్టం అనంతరం వారి స్వగ్రామం కేసారం వైకుంఠదామంలో ఈ రోజు సాయంత్రం 4 గంటలకు అంత్యక్రియలు జరుగుతాయాన్ని వారి కుటుంబ సభ్యులు (తండ్రి సుదర్శన్ గౌడ్) చెప్పారు.కారులో ఆరు మంది ఉన్నారు. చేవెళ్ల గాలా రెస్టారెంట్ నిర్వాహకులు కేసారంకు చెందిన మహేష్ గౌడ్, వాళ్ళ అల్లుడు కార్తీక్ కూడా మృతి, మరో వ్యక్తి కార్తీక్ పరిస్థితి సీరియస్ గా ఉండంగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మరో ముగ్గురికి తీవ్రగాయలు కాగా వీరు నగరంలోని కాంటినెంటల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని సమాచారం.

# సింగరేణి దళిత మహిళా కార్మికురాలిపై అనుచిత పోస్టు



**ప్రజావాణి//గోదావరిఖని** సింగరేణి దళిత మహిళా కార్మికురాలిపై సోషల్ మీడియాలో అనుచితంగా పాట రాసి, పాడి ప్రచురించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు సీపీ కిషోర్ జీని కలిసి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు కవ్వంపెల్లి సతీష్, దావూ రమేష్, పర్శ విజయ్ మాట్లాడుతూ మహిళల ఆత్మగౌరవం, మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించడం తీవ్రంగా ఖండించాల్సిన విషయమన్నారు. గతంలో కూడా దళిత మహిళా కార్మికురాలిపై దాడులు జరిగిన నేపథ్యంలో, ఇలాంటి ఘటనలను తేలికగా తీసుకోవద్దన్నారు.ఈ ఘటనకు పాల్పడిన వారిపై పూర్తి సమాచారం సేకరించి, చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని వారు సీపీని కోరారు.

# ఆయిల్ పామ్ సాగుతో బంగారు భవిష్యత్తు

- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయాలి:ఎమ్మెల్యే జారె




**ములకలపల్లి, ప్రజావాణి న్యూస్, మే 05:**అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ములకలపల్లి మండలంలో రైతు వారం కార్యక్రమం లో ఎమ్మెల్యే జారే ఆయిల్ పామ్ మరియు ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రోత్సహిస్తోంది.ములకలపల్లి మండలం లోని ఆయిల్ పామ్ సాగు 10 వేల ఎకరాలకు పైగా విస్తీర్ణంలో సాగు చేయాలి అని, మరియు నూతన ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడం సంతోషాకరం అని అన్నారు మరియు రైతులకు బిందు సేద్యంపై 90 నుండి 100 శాతం సబ్సిడీతో పాటు,మొక్కలు నాటిన మొదటి నాలుగు సంవత్సరాల పాటు నిర్వహణ ఖర్చులను ప్రభుత్వం భరిస్తుంది. అంతేకాకుండా, ఆయిల్ పామ్ తోటల్లో అంతర పంటలుగా కోకో, జాజికాయ వంటి ఉద్యాన పంటలను సాగు చేయడం ద్వారా రైతులు ఏడాది పొడవునా అధిక, సుస్థిర ఆదాయాన్ని పొందుతున్నారు అని తెలిపారు.ఈ కార్యక్రమములో వ్యవసాయ మరియు ఆయిల్ పామ్ నర్సరీ ఉద్యోగులు , రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకమిటీ ఛైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు,బత్తుల అంజి,ములకలపల్లి సర్పంచ్ వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు ,తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ భూ పరీక్షలతో పంటల సాగు రైతులకు మేలు

- షన్ముఖ అగ్రిటేక్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు
- విత్తనం నుండి పంట కోత వరకు సంపూర్ణ సూచనలు
- ప్రభుత్వ పథకాలపై మార్గదర్శకాలు ఆందిస్తాం





**ప్రజావాణి, అందోలు ప్రతినిధి:**శాస్త్రీయ వ్యవసాయ భూ పరీక్షలు చేసుకుంటే భూమిలో ఉన్న విలువలు తెలిసి అందుకు తగిన పంటలు వేసుకుంటే రైతుకు అధిక పంట దిగుబడులు వస్తాయని షన్ముఖ అగ్రిటేక్ లిమిటెడ్ ప్రతినిధులు తెలిపారు. సంగారెడ్డి జిల్లా వట్టిపల్లి మండల కేంద్రంలో శివశక్తి గ్రూప్ ఆఫ్ కంపెనీ వారి, షన్ముఖ అగ్రిటేక్ ఆధ్వర్యంలో పంట అధిక దిగుబడి ఎలా పొందాలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ జనరల్ మేనేజర్, వైస్ ప్రెసిడెంట్ బిక్షమయ్య, మార్కెట్ డెవెలప్మెంట్ హెడ్ శశిధర్ లు రైతులకు పలు సూచనలు చేశారు. పరిమితికి మించి మందులు వాడటం వల్ల భూమిలో సారవంతం తగ్గి, అధిక దిగుబడి రాదన్నారు. మా కంపెని సూచనల ప్రకారం పంటలను సాగు చేయడం వల్ల రైతులకు ఖర్చులు తగ్గుతాయని వారు సూచించారు. మాపై భరోసా వుంచి ఒక ఎకరం భూమిలో మా కంపెని సూచనల ప్రకారం వ్యవసాయం చేసి పంట దిగుబడికి నిత్య స్వామి గమనించాలని వారు సూచించారు. మీ గ్రామానికే వచ్చి పంట పొలాల్లో మట్టి నమూనాలు సేకరించి ఉచితంగా శాస్త్రీయ పరిశోధనలు నిర్వహిస్తామని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతంగానికి అందించే ఉచిత సంక్షేమ పథకాలపై అందరికీ అవగాహన ఉండదు కాబట్టి మా కంపెని హక్ అనే సంస్థతో కలిసి ఉచిత పథకాలను అర్హులైన రైతులకు అందేలా తోడ్పాటు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివశక్తి గ్రూప్ ఆఫ్ కంపెనీ వారి షణ్ముఖ అగ్రిటేక్ కంపెనీ సిబ్బంది అశోక్, ఇస్మాయిల్, శంకర్ తదితరులతో పాటు వట్టిపల్లి పరిసర ప్రాంతాల రైతులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహార పంపిణీ




**రాయికల్;మే05(ప్రజావాణి) :**రాయికల్ మండలంలోని రాయికల్,ఇటిక్యాల, రామారావు పల్లె అంగన్వాడీ కేంద్రాల్లో ఐసిడిఎస్ సిడిపివో జయప్రద ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు వేసవి సెలవుల సందర్భంగా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల పిల్లలకు, మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు బరువులు ఎత్తులు తీసి తల్లులకు అవగాహన కలిగించి వారికి 25 రోజులకు ఇంటికి సరుకులు బియ్యం, పప్పు,నూనె గుడ్లు,పాలు, బాలామృతం, బాలామృతం ప్లస్, మురుకులు,ఇంటికి అందజేశారు.అనంతరం సిడిపివో జయప్రద మాట్లాడుతూ తల్లులకు ఎండలు బాగా ఉన్నందున పిల్లలు,తల్లులు తీసుకొనవలసిన జాగ్రత్తలు ఎక్కువసార్లు పానీయాలు వాటరు కొబ్బరి నీళ్లు తాగించవలెనని, తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రామారావుపల్లె సర్పంచ్ రాజేందర్,సూపర్వైజర్స్ మమత, అనూహ్య, అంగన్వాడీ టీచర్లు ఎ.సుజాత,అనురాధ, రమ్య,ఇ.సుజాత, ఆయాలు,గర్భవతులు, బాలింతలు, తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# మద్యము ప్రియులు పై అన్ని రకాలుగా ఇబ్బందులే?

- నిబంధనల మధ్య చిక్కు కున్న మద్యము ప్రియులు..
- సర్కారుకు ఆదాయము ఇచ్చే మద్యము ప్రియులు పై అన్ని నిబంధనలే?..
- బ్రాందీ షాపులు మీరే పెడతారు...
- మద్యము ప్రియులను మీరే చట్టము పేరుతో అడ్డుకోవడము పై బాదితులు అవేదన వ్యక్తము చేస్తున్నారు




**పలాస ప్రజావాణి ప్రతినిధి :**ప్రభుత్వము నిబంధనలు ప్రకారం మద్యము అమ్మకాలు చేస్తున్న వారు లాభాలు ఆర్జిస్తున్నారు.. అయితే రోజంతా కష్టపడి పని చేసే కార్మిక కర్షకులు బాధను మార్చి పోయేందుకు వీలుగా మద్యము సేవిస్తున్నారు. తీరా మద్యము సేవించి ఇంటికి వెళ్ళే సమయము లో చట్టం అడ్డ పెట్టీ నిబంధనలు పాటించడం లేదనీ చర్యలు తీసుకోవడం పై మద్యము ప్రియులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... మద్యము సేవించాలంటున్న ఎక్సైజ్ శాఖ మద్యము సేవించిన అనంతరము బ్రీతింగ్ టెస్టు చేసి అరెస్టు చేస్తున్నారు పోలీసు అధికారులు.. మద్యము ప్రియులు పై న్యాయ శాఖ, ఆర్థిక శాఖ, జైళ్లలో శాఖ అలాగే హోమ్ శాఖ లు మూకుమ్మడి గా మద్యము ప్రియులు పై చర్యలు తీసుకోవాలని మాటు కాసి ఉన్నారని బాదితులు అవేదన వ్యక్తము చేస్తున్నారు..

అమాయకులైన మద్యము ప్రియులు పై ఇంత గా ఇబ్బందులు పడుతున్నామని వారు అవేదన వ్యక్తము చేస్తున్నారు.

# నీటి ఎద్దడి లేకుండా చర్యలు...

- నూతన బోరు ప్రారంభించిన సర్పంచ్ చిందం మహేష్.




**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి మే 05:**రామగిరి మండలం పన్నూర్ గ్రామ పంచాయతీలో వేసవి కాలం దృష్ట్యా గ్రామస్థులకు త్రాగు నీటి ఎద్దడి లేకుండా గ్రామం లో నూతన బోరును ప్రారంభించారు. సర్పంచ్ చిందం మహేష్ మాట్లాడుతూ వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని తాగు నీటిని వృథాగా పోనివ్వకుండా గ్రామస్థులు సహకరించాలని త్రాగు నీరు,గృహవసరాల నిమిత్తం వాడుకోవాలని దాని ద్వారా తాగు నీటి సమస్య ఉండదని అన్నారు.ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి భూక్యా ప్రేమలత,వార్డు సభ్యులు తన్నీరు ప్రదీప్,కుంట విజయ్ కుమార్,మొతుకూరి స్వప్న,ఎండి నూర్జహాన్,నాగుల రమాదేవి,గౌడ వైష్ణవి,భాస్కరి అరుణ , తాండ్ర ప్రశాంత్, కలువల రఘుపతి,బండి అరుణ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఆకాశం వైపు చూస్తూ ఆందోళనలో అన్నదాత

- మక్క రైతుల ఆవేదన.. గోనె సంచుల కోసం లంచాల వేదన!
- మండల కేంద్రంలో నిలిచిపోయిన 10 వేల బస్తాలు
- ముడుపులిస్తేనే సంచుల పంపిణీ.. రైతుల ఆరోపణ



**చెన్నారావుపేట మే 5 (ప్రజావాణి):**మండల కేంద్రంలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో అన్నదాతల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. కొనుగోలు ప్రక్రియలో జరుగుతున్న జాప్యం, అధికారుల నిర్లక్ష్యం రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ఒకవైపు ఆకాశం మేఘావృతమై వర్షం ముప్పు పొంచి ఉండటం, మరోవైపు అమ్ముకున్న ధాన్యం తరలింపులో జాప్యం జరుగుతుండటంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.?ప్రస్తుతం మండలంలోని కొనుగోలు కేంద్రంలో సుమారు 10 వేల మొక్కజొన్న బస్తాలను రైతులు నింపి సిద్ధంగా ఉంచారు. ప్రభుత్వం కొనుగోలు చేసినప్పటికీ, వీటిని కళ్లాల నుండి గోదాములకు తరలించడంలో యంత్రాంగం విఫలమైంది. రోజులు గడుస్తున్నా లోడింగ్ కాకపోవడంతో ధాన్యం కళ్లాల్లోనే ఎండకు ఎండుతూ, గాలికి కొట్టుకుపోతోంది.?ఇదిలా ఉండగా, కొనుగోలు కేంద్రం వద్ద గోనె సంచుల పంపిణీలో భారీ అక్రమాలు జరుగుతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. గోదాముల్లో సుమారు 10 వేల ఖాళీ సంచులు నిల్వ ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయి సిబ్బంది వాటిని రైతులకు ఇవ్వడం లేదని తెలుస్తోంది. పంట విస్తీర్ణం మరియు ధాన్యం నిల్వను బట్టి రూ. 2,000 నుండి రూ. 5,000 వరకు లంచం ఇస్తేనే సంచులు ఇస్తున్నారని కొందరు రైతులు బాహాటంగానే ఆరోపిస్తున్నారు. డబ్బులు ఇస్తేనే సంచులు ఇస్తున్నారు, లేదంటే సంచులు లేవని సాకులు చెబుతున్నారు అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాతావరణంలో మార్పులు సంభవించి, అకాల వర్షం కురిస్తే కళ్లాల్లో ఉన్న ధాన్యం తడిసి ముద్దయ్యే ప్రమాదం ఉంది. ఇప్పటికే కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి, ఇలాంటి ఇబ్బందులు ఎదుర్కోవడంపై రైతులు మండిపడుతున్నారు.ధాన్యం తడిస్తే తాము భారీగా నష్టపోతామని వారు వాపోతున్నారు.ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, కళ్లాల్లో ఉన్న 10 వేల బస్తాలను తక్షణమే గోదాములకు తరలించాలని, అలాగే సంచుల పంపిణీలో లంచాలు అడుగుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

**చెన్నారావుపేట మే 5 ప్రజావాణి**మండల కేంద్రంలోని పాపయ్యపేట గ్రామానికి చెందిన చెన్నూరి ఎల్లయ్య (65) ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో తన వ్యవసాయ బావి వద్దకు వెళ్లిన ఎల్లయ్య, అక్కడ గడ్డి మందు తాగాడు.?గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే స్పందించి చికిత్స నిమిత్తం వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఎల్లయ్య మృతి చెందాడు. మృతుడి కుమారుడు చెన్నూరి స్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ రాజేష్ రెడ్డి తెలిపారు.

# అంగరంగ వైభవంగా హనుమాన్ శోభాయాత్ర ప్రారంభించిన

- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్
- పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ ఎస్ఐ సతీష్





**జమ్మికుంట మే 5 (ప్రజావాణి):**జమ్మికుంట పట్టణ పరిధిలో శంకర్ నందన గార్డెన్స్ నుండి ప్రారంభమైన హనుమాన్ శోభాయాత్రను ఘనంగా ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలో హిందూ సేవాసమితి, బ్రదర్స్ టీమ్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ హనుమాన్ వారి ఆశీర్వాదంతో జమ్మికుంట పట్టణ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ హనుమాన్ శోభాయాత్రలో హనుమాన్ భక్తులు, హిందూ బంధువులు యువకులు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ ఎస్ఐ సతీష్ హనుమాన్ భక్తులు హిందూ బంధువులు యువకులు తదితరులు పాల్గొన్నారు..

# శ్రీశైలంలో తమిళ్ హీరో విజయ్ అభిమానులు సంబరాలు



**నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రాజెక్ట్ మే 5( ప్రజావాణి):**శ్రీశైల మండలశీ,( సున్నిపెంట ) లో Tvk పార్టీ అధినేత తలపతి విజయ్ తమిళనాడు ఎన్నికల్లో అఖండ విజయం సాధించినందుకు తన అభిమాన హీరో విజయ్ , సినిమాలో కాకుండా రాజకీయాల్లో కూడా అడుగుపెట్టి మొట్టమొదటిసారి సీఎం అవుతున్నందుకు అభిమానులు సున్నిపెంట లో కేక్ కటింగ్ చేసి తన అభిమానం చాటుకున్నారు ఆంధ్రప్రదేశ్ విజయ్ ఫ్యాన్స్ చందు పూల,రవి, కిషోర్, విజయ్, చక్రి, కళ్యాణ్, భూషణం, అజయ్, పాల్గొన్నారు,,

# ఎమ్మెల్యే ని కలిసిన సిఐ కొండల్ రెడ్డి



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా మే 05 :**హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో పరిగికి బదిలీ పై వచ్చిన నూతన సిఐ కొండల్ రెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కొండల్ రెడ్డి కి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా పరిగి నియోజకవర్గంలో శాంతి భద్రతలు పరిరక్షణలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషించాలని సూచించారు.

# 7న కోదాడకు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు రాక..

- నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణుల విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరు.



**కోదాడ, మే 05/ ప్రజావాణి :**కోదాడలో ఈ నెల 7న గునుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్న బి ఆర్ఎస్ శ్రేణుల నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశానికి శాసనసభ పక్ష ఉప నేత మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ముఖ్యఅతిథిగా హాజరుకాను న్నారు..ఈ మేరకు ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఓ ప్రకటన విడుదల చేశారు..ఉదయం నియోజకవర్గంలోని మునగాల మండలం తిమ్మారెడ్డి గూడెం లో నూతనంగా నిర్మించిన శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు..ఆ తరువాత పలు ఐకెపి సెంటర్లను పరిశీలించి రైతుల సమస్యలను తెలుసుకోనున్నారు అనంతరం కోదాడ గునుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్న బీ ఆర్ఎస్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై దిశా నిర్దేశం చేయనున్నట్లు మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ స్పష్టం చేశారు.. ఈ సమావేశానికి నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ శ్రేణులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ఐదు రాష్ట్రాలలో జరిగిన అసెంబ్లీ ఫలితాలలో భారతీయ జనతా పార్టీ ఘనవిజయం



**నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రాజెక్టు మే 5 (ప్రజావాణి )** భారతదేశంలోని ఐదు రాష్ట్రాలలో జరిగిన ఎన్నికల ఫలితాలలో భారతీయ జనత tv పార్టీ అస్సాంలో మూడోసారి జైకేతనం ఎగురవేయ డం, వెస్ట్ బెంగాల్లో తృణముల్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూకటి వేళ్ళతో పెకలించి బిజెపి అధికారంలోకి రావడం చరిత్రత్మక విజయమని, కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో మరల భారతీయ జనతా పార్టీ అధికారం చేపట్టడం, కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వన , బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు విజయవంతంగా అందుతుండటం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మీద నమ్మకంతో ఆయన అమలు చేస్తున్న విజయవంతమైన పథకాలతో ప్రజలు తిరిగి పట్టం కట్టడం విజయ పరంపర కొనసాగుతుందని శ్రీశైలం మండల ఉపాధ్యక్షుడు సోమిశెట్టి మల్లికార్జున పేర్కొన్నారు,ఈ సందర్భంగా సున్నిపెంటలో బస్టాండ్ నుంచి స్టోర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో గిల్లి వెంకటేశ్వర్లు, మాయలురీ వెంకటేశ్వర్లు, రామకృష్ణ, రఫిక్, ఉదర దాసు, వేముల శీను, నడింపల్లి , టిడిపి నాయకులు ఉమామహేశ్వరరావు, శ్రీనివాసులు పాల్గొన్నారు

# ప్రతి గల్లీలో మద్యం.. భద్రత గాలిలో...

- బినామీల ఆట - కోట్ల లావాదేవీలు
- నియంత్రణ వైఫల్యం.. సిండికేట్ దందాల రాజ్యం...
- 24 గంటల మద్యం విక్రయాలు.. శాంతిభద్రతలపై ముప్పు!
- సిండికేట్ ల దందా.. ఏజన్సీ గ్రామాలే టార్గెట్...
- గారడి ఆట ఆడుతున్న అధికార యంత్రాంగం..









**మన ప్రజావాణి/భద్రాద్రి జిల్లా బ్యూరో (మే 05):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మద్యం సిండికేట్ దందాపై ఆరోపణలు రోజురోజుకు తీవ్రమవుతున్నాయి. జిల్లాలో రోజురోజుకి అక్రమంగా ఏర్పాటుచేసిన బెల్ట్ షాపుల సంఖ్య భారీగా పెరుగుతుండటం, అక్రమ మద్యం విక్రయాలు విస్తరించడం, స్థానికుల్లో ఆందోళన కలిగిస్తోంది. అధికార యంత్రాంగం నియంత్రణ చర్యలు తీసుకుంటున్నట్లు చెబుతున్నప్పటికీ, ప్రత్యక్షంగా పరిస్థితులు పూర్తిగా విరుద్ధంగా ఉన్నాయి. గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో మద్యం విక్రయాలపై పర్యవేక్షణ లోపించడం వల్ల బెల్ట్ షాపులు విస్తృతంగా పెరిగిపోయాయి. ముఖ్యంగా చుంచుపల్లి, సుజాత నగర్, ములకలపల్లి, దమ్మపేట, లక్ష్మీదేవిపల్లి, పాల్వంచ రూరల్ మండలాల్లో అధికారిక మద్యం దుకాణాల సంఖ్య తక్కువగా ఉండటంతో అక్రమ విక్రయాలదే ఆధిపత్యం కొనసాగుతోంది. కొన్ని ప్రాంతాల్లో పూర్తిగా బెల్ట్ షాపులపైనే మద్యం సరఫరా ఆధారపడుతున్న పరిస్థితి నెలకొంది. పాఠశాలలు, అంగన్వాడీలు, దేవాలయాలు, ఆసుపత్రుల సమీపంలో కూడా మద్యం విక్రయాలు భారీగానే జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. చిన్నారులు, యువత ఈ వాతావరణానికి గురవుతుండటం భవిష్యత్తుకు ముప్పుగా మారుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. సామాజిక సంస్థలు, మహిళా సంఘాలు ఈ అంశంపై తీవ్రంగా స్పందిస్తూ, గ్రామీణ కుటుంబాలపై మద్యం ప్రభావం పెరుగుతోందని హెచ్చరిస్తున్న కానీ, బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. ఒక్కో బాటిల్పై 50 నుండి 60 రూపాయలు అదనపు ధరలు వసూలు చేస్తూ, వినియోగదారులను దోచుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. కొందరు వ్యాపారులు మార్కెట్లో కొన్ని బ్రాండ్ల కొరత సృష్టించి, వాటిని బెల్ట్ షాపుల ద్వారా అధిక ధరలకు విక్రయిస్తున్నారని సమాచారం. దీంతో రోజువారీ కూలీలు, సామాన్య ప్రజలు ఆర్థికంగా నష్టపోతున్నారు. ఇంత పెద్ద ఎత్తున అక్రమ వ్యాపారం కొనసాగుతున్నప్పటికీ సంబంధిత శాఖలైన ఎక్సైజ్, పోలీస్, రెవెన్యూ విభాగాల నుంచి కఠిన చర్యలు కనిపించకపోవడం పలు అనుమానాలకు దారితీస్తోంది. తనిఖీలు జరుగుతున్నాయని అధికారులు చెబుతున్నా అవి తాత్కాలికంగానే పరిమితమవుతు న్నాయని విమర్శలు ఉన్నాయి. కొన్ని సందర్భాల్లో బెల్ట్ షాపులపై దాడులు జరిగినా, కొద్ది రోజులకే మళ్లీ అదే దుకాణాలు తెరుచుకుంటున్నాయని స్థానికులు చెబుతున్నారు. బెల్ట్ షాపుల్లో 24 గంటలు మద్యం అందుబాటులో ఉండటం వల్ల శాంతి భద్రతల సమస్యలు పెరుగుతున్నాయి. రాత్రివేళల్లో మద్యం మత్తులో వ్యక్తులు అల్లర్లు సృష్టించడం వల్ల మహిళలు, వృద్ధులు బయటకు రావడానికి భయపడే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కుటుంబాల్లో గొడవలు, గృహహింస ఘటనలు పెరుగుతున్నా యని మహిళా సంఘాలు పేర్కొంటున్నాయి. సిండికేట్ వ్యవస్థ వెనుక బలమైన రాజకీయ పరమైన మద్దకు ఉన్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. కొంతమంది ప్రభావవంతుల అందతో ఈ అక్రమ వ్యాపారం నిర్బంధం లేకుండా కొనసాగుతోందని అంటున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా సమగ్ర కఠిన చర్యలు అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. అక్రమ బెల్ట్ షాపుల గుర్తింపు, వెంటనే మూసివేత, సిండికేట్ వ్యవస్థపై లోతైన దర్యాప్తు, అధికారుల పనితీరుపై సమీక్షపుల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచిస్తున్నారు. అక్రమ మద్యం విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. బెల్ట్ షాపులను పూర్తిగా నిర్మూలించి, మద్యం విక్రయాల్లో పారదర్శకత తీసుకురావాలని కోరుతున్నారు. మొత్తంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మద్యం సిండికేట్ దందా సామాజిక, ఆర్థిక, భద్రతా సమస్యగా మారింది. ఇప్పటికైనా అధికారులు కఠిన చర్యలు తీసుకుంటారా అన్నది వేచి చూడాల్సి ఉంది. అందుబాటులో లేని ఎక్సైంజ్ శాఖ అధికారులు కొత్తగూడెం కేంద్రంలో యాదేచ్ఛగా కొనసాగుతున్న బెల్ట్ షాపుల నిర్వహణలపై వివరణ కోరేందుకు స్థానిక ఎస్ఐ, సీఐని ఫోన్లో సంప్రదించడానికి ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

ఎక్సెంజ్ శాఖ అధికారుల నిర్లక్ష్యం.. ఎంతో మంది ప్రాణాలు బలి...

ప్రజల రక్షణ, ప్రాణాలు కాపాడే ఎక్సైంజ్ శాఖ అధికారులే ప్రజల బలి కోరుతున్నారు. కోట్ల వ్యాపారం చేస్తున్న సిండికేట్ లకు దందా చేస్తున్న యాజమాన్యాన్ని సలాం కొడుతూ, వారికి ఉడిగం చేస్తున్న అధికారులపై జిల్లా కలెక్టర్ వారిపై దృష్టి సారించి, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఏజన్సీ గ్రామాల ప్రజలు కోరుతున్నారు

# ప్రజా దర్బార్ వేదికగా సమస్యల పరిష్కారం...!

- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి






**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**ప్రజా సమస్యల దరఖాస్తులను ప్రజా దర్బార్ కార్యక్రమంలో నేరుగా స్వీకరించి న్యాయబద్ధమైన వాటిని పరిష్కరిస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మంగళవారం ఖమ్మం రూరల్ మండలం మంగళగూడెం గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి.శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అధికారులను ప్రజల వద్దకు పంపి దరఖాస్తులు స్వీకరించామని, ప్రభుత్వం ఏర్పడి 2 సంవత్సరాలు గడిచిన నేపథ్యంలో ప్రతి మండలాన్ని మూడు క్లస్టర్లుగా విభజించి, ప్రతి క్లస్టర్ లో 10 నుంచి 12 గ్రామాలు ఉండేలా చూసుకుని ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నా మని తెలిపారు.గ్రామ సమస్యలు, ప్రజల వ్యక్తిగత సమస్యలు కూడా ప్రజా దర్బార్ కార్యక్రమంలో పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. 7 క్లస్టర్ పరిధిలో ఇప్పటి వరకు ప్రజల నుంచి పదివేల దరఖాస్తులు వచ్చాయని అన్నారు.7 క్లస్టర్ పరిధిలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో 4500 నుంచి 5 వేల వరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం దరఖాస్తులు వచ్చాయని, 2 వేల దరఖాస్తులు భూ సమస్యలపై వచ్చాయని పేర్కొన్నారు. ధరణి పేరిట అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని, వీటిని మనం భూ భారతి ద్వారా పరిష్కరించామని, పెండింగ్ ఉన్న సాధా బైనామా దరఖాస్తులు అర్హత ప్రకారం పరిష్కరించడం జరుగుతుందని అన్నారు.

8వ క్లస్టర్ పరిధిలో 9 గ్రామాలకు చెందిన ప్రజలను నేడు పిలవడం జరిగిందని ప్రతి ఒక్కరి నుంచి తానే స్వయంగా దరఖాస్తు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రతి దరఖాస్తు రికార్డ్ చేస్తామని అన్నారు. రాబోయే 35 రోజులలో సాదా బైనమా పెండింగ్ దరఖాస్తులు పరిష్కరిస్తామని అన్నారు. సాదా బైనామాలో కొంత మంది ప్రభుత్వ భూములకు కూడా రిజిస్ట్రేషన్ చేయమని దరఖాస్తులు పెట్టారని, అటువంటివి ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించబడవని అన్నారు.గ్రామాలలో ఇండ్లపై నుంచి వెళ్లే 11 కెవి, 33 కేవి విద్యుత్తు లైన్స్ మార్చడం జరిగిందని, ఇంకా ఎక్కడైనా ఇండ్లపై నుంచి ప్రమాదకరంగా విద్యుత్తు లైన్లు వెళితే వాటిని మార్చేందుకు చర్యలు తీసుకుంటామని, అవసరమైన నూతన విద్యుత్ కనెక్షన్లు, విద్యుత్ స్తంభాల ఏర్పాటు, సబ్ స్టేషన్ నిర్మాణానికి చర్యలు చేపట్టామని అన్నారు.అర్హులైన నిరుపేదలందరికీ నూతన రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు అందేలా చూస్తామని అన్నారు. పేదలు అందించిన ప్రతి న్యాయబద్ధమైన దరఖాస్తుకు మూడు నెలల్లోగా పరిష్కారం చూపుతామని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదలకు అండగా ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని అన్నారు. పేదలు, మహిళలు, నిరుద్యోగ యువత పక్షాన ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. పదేళ్ల పాలనలో పేదల సంక్షేమం కోసం ఖర్చు చేయాల్సిన సొమ్ము అప్పటి ప్రభుత్వం దోపిడి చేసిందని మంత్రి విమర్శించారు.

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నేడు 8వ క్లస్టర్ లో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించు కుంటున్నామని అన్నారు. 7 విడతల్లో దాదాపు పది వేల దరఖాస్తులు ప్రజల నుంచి వచ్చాయని, వీటిలో అర్హత ఉన్న దరఖాస్తులు పరిశీలించి సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, తహసిల్దార్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పరిధిలోని పలు వార్డులను సందర్శించిన

- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్





**జమ్మికుంట మే 5 (ప్రజావాణి):**జమ్మికుంట పట్టణ పరిధిలో 30వార్డులకు సంబంధించిన శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్నవారిలో కొన్ని మార్పులు చేస్తూ అన్ని వార్డులకు గాను జవాన్లు సవరిస్తూ టీం వర్క్ చేస్తూ శానిటేషన్ విభాగంలో చేస్తున్నటువంటి టీమ్ వర్క్ పనులను 5,8,23 వార్డులను సందర్శించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణం ప్రజలకు అన్ని విధాలుగా మా పాలకవర్గం అందుబాటులో ఉంటామని ప్రజలు తమ తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని ప్రజలు కూడా సహకరించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ కౌన్సిలర్స్ యట్ల సునీత అశోక్ కోలుగురి సురేష్ చింతల శ్రీనివాస్ శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# సిరిసిల్లకు మెరుగైన బస్సు సౌకర్యాల కోసం చైర్‌పర్సన్ విజ్ఞప్తి

- హైదరాబాద్, జేబీఎస్, సోలాపూర్, భీమండి మార్గాల్లో కొత్త సర్వీసులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి.
- సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి

**రాజన్న సిరిసిల్ల /ప్రజావాణి :**సిరిసిల్ల బస్ డిపో నుండి హైదరాబాద్, సికింద్రాబాద్ జేబీఎస్,సోలాపూర్,భీమండి,ప్రముఖ పుణ్యక్షేత్రాలకు బస్సు సౌకర్యాలను ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్ కు టీజీఎస్ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి కి మున్సిపల్ చైర్మన్ జిందం కళ చక్రపాణి లేఖలు పంపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...., సిరిసిల్ల నుండి ప్రతిరోజూ విద్య, ఉపాధి, వ్యాపారం, ఆరోగ్య అవసరాల కోసం అనేక మంది హైదరాబాద్‌కు ప్రయాణాలు చేస్తారని తెలిపారు. ప్రస్తుతం సికింద్రాబాద్ జేబీఎస్ లేదా హైదరాబాద్‌కు వెళ్లే బస్సులు వేములవాడ నుండి రావడం వల్ల సిరిసిల్ల ప్రయాణికులకు సీట్లు దొరకక ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. కొందరు వేములవాడకు వెళ్లి అక్కడి నుండి ప్రయాణాలు చేయాల్సిన పరిస్థితి నెలకొంటోందని పేర్కొన్నారు. ఇక సిరిసిల్లకు రావాలనుకునే బంధువులు కూడా సరైన రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సౌకర్యార్థం సిరిసిల్ల నుండి హైదరాబాద్‌కు ఉదయం 4 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రతి గంటకు ఒక బస్సు నడపాలని కోరారు. అలాగే ఇటీవల ప్రారంభించిన అశ్వరావుపేట బస్ సర్వీసును వేములవాడ, అన్నవరం, సింహాచలం మార్గంగా విశాఖపట్నం వరకు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. అదనంగా, సిరిసిల్లలో అధిక సంఖ్యలో ఉన్న పద్మశాలి వర్గానికి చెందిన ప్రజలు వ్యాపార, బంధుత్వ అవసరాల దృష్ట్యా సోలాపూర్, భీమండి ప్రాంతాలకు తరచూ ప్రయాణిస్తారని, కాబట్టి ఆ మార్గాల్లో ప్రత్యేక బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. ఈ మేరకు మున్సిపల్ పాలకవర్గ సభ్యుల తరఫున సంబంధిత అధికారులకు లేఖలు పంపినట్లు తెలిపారు.



# లిఫ్ట్ ఇచ్చి చైన్ స్నాచింగ్ చేసిన వ్యక్తి రిమాండ్ కు తరలింపు

**రాయపోల్. మే 05 ( ప్రజావాణి:**ఆటో కోసం వేసి చూడగాఒక గుర్తు తెలియని వ్యక్తి తాను గొడుగుపల్లి గ్రామానికి వెళ్తున్నాను అని మాయ మాటలు చెప్పి ఒక మహిళను తన మోటార్ సైకిల్ పైన దౌల్తాబాద్ లో ఎక్కించుకొని దీపం పల్లె గ్రామ శివారులోని కలవర్ట్ వద్ద వెళ్లగానే బండి లో పెట్రోల్ అయిపోయింది అని చెప్పి బండి ఆపేసి ఆమెకు మాయమాటలు చెప్పి ఆమె మెడలో ఉన్న 3 తులాల బంగారు తాడు, 2 గ్రాముల బంగారు చెవి కమ్మలు, 20 తులాల వెండి కాళ్ల పట్టీలు లాక్కొని పారిపోవడం జరిగింది. ఏప్రిల్ 26 నాడు అందజ 8 గంటల సమయంలో సంఘటన జరిగింది. బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసు వారి విజ్ఞప్తి ఏమనగా ఎవరైనా వ్యక్తులు బండి మీద లిఫ్ట్ ఇస్తామని మాయ మాటలు చెప్తే వారి మాటలు నమ్మకుండా ఇలాంటి వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని ప్రజలను హెచ్చరించనైనది. ఇట్టి నేరానికి పాల్పడిన వ్యక్తి రామరం గ్రామం రాయ పోల్ మండలం కు చెందిన ఎరుకలి శ్రీను తండ్రి యెల్లయ్య, వయస్సు( 30) సంవత్సరాలును ఈరోజు పట్టుకొని రిమాండ్ కు తరలించనైనది. నిందితుని వద్దనుండి 3 తులాల బంగారు తాడు, 2 గ్రాముల బంగారు చెవి కమ్మలు, 20 వెండి కాళ్ల పట్టీలు రికవరీ చేయనైనది.





# సబ్‌డివిజన్ పరిధిలో విద్యుత్ భద్రతా అవగాహన సమావేశం

- విద్యుత్ భద్రతా వారోత్సవాలు
- సబ్ ఇంజనీర్స్, ఏ ఈ ఏ డిఈ జమ్మికుంట రాజేందర్ డివిజనల్ ఇంజనీర్ శ్రీ ఎస్. లక్ష్మారెడ్డి

**జమ్మికుంట మే 5 (ప్రజావాణి):**జమ్మికుంట సబ్‌డివిజన్ పరిధిలో విద్యుత్ భద్రతా అవగాహన సమావేశం నిర్వహణ విద్యుత్ భద్రతా వారోత్సవాలు సందర్భంగా జమ్మికుంట సబ్‌డివిజన్ పరిధిలో ఓ అండ్ ఎం సిబ్బంది వినియోగదారులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సమావేశం, జమ్మికుంట లో నిర్వహించబడిందిఈ సమావేశంలో విద్యుత్ ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు భద్రతా నియమాలు, సరైన విధానాల గురించి విస్తృతంగా వివరించారు ముఖ్యంగా లైన్ క్లియరెన్స్ ఎల్ సి పర్మిట్ టు వర్క్ పి టి డబ్ల్యూ వ్యక్తిగత రక్షణ పరికరాల పి పి ఈ వినియోగం, సరైన ఎర్తింగ్, ఫీడర్ ఐసోలేషన్ వంటి అంశాలపై ఓ అండ్ ఎం సిబ్బందికి సూచనలు ఇవ్వబడ్డాయిఅలాగే వినియోగదారులకు ఇంటి వైరింగ్ సురక్షితంగా ఉండేలా చూసుకోవడం, తడి చేతులతో విద్యుత్ పరికరాలను తాకకపోవడం, కిందకు వాలిన తీగలకు దగ్గరగా వెళ్లకపోవడం వంటి భద్రతా సూచనలు తెలియజేశారుఈ కార్యక్రమంలో ఓ అండ్ ఎం వినియోగదారులు సబ్ ఇంజనీర్స్, ఏ ఈ ఏ డిఈ జమ్మికుంట రాజేందర్ డివిజనల్ ఇంజనీర్ శ్రీ ఎస్. లక్ష్మారెడ్డి పాల్గొన్నారు




# పిల్లలు కలగడం లేదని వేధింపులు

- వివాహిత ఆత్మహత్యాయత్నం
- సూసైడ్ నోట్‌లో నలుగురి పేర్లు.. పరిస్థితి విషమం

**చెన్నారావుపేట మే 5 (ప్రజావాణి) :**కుటుంబ కలహాలు, సంతానం కలగలేదనే నెపంతో అత్తగారి వేధింపులు తాళలేక ఓ వివాహిత పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఈ విషాదకర సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. వేధింపులే కారణం..గురిజాల గ్రామానికి చెందిన గూల్లపెల్లి కావ్యకు గతంలో వివాహమై మనస్పర్థల కారణంగా మొదటి భర్తతో విడాకులయ్యాయి. ఇదే క్రమంలో దీక్షకుంట్ల గ్రామానికి చెందిన అందే విజయ్‌కు కూడా తన భార్యతో విడాకులు కావడంతో, బంధువుల సమక్షంలో 2024లో వీరిద్దరికీ రెండో వివాహం జరిపించారు. అయితే, పెళ్లైన కొంతకాలానికే కావ్యకు పిల్లలు కలగడం లేదనే కారణంతో భర్త విజయ్, అత్త చంద్రకళ, మామ నరసింహారాములు వేధించడం మొదలుపెట్టారు.

పంచాయతీ చేసినా మారని మనస్తత్వం

ఇటీవల ఈ వివాదంపై పెద్దల సమక్షంలో పంచాయతీ నిర్వహించగా.. పిల్లలు పుట్టడం లేదని, కావ్యను కాపురానికి రావద్దని భర్త విజయ్ తెగేసి చెప్పాడనీ కావ్య తల్లి పేర్కొంది. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన కావ్య, ఈ నెల 3వ తేదీ మధ్యాహ్నం గడ్డి మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించింది.

సూసైడ్ నోట్ లభ్యం

ఆత్మహత్యాయత్నానికి ముందు కావ్య ఒక లేఖ రాసింది. అందులో తన ఆత్మహత్యకు భర్త విజయ్, అత్త చంద్రకళ, మామ నరసింహారావులతో పాటు, తనకు పిల్లలు పుట్టారని ప్రచారం చేసి సంబంధం కుదిర్చిన సిద్ద సునీత కారణమని పేర్కొంది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. బాధితురాలి తల్లి రజిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై రాజేష్ రెడ్డి కేసు నమోదు చేశారు. సూసైడ్ నోట్ ఆధారంగా భర్త, అత్తా మామ మరియు సునీతపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# రాత్రిపూట తరచూ చెమటలు పడుతున్నాయా.. అయితే జాగ్రత్తగా ఉండాల్సిందే..

రాత్రిపూట చెమటలు పట్టడం సాధారణంగా వేడి వాతావరణం లేదా దుప్పట్లు ఎక్కువగా కప్పుకోవడం వల్ల జరిగేదిగా భావిస్తారు. కానీ గది చల్లగా ఉన్నప్పటికీ నిద్రలో పూర్తిగా చెమటలు పట్టి మేల్కొనడం ఒక అనారోగ్య సంకేతంగా పరిగణించాలి. ఈ పరిస్థితిని నైట్ స్వెట్స్ అంటారు. ఇది నిద్రను భంగం చేసి మరుసటి రోజు అలసటను కలిగించడమే కాకుండా, శరీరంలో ఏదో లోపం జరుగుతోందని సూచిస్తుంది. సాధారణ కారణాలైన మసాలా ఆహారం, గట్టి దుప్పట్లు వంటి వాటి వల్ల కూడా కొన్నిసార్లు చెమటలు పడతాయి. అయితే ఇది తరచూ కొనసాగితే మాత్రం దీని వెనుక ఇన్ఫెక్షన్లు, హార్మోన్ల మార్పులు లేదా ఒత్తిడి వంటి కారణాలు ఉండే అవకాశముంది. ఈ లక్షణాన్ని అర్థం చేసుకోవడం ద్వారా సమయానికి చికిత్స తీసుకోవచ్చు. ఇన్‌ఫెక్షన్లు, హార్మోన్ల సమస్యలు..ఇన్ఫెక్షన్లు రాత్రిపూట చెమటలకు ప్రధాన కారణాలలో ఒకటి. శరీరం బ్యాక్టీరియా లేదా వైరస్‌లను ఎదుర్కొనే సమయంలో ఉష్ణోగ్రత పెంచుతుంది. ముఖ్యంగా ట్యూబర్క్యులోసిస్ (టీబీ) ఉన్నవారిలో రాత్రి చెమటలు, దగ్గు, జ్వరం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అదేవిధంగా హెచ్ఐవీ, హృదయ వాల్వ్ ఇన్ఫెక్షన్, ఎముకల ఇన్ఫెక్షన్, ఫంగల్ ఇన్ఫెక్షన్లు కూడా ఈ సమస్యకు కారణం అవుతాయి. మహిళల్లో హార్మోన్ల మార్పులు కూడా నైట్ స్వెట్స్‌కు కారణమవుతాయి. ముఖ్యంగా మెనోపాజ్ సమయంలో ఈస్ట్రోజెన్ స్థాయిలు తగ్గడం వల్ల హాట్ ఫ్లాషెస్ ఏర్పడి రాత్రిపూట చెమటలు వస్తాయి. ఇవి కొద్ది నిమిషాల పాటు కొనసాగినా ప్రతిరోజూ రావడం వల్ల నిద్రలో అంతరాయం కలుగుతుంది. గర్భధారణ లేదా పీరియడ్స్‌కు ముందు కూడా ఇలాంటి మార్పులు కనిపిస్తాయి. కొన్ని రకాల క్యాన్సర్లు కూడా రాత్రి చెమటలకు కారణమవుతాయి. ముఖ్యంగా లింఫోమా, ల్యూకేమియా వంటి వ్యాధుల్లో చెమటలు పట్టడం, జ్వరం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కలిసి కనిపిస్తాయి. థైరాయిడ్ ఉన్నవారిలో..లింఫ్ నోడ్స్ వాపులకు గురవడం లేదా ఎక్కువ అలసట ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించడం అవసరం. హైపర్‌థైరాయిడిజం అనే థైరాయిడ్ సమస్యలో శరీరంలో మెటబాలిజం వేగంగా జరుగుతుంది. దీనివల్ల శరీర ఉష్ణోగ్రత పెరిగి రాత్రిపూట కూడా చెమటలు పడతాయి. గుండె వేగంగా కొట్టుకోవడం, బరువు తగ్గడం, ఆందోళన వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. అలాగే మానసిక ఒత్తిడి, ఆందోళన కూడా ఈ సమస్యకు కారణం అవుతాయి. స్ట్రెస్ ఎక్కువగా ఉన్నప్పుడు శరీరం ఫైట్ ఆర్ ఫ్లైట్ ప్రతిస్పందనలోకి వెళ్లి అడ్రినలిన్‌ను విడుదల చేస్తుంది. ఇది చెమటలను పెంచి రాత్రిపూట నిద్రలో కూడా ప్రభావం చూపుతుంది. దీని వల్ల నిద్రలేమి సమస్య మరింత పెరుగుతుంది.



డయాబెటిస్ ఉంటే..డయాబెటిస్ ఉన్నవారిలో రాత్రిపూట రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గిపోవడం (హైపోగ్లైసీమియా) వల్ల చెమటలు పడతాయి. దీంతో పాటు వణుకు, తలనొప్పి, గందరగోళం వంటి లక్షణాలు కనిపిస్తాయి. నిద్రకు ముందు తేలికపాటి ఆహారం తీసుకోవడం ద్వారా ఈ సమస్యను కొంతవరకు నియంత్రించవచ్చు. అలాగే జీఈఆర్డీ (+జు=ఙ) లేదా స్లీప్ అప్నియా వంటి సమస్యలు కూడా రాత్రిపూట చెమటలకు కారణమవుతాయి. ఆమ్లం గొంతులోకి రావడం లేదా శ్వాస ఆగిపోవడం వల్ల శరీరం ఒత్తిడికి లోనై చెమటలు వస్తాయి. ఇవి గురక, నిద్రలో అంతరాయం వంటి లక్షణాలతో కనిపిస్తాయి. రాత్రిపూట చెమటలు అప్పుడప్పుడు రావడం సాధారణమే అయినా, ఇది నిరంతరం కొనసాగితే నిర్లక్ష్యం చేయకూడదు. సరైన కారణాన్ని గుర్తించి అవసరమైతే వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా సమస్యను ముందుగానే గుర్తించి చికిత్స పొందడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

# అందోల్--జోగిపేట అభివృద్ధి పనులకు 15 కోట్ల భారీ నిధులు విడుదల చేసిన మంత్రి దామోదర్ రాజనరసింహ



**మన సమగ్ర ప్రజావాణి మే 05 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** ప్రజల అవసరాలను సమీపంగా తెలుసుకుని, మౌలిక వసతుల మెరుగుదలకు నిరంతరం కృషి చేస్తున్న మంత్రి దామోదర్ రాజనరసింహ అందోల్--జోగిపేట మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సాధించారు. పట్టణంలో పారిశుధ్యం, రహదారులు, పార్కులు, కమ్యూనిటీ హాల్స్ అభివృద్ధి వంటి అంశాలలో సమగ్ర ప్రణాళికతో ముందుకు తీసుకెళ్తున్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా, దీర్ఘకాలిక ప్రయోజనాలు కలిగే ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చి ఈ నిధులను సాధించారు. బహదూర్ ఖాన్ మల్టీపర్పస్ హాల్ నిర్మాణం -- 3.00 కోట్లు మహిళా శక్తి భవనం నిర్మాణం 1.50 కోట్లుమదీనా కమ్యూనిటీ హాల్ అభివృద్ధి ఓ మరమ్మత్తులు 0.49 కోట్లు బాబా నగర్ కమ్యూనిటీ హాల్ అభివృద్ధి ఓ మరమ్మత్తులు 0.49 కోట్లు వివేకానంద పార్క్ సుందరీకరణ 2.00 కోట్లు అందోల్ చెరువు కాలుష్య నివారణకు యూజీడీ పైప్‌లైన్ (గోప్ని నుండి ఫైర్ స్టేషన్ వరకు) 2.00 కోట్లు 2 BHK కుమ్మరి గూడెం నుండి సాయిబన్నేట్ రోడ్ వరకు యూజీడీ పైప్‌లైన్ -- 1.52 కోట్లు స్వాగత ఆర్చ్‌ల ఏర్పాటు 2.00 కోట్లు పొసానిపేట్ పి డబ్ల్యూ డి రోడ్ నుండి ఆర్ ఆర్ డిస్టిలేషన్ కంపెనీ వరకు జజ రోడ్ -- 2.00 కోట్లు మొత్తం -- 15.00 కోట్లు మంజూరు చేయడం జరిగింది.

# శ్రీశైలం దేవస్థానంలోని పల్లకీ ఉత్సవం



**నంద్యాల జిల్లా శ్రీశైలం మే 5 (ప్రజావాణి ):**లోకకల్యాణంకోసం మూలా నక్షత్రాన్ని పురస్కరించుకుని దేవస్థానం ఈ రోజు (05.05.2026) రాత్రి శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించింది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా (సర్కారి సేవగా) జరిపించబడుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవాసంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడింది

# శాయంపేట మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు

- హనుమకొండలో జరగబోయే సభకు తరలిరండి

**ప్రజావాణి శాయంపేట :**రైతులకు మద్దతుగా కదం తొక్కుదాం సీఎస్ఆర్ గార్డెన్ సర్కిల్, హంటర్ రోడ్, హనుమకొండ లో జరగబోయే డిక్లరేషన్ల పేరిట తెలంగాణ రైతాంగాన్ని మోసం చేసిన రేవంత్ సర్కార్‌పై బీఆర్ఎస్ సమరశంఖం మోగియనుంది అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురవుతున్న రైతులకు అండగా.. వరంగల్ వేదికగా పోరాడుదాం మే 6న వరంగల్‌లో రైతు సదస్సు రైతు డిక్లరేషన్ పేరిట అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, రెండున్నర సంవత్సరాలు దాటినా ఇప్పటికీ ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా అన్నదాతలను మోసం చేస్తోంది. వరంగల్లోని రైతు సదస్సుకు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్లు, ఉప సర్పంచ్ లు, వార్డ్ సభ్యులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్ లు బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, గ్రామశాఖ మాజీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు, ఉపాధ్యక్షులు, సోషల్ మీడియా నాయకులు,యూత్ నాయకులు,పార్టీ కార్యకర్తలు, రైతులు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని మాజీ మండల. బిఆర్ఎస్ అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు

# వ్యాయామం చేశాక కండరాల నొప్పులు వస్తున్నాయా.. అయితే ఇలా చేయండి..

వర్కౌట్ చేసిన తర్వాత చాలా మందికి కండరాల నొప్పులు వస్తూ ఉంటాయి. మంచి వ్యాయామం చేసిన ఆనందం ఉన్నప్పటికీ, మరుసటి రోజు కూర్చోవడం, నిలబడడం కూడా కష్టంగా అనిపించే స్థితి వస్తుంది. దీనినే వైద్యపరంగా డిలేయ్డ్ ఆన్‌సెట్ మజిల్ సోరెనెస్ (ఙూమీా) అని అంటారు. అయితే ఇది శరీరం బలహీనమవుతోందనే సంకేతం కాదని అసలు విషయం ఏమిటంటే కండరాలు పునర్నిర్మాణం అవుతూ మరింత బలంగా మారుతున్న ప్రక్రియలో భాగమని నిపుణులు తెలియజేస్తున్నారు. అయితే ఈ నొప్పిని తగ్గించుకోవడానికి సరైన ఆహారం కీలక పాత్ర పోషిస్తుందని వారు చెబుతున్నారు. వ్యాయామం చేసే సమయంలో కండరాల ఫైబర్లలో చిన్నచిన్న చీలికలు ఏర్పడతాయి. ఆ తర్వాత శరీరం వాటిని సరిచేసి కొత్త కండర కణజాలాన్ని నిర్మిస్తుంది. ఈ ప్రక్రియలో కొంత ఇన్‌ఫ్లమేషన్ (వాపు) ఏర్పడి నొప్పిని కలిగిస్తుంది. ఈ దశలో సరైన పోషకాలు అందితే నొప్పి తగ్గడమే కాకుండా త్వరగా కోలుకునే అవకాశం ఉంటుంది. ప్రోటీన్లు అవసరం..కండరాల పునరుద్ధరణకు ప్రోటీన్ అత్యంత అవసరం. ఇది కండరాలను తిరిగి నిర్మించడంలో సహాయపడుతుంది. అలాగే కార్బోహైడ్రేట్లు శరీరానికి శక్తిని తిరిగి అందిస్తాయి. ఇన్‌ఫ్లమేషన్ (వాపు)ను తగ్గించడానికి యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కలిగిన ఆహారాలు ఉపయోగపడతాయి. ద్రవాలు, ఖనిజాలు కండరాలు పట్టేయడాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. రోజువారీ జీవితంలో సులభంగా లభించే కొన్ని ఆహార పదార్థాలు కండరాల నొప్పిని తగ్గించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి. స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, రాస్ప్‌బెర్రీలు వంటి బెర్రీలు యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండి ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. టార్ట్ చెర్రీ జ్యూస్ కండరాల నొప్పిని తగ్గించి శక్తి పునరుద్ధరణకు సహాయపడుతుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. చేపల్లో..అలాగే సాల్మన్, మాకరెల్ వంటి ఫ్యాటీ చేపలలో ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉండి కండరాల నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి. పాలకూర, కేల్, మెంతికూర వంటి ఆకుకూరలు మెగ్నీషియం, యాంటీఆక్సిడెంట్లను అందించి కండరాల విశ్రాంతికి దోహదపడతాయి. వ్యాయామం తర్వాత శరీరంలో శక్తి నిల్వలు తగ్గిపోతాయి. ఈ సమయంలో చిలగడదుంపలు, క్యారెట్లు వంటి ఆహారాలు శక్తిని తిరిగి అందించడమే కాకుండా కండరాల మరమ్మత్తుకు అవసరమైన విటమిన్లను అందిస్తాయి. చియా సీడ్స్, ఫ్లాక్స్ సీడ్స్‌లో ఒమెగా-3లు, ఫైబర్, ప్లాంట్ ప్రోటీన్ సమృద్ధిగా ఉండి ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. గ్రీన్ టీ కూడా కండరాల నొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది. ఇందులో ఉన్న యాంటీ ఆక్సిడెంట్లు కండరాలు దెబ్బతినడాన్ని తగ్గించి శరీరానికి ఉపశమనం కలిగిస్తాయి.

బుధవారం, మే 06, 2026
ప్రజావాణి తెలుగు దినపత్రిక



# హైడ్రా భారీ ఆపరేషన్ - ఒకేరోజు 6 ప్రాంతాల్లో దాడులు - 6 క్రషింగ్ యూనిట్లు, 12 ఆర్ఎంసీ ప్లాంట్లు నేలమట్టం



**హైదరాబాద్:** హైదరాబాద్‌లో అక్రమ మైనింగ్‌పై హైడ్రా కొరడా ఝుళిపిస్తోంది. అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న స్టోన్ క్రషింగ్, ఆర్ఎంసీ యూనిట్లపై భారీ స్థాయిలో చర్యలు చేపట్టింది. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, మైనింగ్, రెవెన్యూ శాఖల ఫిర్యాదులతో రంగంలోకి దిగిన హైడ్రా, ఒకే రోజు 6 ప్రాంతాల్లో దాడులు నిర్వహించి 6 క్రషింగ్ యూనిట్లతో పాటు, 12 ఆర్ఎంసీ ప్లాంట్లను తొలగించింది. భవిషత్తులో ఆ ప్రాంతాల్లో స్టోన్ క్రషింగ్ చేయడానికి వీలు లేకుండా యంత్ర సామగ్రిని ధ్వంసం చేసింది. రూ.వందల కోట్లలో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుందన్న సంబంధిత శాఖల ఫిర్యాదుల మేరకు పలు ప్రాంతాల్లో దాడులు నిర్వహించి అక్రమ మైనింగ్‌కు ఫుల్‌స్టాప్ పెట్టింది. హైడ్రా మంగళవారం భారీ ఆపరేషన్ చేపట్టింది. అనుమతులు లేకుండా మైనింగ్, క్రషింగ్, ఆర్ఎంసీ యూనిట్లను నడుపుతున్న వారిపై చర్యలకు దిగింది. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, మైనింగ్ శాఖల నుంచి ఫిర్యాదు అందగానే రంగంలోకి దిగిన హైడ్రా, ఈరోజు ఉదయం ఒకేసారి 6 ప్రాంతాల్లో బుల్డోజర్లతో దాడులు చేసి అక్రమ మైనింగ్‌కు ఫుల్‌స్టాప్ పెట్టింది. 12 ఆర్ఎంసీ ప్లాంట్లను తొలగించింది. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం వట్టినాగులపల్లి, శేరిలింగంపల్లి మండలంలోని గౌలిదొడ్డి, శంషాబాద్ మండలం కొత్వాల్‌గూడ ప్రాంతాల్లో ఈ దాడులు చేసింది. ఇష్టానుసారం క్వారీలు తవ్వి, స్టోన్ క్రషింగ్‌తో దుమ్ము రేపి, పరిసరాలను నాశనం చేసే వారిపై హైడ్రా చర్యలు తీసుకుంది. విపరీతమైన దుమ్ముతో వాతావరణాన్ని కాలుష్యం చేయడాన్ని నియంత్రించింది. బండ రాళ్లను పేల్చి పరిసర ప్రాంతాల్లోని నివాసాలకు ముప్పుగా పరిణమించిన అక్రమ మైనింగ్‌కు ఫుల్‌స్టాప్ పెట్టిన హైడ్రా, 6 చోట్ల స్టోన్ క్రషింగ్ యూనిట్లను నేల కూల్చింది. భవిష్యత్తులో అక్కడ స్టోన్ క్రషింగ్ చేయడానికి వీలు లేకుండా యంత్ర సామగ్రిని తొలగించింది. గతంలో మైనింగ్, పీసీబీ శాఖల హెచ్చరికలను పట్టించుకోకుండా యథేచ్ఛగా సాగుతున్న అక్రమ మైనింగ్‌కు హైడ్రా మంగళవారం శాశ్వతంగా చెక్ పెట్టింది. అందరూ బడాబాబులే : రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం వట్టినాగుల పల్లి, శేరిలింగంపల్లి మండలంలోని గౌలిదొడ్డి, శంషాబాద్ మండలం కొత్వాల్‌గూడలో అక్రమ మైనింగ్‌కు పాల్పడిన వారంతా బడా సంస్థలకు చెందిన వారే కావడం గమనార్హం. కలెక్టర్? ఫిర్యాదుతో రంగంలోకి హైడ్రా : అక్రమ మైనింగ్ జరుగుతున్న యూనిట్లను డిస్మాంటల్ చేయమని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హైడ్రాకు విజ్ఞప్తి చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా మైనింగ్‌కు పాల్పడుతున్న యూనిట్లను తొలగించాలని కోరారు. గౌలిదొడ్డిలో గ్రేట్ ఇండియా మైనింగ్ సంస్థ, వట్టినాగులపల్లిలోని మూడు చోట్ల పరమేశ్ సింగ్ స్టోన్ క్రషర్, శ్రీ లక్ష్మీ కన్‌స్ట్రక్షన్స్, పృథ్వీ స్టోన్ క్రషర్, కొత్వాల్‌గూడలో స్టోన్ క్రషర్ సంస్థలు అక్రమ మైనింగ్‌కు పాల్పడ్డాయి. ఈ సంస్థలకు తోడు మక్తా భగత్‌సింగ్ అనే వ్యక్తి స్టోన్ క్రషింగ్‌ను పెద్దఎత్తున చేపట్టారు. రూ.వందల కోట్ల ప్రభుత్వ ఆదా యానికి గండి : ఈ సంస్థలు అక్రమ మైనింగ్, క్రషింగ్ యూనిట్లతో రూ.వందల కోట్ల ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారు. రూ.కోట్లలో కరెంట్ బిల్లులు బకాయిలు ఉండటంతో విద్యుత్ సరఫరా నిలిపివేస్తే డీజిల్‌తో యూనిట్లను నడిపిస్తున్నారు. ఈ పరిణామాలతో పాటు మైనింగ్, పీసీబీ అనుమతులు లేకుండా యూనిట్లు నడపడంతో రంగారెడ్డి కలెక్టర్ లేఖ రాయగా హైడ్రా చర్యలు చేపట్టింది. కాలుష్య కారక యూనిట్ల తొలగింపుతో పరిసర ప్రాంత ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. రంగనాథ్ వివరణ : కొత్వాల్‌గూడలో క్రషింగ్ యూనిట్ల తొలగింపుపై హైడ్రా కమిషనర్ వివరణ ఇచ్చారు. కొత్వాల్‌గూడలో తొలగించిన క్రషింగ్ యూనిట్ తిరుమల మెటల్ ఇండస్ట్రీకి చెందినదని స్పష్టం చేశారు. రాఘవ స్టోన్ క్రషర్ యూనిట్ తొలగించామని తప్పుడు ప్రచారం జరిగిందని, అక్రమ క్రషర్లు, ఆర్ఎంసీ ప్లాంట్లపై హైడ్రా ఆపరేషన్‌పై పూర్తి వివరాలు ఇస్తామని వెల్లడించారు.

# జూబ్లీహిల్స్ బాలికల ట్రాప్ కేసుపై సజ్జనార్ స్పెషల్ ఫోకస్



**హైదరాబాద్, మే5 :** జూబ్లీహిల్స్ బాలికల ట్రాప్, చీటింగ్ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసులో ఇద్దరు అన్నదమ్ములు.. 19 మంది మైనర్లను ట్రాప్ చేసినట్లుగా పోలీసులు గుర్తించారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను మీడియాకు హైదరాబాద్ పోలీసు కమిషనర్ వీసీ సజ్జనార్ వెల్లడించారు. నిందితులను విచారించామని.. ఈ విచారణలో పలు విషయాలు వెలుగులోకి వచ్చాయని తెలిపారు. జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్‌లో మూడుగంటల పాటు నిందితులను సీపీ ప్రశ్నించారు. అర్జున్ అలియాస్ చంద్ర శేఖర్ ఆజాద్, ప్రవీణ్‌లను అరెస్ట్ చేసి కస్టడీకి తీసుకున్నట్లు చెప్పారు. రిచ్ కిడ్స్‌ను అర్జున్, ఆయన సోదరుడు ప్రవీణ్ టార్గెట్ చేశారని సజ్జనార్ వెల్లడించారు. మైనర్లను ట్రాప్ చేసి ఖరీదైన కార్లలోనే లైంగిక చర్యలకు అర్జున్ పాల్పడ్డాడని తెలిపారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఎస్కార్ట్‌గా ఉంటూ మైనర్లకు వల విసిరారని చెప్పారు. అర్జున్‌ను ఇన్‌స్టాగ్రామ్‌లో 150 మంది అమ్మాయిలు ఫాలో అవుతున్నారన్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రస్తుతం అర్జున్ ప్రొఫైల్‌ను తాము లాక్ చేశామని తెలిపారు. ఇద్దరు నిందితులకు వారి తల్లి మీనాకుమారి కూడా సహకరించినట్లుగా గుర్తించామని అన్నారు. నిందితుల కుటుంబం గుంటూరుకు చెందినదిగా తమ దర్యాప్తులో తేలిందన్నారు. బాలికలు అట్రాక్ట్ అయ్యేలా ఇన్‌స్టాగ్రామ్‌లో అర్జున్ రీల్స్ చేశాడని అన్నారు. అక్కడి నుంచి బాలికలను ట్రాప్ చేసి రిచ్‌గా కారులో షికారు అంటూ హైదరాబాద్ రోడ్లపై అర్జున్ అన్నదమ్ములు తిప్పారని చెప్పారు. తమతో ఫిజికల్ రిలేషన్ పెట్టుకునేలా బాలికలపై ఒత్తిడి చేశారన్నారు. ఆ వీడియోలను కూడా నిందితులు రికార్డు చేశారని.. సమయం చూసి తాము ఓ బిజినెస్ మొదలుపెడతామని బాధితులను నమ్మించి డబ్బు అడిగేవారని తెలిపారు. అలా ఓ బాలిక ఇంట్లో తెలియకుండా రూ. 13 లక్షలను నిందితులకు ఇచ్చిందన్నారు. గత ఏడాది కూడా ఇలాగే మరో మైనర్‌ను అర్జున్ ట్రాప్ చేశారని తెలిపారు. ఈ కేసులో మూడు రోజుల పాటు జైల్లో ఉండి ఆయన బయటకు వచ్చారని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

## ఆర్ట్ ఆఫ్ లివింగ్ 'అన్ సంగ్ హీరోస్' అవార్డులు



**హైదరాబాద్ :** ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ 45వ వార్షికోత్సవాలు, విశ్వ విఖ్యాత మానవతావాది, ఆధ్యాత్మికవేత్త గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్ 70 సంవత్సరాల నిరంతర సేవ సందర్భంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ 'అన్ సంగ్ ఎవ్విరిడే హీరోస్' పేరిట ఒక కార్యక్రమానికి దేశవ్యాప్తంగా శ్రీకారం చుట్టింది. సమాజానికి స్ఫూర్తివంతమైన సేవలను నిస్వార్థంగా అందిస్తున్న వ్యక్తులను, సంస్థలను గుర్తించి సత్కరించటం, తద్వారా మరింతమందిలో సేవా స్ఫూర్తిని కలిగించటం ఈ కార్యక్రమపు ఉద్దేశం. ఈ సందర్భంగా తెలంగాణలోని 19మంది హీరోలను గుర్తించి హైదరాబాద్ కేశవ మెమోరియల్ ఆడిటోరియంలో ఆదివారం (మే 3న) ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ.. గురుదేవ్ ఆధ్వర్యంలో దిల్లీలో జరిగిన ప్రపంచ సాంస్కృతిక ఉత్సవాల నిర్వహణ సందర్భంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ కార్యకర్తలు యమునా నదిని స్వచ్ఛంగా తీర్చిదిద్దిన వైనాన్ని గుర్తుచేసుకున్నారు. ప్రపంచ వ్యాప్తంగా సంఘర్షణల నివారణకు శ్రీశ్రీ చేసిన కృషిని ప్రస్తావిస్తూ.. అయోధ్య వివాద పరిష్కారం, కరోనా సమయంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ సేవలను కొనియాడారు. తెలంగాణా వ్యాప్తంగా వివిధ రంగాలలో సేవ చేస్తూ సత్కారం అందుకున్నవారిని అభినందించారు. ఏ స్వార్థం లేకుండా సమాజానికే సేవ చేసేవారే అసలైన హీరోలని వ్యాఖ్యనించారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ సీనియర్ టీచర్ రవి మాట్లాడుతూ.. స్వప్రయోజనాలకు అతీతంగా సమాజానికి సేవచేస్తున్న వారిని ఈ విధంగా సత్కరించుకోవటం సంస్థకు, సమాజానికి గౌరవమని అన్నారు. గత 45 సంవత్సరాలుగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ వివిధ రంగాలలో చేపట్టిన కార్యక్రమాలను ప్రస్తావించారు. మనసులో స్వచ్ఛత, ఆలోచనలో స్పష్టత, చేసే పనిలో నిబద్ధత ఉన్నపుడు సేవ అవుతుందనే గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్ మాటలను సభా వేదికగా గుర్తు చేసుకున్నారు.

# హైదరాబాద్ ఎంఎంటీఎస్ సెకండ్ ఫేజ్ విస్తరణ.. మూడు కొత్త స్టేషన్లు, ఈ ప్రాంతాల్లోనే..!



**హైదరాబాద్:** పెరుగుతున్న హైదరాబాద్ నగర జనాభాకు అనుగుణంగా రవాణా వ్యవస్థను మెరుగుపరిచే క్రమంలో భాగంగా వ్యవస్థలో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న వినతులను పరిగణన లోకి తీసుకున్న దక్షిణ మధ్య రైల్వే కొత్తగా మూడు స్టేషన్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. అల్వాల్ లయోలా కాలేజీ, ఆనంద్‌బాగ్, మౌలాలీ క్వార్టర్స్ సమీపంలో ఈ స్టేషన్లను నిర్మించేందుకు అవసరమైన సాధ్యాసాధ్యాల నివేదికను రైల్వే బోర్డుకు సమర్పించింది. ఘట్‌కేసర్ నుంచి సనత్‌నగర్ మధ్య ఎంఎం టీఎస్ రెండో దశ రైళ్ల రాకపోకలు ప్రారంభమైన నేపథ్యంలో.. ఈ మార్గంలో కొత్త స్టేషన్ల అవసరం పెరిగింది. వాస్తవానికి పదేళ్ల క్రితమే ఈ సెక్షన్‌లో ఆరు స్టేషన్ల నిర్మాణం చేపట్టాలని ప్రణాళికలు రూపొందించారు. అల్వాల్ లయోలా కాలేజీ వద్ద స్టేషన్ ఏర్పాటు చేయాలని స్థానికులు, విద్యార్థుల నుంచి పెద్ద ఎత్తున డిమాండ్లు వచ్చాయి. దీనిపై స్పందించిన డివిజనల్ రైల్వే మేనేజర్ బృందం ఇటీవల సంబంధిత లెవల్ క్రాసింగ్‌ను సందర్శించి, స్టేషన్ నిర్మాణానికి ఉన్న సాంకేతిక అవకాశాలను పరిశీలించి నివేదికను ప్రధాన కార్యాలయానికి పంపారు. రైల్వే నిబంధనల ప్రకారం సబర్బన్ ప్రాంతాల్లో ప్రతి రెండు కిలోమీటర్లకు ఒక స్టేషన్ ఉండాలి. అయితే చర్లపల్లి నుంచి నేరేడ్‌మెట్ వరకు ప్రస్తుతం ఒక్క స్టేషన్ కూడా లేదు. దీనివల్ల మల్కాజిగిరి చుట్టుపక్కల నివసించే వేలాది మంది ప్రయాణికులు చర్లపల్లి లేదా నిజామాబాద్ మార్గంలో వెళ్లే రైళ్లను ఎక్కాలంటే చాలా దూరం ప్రయాణించాల్సి వస్తోంది. ఆనంద్‌బాగ్‌లో కొత్త స్టేషన్ నిర్మిస్తే మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని కాలనీవాసులకు ఎంఎంటీఎస్ సేవలు అందుబాటులోకి వస్తాయి. మౌలాలీలోని రైల్వే క్వార్టర్స్ పరిసరాల్లో దాదాపు 2 వేలకు పైగా గృహాలు ఉన్నాయి. రైల్వే ఉద్యోగుల కుటుంబాలతో పాటు చుట్టుపక్కల ప్రైవేట్ కాలనీల ప్రజలకు ఈ ప్రాంతంలో స్టేషన్ లేకపోవడం పెద్ద లోటుగా మారింది. ఇక్కడ కొత్త స్టేషన్ నిర్మిస్తే వేలాది మందికి నేరుగా నగరంలోని ఇతర ప్రాంతాలకు వెళ్లే అవకాశం దక్కుతుంది. కాగా, తెలంగాణ ప్రభుత్వం ఎంఎంటీఎస్ రెండో దశ పనుల కోసం తన వంతు నిధులను విడుదల చేస్తూ ప్రాజెక్టును వేగవంతం చేస్తోంది. ముఖ్యంగా ఐటీ కారిడార్, శివారు ప్రాంతాల మధ్య అనుసంధానత పెంచడం ద్వారా రోడ్లపై ట్రాఫిక్ రద్దీని తగ్గించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మూడు కొత్త స్టేషన్లు పూర్తయితే సామాన్య, మధ్యతరగతి ప్రజలకు అత్యంత చౌకైన, వేగవంతమైన మార్గం అందుబాటులోకి వస్తుంది. రైల్వే బోర్డు నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిన వెంటనే టెండర్ల ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

# రాష్ట్రంలో ఆ 51 కులాల పేర్ల మార్పు - బీసీ కమిషన్ సిఫార్సులకు ఆమోద ముద్ర



తెలంగాణ ప్రభుత్వం బీసీ కమిషన్ సిఫార్సుల వల్ల 51 కులాలను 'జాతులు, సంచార, అర్ధ సంచార కులాలు'గా గుర్తించేందుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. బీసీఏలో 49, బీసీఈలో 2 కులాలకు డీఎన్?టీ జారీ చేసేందుకు అంగీకరించింది. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సీడ్ పథకానికి అవసరమైన అర్హులను ఎంపిక చేసుకోవడానికి డీఎన్?డీగా నోటిఫై చేసి ధ్రువపత్రాలు జారీ చేయాలని డీఎన్?టీ బోర్డు ఇప్పటికే సూచించింది. దీనిపై 51 కులాలను సంచార జాతులుగా గుర్తిస్తూ బీసీ కమిషన్ సమగ్ర అధ్యయనం చేసి ప్రభుత్వానికి సిఫార్సులు చేసింది. దీనిని ఆర్డీవోల ఆధ్వర్యంలో జారీ చేయాలని సూచించింది. బీసీ కమిషన్ రాష్ట్రవ్యాప్తంగా బహిరంగ విచారణలు, కుల సంఘాలతో సమావేశాలు నిర్వహించి విస్తృతంగా చర్చించింది. జనవరి 2025లో 8 కులాల పేర్ల మార్పు, పర్యాయపదాలు చేర్చడంపై నోటిఫికేషన్ జారీ చేసి అభ్యంతరాలు కోరింది. వచ్చిన సూచనలు, అభ్యంతరాల ఆధారంగా తుది సిఫార్సులు సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించింది. పిలవడానికి ఇబ్బందికరంగా ఉన్న కులాల పేర్లు మార్పు : కొన్ని కులాల పేర్లను మార్చాలంటూ కుల సంఘాలు చేస్తున్న విజ్ఞప్తిపై బీసీ కమిషన్ స్పందించింది. ఈ విషయంపై క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహించింది. చివరకు చేసిన సిఫార్సులను మంత్రి మండలి ఆమోదించింది. రాష్ట్రంలో కొన్ని కులాల పేర్లు పిలవడానికి చాలా ఇబ్బందికరంగా ఉన్నాయి. ఆయా కులాలను పిలిచినప్పుడు వారిని తిట్టినట్టుగా ఉంది. దీంతో ఆ కులస్థుల ఆత్మగౌరవాన్ని కాపాడేలా ప్రభుత్వం వాటి పేర్లను మార్చాలని నిర్ణయం తీసుకుంది. దీనివల్ల కొన్ని కులాల పేర్లను తొలగించి, నూతన పేర్లను పెట్టారు. తరాలపై ప్రతికూల ప్రభావం : ఏళ్లుగా కొన్ని కులాల పేర్లు సామాజికంగా చులకనగా, తిట్లుగా మారాయి. ఇది విద్య, ఉపాధి, వివాహాలు, సామాజిక గౌరవం వంటి అన్ని రంగాల్లో ప్రభావం చూపుతోందని సంఘాలు ఫిర్యాదు చేశాయి. పేర్లు మార్చడం ద్వారా ఆయా సమాజాలకు కొత్త గుర్తింపు, గౌరవం లభించి తర్వాతి తరాలపై ప్రతికూల ప్రభావం తగ్గుతుందని కమిషన్ అభిప్రాయపడింది. దీంతో కులాల పేర్లను మార్చడానికి సిద్ధమైంది. కులాల పేర్లలో మార్పులు : కులం పేరుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఆ పేరును తొలగించారు. దొమ్మర కులం పేరును తొలగించి గడవంశీయగా (గ్రూప్-ఏగా నంబరు 7) మార్చింది. పిచ్చకుంట్ల పదాన్ని తీసివేసి వంశరాజ్‌గా (బీసీఏ, నంబరు 18) పేర్కొంది. బీసీడీలోని నంబరు 29 కింద శుద్రకులం పేరును తొలగించారు. ఆ కులం స్థానంలో తమ్మాలి మార్చారు. బుడుబుక్కల కులానికి బీసీఏలో నంబర్? 4గా ఉంది. దీనికి శివక్షత్రియ పేరును పర్యాయపదంగా చేర్చారు.

# కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేసే దమ్ము రేవంత్‌కు లేదా





**కరీంనగర్, మే 5:** సీఎం రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేసే దమ్ము రేవంత్ రెడ్డికి లేదా అని ప్రశ్నించారు. మంగళ వారం మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం అవినీతిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. విద్యుత్ కొనుగోళ్ల అవినీతిపై రేవంత్ మళ్లీ వెనకడుగు వేస్తున్నారని విమర్శించారు. 'కేసీఆర్‌తో బేరం కుదరలేదా. ఢిల్లీకి మూటలు సరిగా ముట్టడం లేదా. అన్ని కేసులను సీబీఐకి ఎందుకు అప్పగిస్తారు' అంటూ మండిపడ్డారు. రైతులు ఏడుస్తున్నారని.. వారి విషయంలో ప్రభుత్వానికి మానవత్వం లేదని కేంద్ర మంత్రి విరుచుకుపడ్డారు. ఎంతమంది చనిపోతే రేవంత్ రెడ్డి కళ్లు చల్లబడతాయంటూ వ్యాఖ్యానించారు. కొనుగోళ్లు వెంటనే జరపాలని.. కోత పెడితే ఊరుకోమని హెచ్చరించారు. ప్రధాని మోదీ వస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవన్నారు. మోదీని చూసి రేవంత్ రెడ్డి భయపడుతున్నారంటూ బండి సంజయ్ వ్యాఖ్యానించారు.

# మమ్మల్ని కేసీఆర్ పంపించిండు.. రైతులకు కేటీఆర్ భరోసా.

**వరంగల్ జిల్లా :** వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ నేతలతో కలిసి వరంగల్ జిల్లా గీసుగొండ మండలం ఊకల్ సొసైటీలోని మక్కల కొనుగోలు కేంద్రాన్నిసందర్శించారు. కొనుగోలు కేంద్రంలో ఉన్న మహిళా రైతులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా రైతులు తాము ఎదుర్కొంటున్న సమస్యలు, తమ బాధలను కేటీఆర్‌కు చెప్పుకున్నారు. ప్రభుత్వం దిగొచ్చే దాకా పోరాటం కొనసాగిస్తామని ఈ సందర్భంగా కేటీఆర్ వారికి భరోసా ఇచ్చారు. 'మొదట కొనిపించాలే.. ఇక్కడి నుంచి మొత్తం ఎత్తిపించాలి అంతే కదా. అప్పుడు యూరియా బస్తాల కోసం ఏడ్చినం.. ఇప్పుడు మక్కజొన్న కోసం గోస పడుతున్నం సార్ అని రైతులు గోడు వెళ్లబోసుకున్నరు. చిన్న చిన్న పిల్లలను పట్టుకుని లైన్‌లో చెప్పులు పెట్టుకొని యూరియా బస్తాల కోసం చచ్చిపోయినం. వర్షం పడితే మక్కజొన్నల పరిస్థితి ఏందని అడిగితే.. పండనప్పుడు ఏడ్చుడే.. పండినప్పుడు ఏడ్చుడే అని' తమ బాధ చెప్పుకున్నారు.

# ఖమ్మంలో అత్యాధునిక క్రికెట్ స్టేడియం - రూ.100 కోట్లతో నిర్మాణం!



**ఖమ్మం:** అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులను తయారు చేయటమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా స్పోర్ట్స్ పాలసీని అమలు చేస్తోంది. క్రీడలకు పెద్ద పీట వేస్తూ.. వారికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై ఫోకస్ పెట్టారు. అందులో భాగంగా.. ఖమ్మం జిల్లాలో అంతర్జాతీయ హంగులతో కూడిన భారీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి వేగంగా అడుగులు పడుతున్నాయి. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ ప్రాజెక్టుపై ప్రత్యేక శ్రద్ధ వహించి పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులతో రూ.92.76 కోట్ల వ్యయంతో కూడిన సమగ్ర నివేదికను రూపొందించారు. ఖమ్మం శివార్లలోని రఘునాథపాలెం పరిధిలో నాగ్‌పూర్-అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవేను ఆనుకుని ఉన్న 21.20 ఎకరాల స్థలాన్ని ఈ స్పోర్ట్స్ హబ్ కోసం గుర్తించారు. ఈ కాంప్లెక్స్‌లో ప్రధాన ఆకర్షణగా రూ.15 కోట్లతో ఫ్లడ్‌లైట్లతో కూడిన క్రికెట్ స్టేడియంను నిర్మించనున్నారు. దీనివల్ల రాత్రివేళల్లోనూ డే-నైట్ మ్యాచ్‌లు నిర్వహించుకునే వీలు కలుగుతుంది. అంతేకాకుండా క్రీడాకారుల సౌకర్యార్థం అత్యాధునిక హాస్టల్ భవనం, జిమ్, గెస్ట్ హౌస్‌లను కూడా ప్రతిపాదించారు. కేవలం క్రికెట్‌కే పరిమితం కాకుండా, ఒలింపిక్ క్రీడలను ప్రోత్సహించేలా షూటింగ్ హాల్, ఆర్చరీ షెడ్, బాస్కెట్‌బాల్, వూషూ, బాక్సింగ్ హాల్స్ ఏర్పాటు చేయనున్నారు. బహుళ ప్రయోజన ఇండోర్ హాల్‌లో కబడ్డీ, ఖోఖో పోటీలు నిర్వహించవచ్చు. స్విమ్మింగ్ పూల్, ఫుట్‌బాల్ గ్రౌండ్, ఇండోర్, ఔట్‌డోర్ క్రికెట్ ప్రాక్టీస్ నెట్స్ ఈ కాంప్లెక్స్ ప్రత్యేకతలు. పర్యావరణ హితంగా ఉండేలా ఇక్కడ సౌర విద్యుత్ ప్లాంట్‌ను కూడా ప్రతిపాదించడం విశేషం. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు వ్యవసాయం బలోపేతం అవుతుండగా.. అదే గ్రామీణ యువతకు క్రీడల్లో రాణించే అవకాశం కల్పించడమే ఈ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లక్ష్యం.

# ఢిల్లీ మ్యాచ్‌కు ఎంఎస్ ధోనీ దూరం!

ఐపీఎల్ లో చెన్నై సూపర్ కింగ్స్ అభిమానులకు ఒక బ్యాడ్ న్యూస్. టీమ్ స్టార్ ప్లేయర్, మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ ఇంకా పూర్తిస్థాయిలో ఫిట్‌నెస్ సాధించలేదు. మంగళవారం ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరగబోయే మ్యాచ్‌కు అతను అందుబాటులో ఉండటం లేదు. ఈ విషయాన్ని సిఎస్‌కే బౌలింగ్ కన్సల్టెంట్ ఎరిక్ సైమన్స్ ప్రీ-మ్యాచ్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో అధికారికంగా వెల్లడించాడు. ధోనీ కాఫ్ ఇంజూరీ నుంచి కోలుకుంటున్నాడని, అయితే ప్రస్తుతానికి అతను టీమ్‌తో కలిసి ఢిల్లీకి ప్రయాణించలేదని సైమన్స్ క్లారిటీ ఇచ్చాడు. ధోనీ ఎప్పుడు ఆడతాడు అనే విషయంపై అడిగిన ప్రశ్నకు సైమన్స్ ఇంట్రెస్టింగ్ ఆన్సర్ ఇచ్చాడు. ధోనీ అప్‌డేట్ ఇవ్వడం తన స్థాయికి మించిన విషయమని, అతను ప్రస్తుతం తమతో లేదు కానీ క్రమంగా కోలుకుంటున్నాడని తెలిపాడు. ఎప్పుడు సిద్ధంగా ఉండాలో అతనికి బాగా తెలుసని, సిద్ధంగా ఉన్నప్పుడు ఖచ్చితంగా బరిలోకి దిగుతాడని సైమన్స్ పేర్కొన్నాడు. ధోనీ ఈ సీజన్‌లో ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. గతేడాది మే 25న గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్ తర్వాత అతను మళ్ళీ ఐపీఎల్ గ్రౌండ్ లో కనిపించలేదు. ధోనీ రాక కోసం కోట్లాది మంది ఫ్యాన్స్ వెయిట్ చేస్తున్నారు. అతను గ్రౌండ్ లోకి అడుగుపెడితే ఆ జోష్ వేరే లెవల్ లో ఉంటుంది. ఢిల్లీతో జరిగే ఈ మ్యాచ్ సిఎస్‌కే కి చాలా కీలకం కానుంది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఐదుసార్లు ఛాంపియన్ అయిన సిఎస్‌కే ఆరో స్థానంలో ఉంది. ఆడిన తొమ్మిది మ్యాచుల్లో కేవలం నాలుగు విజయాలు



మాత్రమే అందుకుంది. ప్లేఆఫ్స్ రేసులో నిలవాలంటే మిగిలిన మ్యాచుల్లో కనీసం నాలుగు విజయాలు సాధించాల్సి ఉంటుంది. ఇలాంటి టఫ్ సిట్యువేషన్ లో ధోనీ లేకపోవడం జట్టుకు ఒక లోటు అని చెప్పాలి. అయితే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ మళ్ళీ ఫామ్‌లోకి రావడం టీమ్ కు పెద్ద రిలీఫ్ ఇచ్చింది. గత రెండు మ్యాచుల్లో అతను 74, 67 పరుగులతో అజేయంగా నిలిచి జట్టును ముందుండి నడిపిస్తున్నాడు.కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ బ్యాటింగ్ స్టైల్ పై ఎరిక్ సైమన్స్ ప్రశంసల వర్షం కురిపించాడు. బ్యాటింగ్ మధ్య లో తాను చాలా ఏకాంతగా, తపస్సు చేసినట్లు ఆడతాడని, చాలా ప్రశాంతంగా కనిపిస్తూనే వికెట్లు కష్టంగా ఉన్నప్పుడు పోరాడుతాడని పేర్కొన్నాడు. మంచి వికెట్ల మీదే కాకుండా కష్టమైన పిచ్ లపై పరుగులు చేయడమే ఒక క్వాలిటీ బ్యాటర్ లక్షణమని, అతను కేవలం 22 బంతుల్లో 50 పరుగులు చేసినా సరే ఎవరూ నోటీస్ చేయలేనంత క్లీన్ గా అతని ఆట ఉంటుందని పేర్కొన్నాడు..

# బుమ్రా వరుస వైఫల్యాలు



2026 ఐపీఎల్ సీజన్ ముంబయి ఇండియన్స్ స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు పెద్దగా కలిసి రావడం లేదు. ముప్పావు వంతు సీజన్ ముగిసినా ఇప్పటిదాకా అతడి నుంచి ఆశించిన రేంజ్ పర్ఫార్మెన్స్ రాలేదు. ప్రపంచంలోనే టాప్ క్లాస్ బౌలరైన బుమ్రా ఇలా వరుసగా విఫలమవుతుండడంపై అభిమానులు కూడా ఆందోళన చెందుతున్నారు. అసలు అతడికి ఏమైందంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఫిట్‌నెస్ పరంగా ఎలాంటి ఇబ్బంది లేకపోయినా ఇలా బౌలింగ్ చేయడంపై అనేక సందేహాలు తలెత్తుతున్నాయి. ఈ క్రమంలో మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ దీనిపై స్పందించాడు. బుమ్రా ఈ సీజన్‌లో విఫలమవుతుండానికి గల కారణాలు వెల్లడించాడు.బుమ్రా ప్రయత్నంలో ఎలాంటి లోపం లేదని గావస్కర్ అన్నాడు. అతడు ప్రతీ మ్యాచ్‌లో ముందు వికెట్లు పడగొట్టడానికే కృషి చేస్తున్నాడని అన్నాడు. అయితే అతను మరీ ఎక్కువగా ప్రయత్నించడం వల్ల తన నేచురాలిటీని కోల్పోతున్నాడని గావస్కర్ అభిప్రాయపడ్డాడు. ఈ మేరకు తాజాగా ఐపీఎల్ ఓటీటీ పార్ట్‌నర్ జియోస్టార్‌లో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశాడు. “బుమ్రా తన అత్యుత్తమ ప్రదర్శననే ఇస్తున్నాడు. కానీ, అతడు మరీ ఎక్కువ అదనపు ప్రయోగాలు చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తోంది. అతడు వికెట్లు తీసే అవకాశాలను సృష్టిస్తున్నాడు. కానీ అతడికి కలిసిరావట్లేదు. ముఖ్యంగా బుమ్రాలో బౌలింగ్ వేగం కూడా తగ్గింది. అతడు ‘స్లో బాల్’ కు స్పెషలిస్ట్. అయితే స్లో బంతులు సంధించనప్పుడు లెంగ్త్ కాస్త మరీ ముందుకు పడుతోంది. ఇదివరకు బుమ్రా లైన్ అండ్ లెంగ్త్ సరిగ్గా ఉండేది” “ఇప్పుడు బంతి లెగ్ స్టంప్ వైపునకు జరుగుతోంది. సాధారణంగా బుమ్రా నో బాల్ వేయడు. కానీ ఈ సీజన్‌లో అతను ఇప్పటికే దాదాపు ఏడు నో బాల్స్ వేశాడు. బుమ్రా చేస్తున్న ప్రయోగాలు అతని లయను దెబ్బతీస్తున్నాయి. దీంతో కీలక దశలో అతడు ప్రభావం చూపించలేకపోతున్నాడు. చిన్న విషయాలను కూడా మరీ సంక్లిష్టంగా మారుస్తున్నాడు.

# ఐపీఎల్‌లో రోహిత్ శర్మ సరికొత్త చరిత్ర..!



భారత క్రికెట్ దిగ్గజం, ముంబై ఇండియన్స్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ ఐపీఎల్ చరిత్రలో మరో అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. వాంఖడే స్టేడియం వేదికగా జరిగిన ఉత్కంఠభరిత పోరులో రోహిత్ తన బ్యాటింగ్‌తో విరుచుకుపడటమే కాకుండా, అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాడిగా విరాట్ కోహ్లీని వెనక్కి నెట్టాడు. ప్రస్తుతం ఈ రికార్డు రేసు ఆసక్తికరంగా మారింది.సోమవారం లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్ రోహిత్ శర్మకు ఐపీఎల్ కెరీర్‌లో 277వ మ్యాచ్. ఈ మ్యాచ్‌తో ఆయన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ (276 మ్యాచ్‌లు) రికార్డును అధిగమించాడు. ప్రస్తుతం ఐపీఎల్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాళ్ల జాబితాలో చెన్నై సూపర్ కింగ్స్ దిగ్గజం ఎంఎస్ ధోనీ 278 మ్యాచ్‌లతో అగ్రస్థానంలో ఉన్నాడు. ధోనీ రికార్డుకు రోహిత్ కేవలం ఒక్క అడుగు దూరంలోనే ఉండటం విశేషం.ముంబై ఇండియన్స్ తుది జట్టులోకి తిరిగి వచ్చిన రోహిత్ శర్మ, తన పునరాగమనాన్ని ఘనంగా చాటుకున్నాడు. కేవలం 44 బంతుల్లోనే 84 పరుగులు సాధించి ప్రత్యర్థి బౌలర్లను ముప్పుతిప్పలు పెట్టాడు. ఇందులో 7 కళ్లు చెదిరే సిక్సర్లు, 6 ఫోర్లు ఉన్నాయి. 190.91 స్ట్రైక్ రేట్‌తో రోహిత్ ఆడిన ఈ ఇన్నింగ్స్ వంఖడే ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. తన ట్రేడ్‌మార్క్ పుల్ షాట్లు, రిస్ట్ ఫ్లిక్స్‌తో స్టేడియంను హోరెత్తించాడు.ప్రస్తుతం ఎంఎస్ ధోనీ 278 మ్యాచ్‌లతో మొదటి స్థానంలో ఉన్నప్పటికీ, ఆయన ఈ సీజన్‌లో పిక్క కండరాల గాయం కారణంగా ఇంకా బరిలోకి దిగలేదు. ఇదే తరుణంలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు వరుసగా మ్యాచ్‌లు ఆడుతుండటంతో, త్వరలోనే ధోనీని వెనక్కి నెట్టి వీరిద్దరూ అగ్రస్థానానికి చేరుకునే అవకాశం ఉంది. 39 ఏళ్ల వయసులోనూ రోహిత్ చూపుతున్న ఫిట్‌నెస్, ఫామ్ చూస్తుంటే, ఆయన మరిన్ని రికార్డులను తిరగరాయడం ఖాయంగా కనిపిస్తోంది. తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ భారీ స్కోరు సాధించింది. వెస్టిండీస్ స్టార్ నికోలస్ పూరన్ కేవలం 21 బంతుల్లో 63 పరుగులు చేసి ఇన్నింగ్స్‌కు ఊపునిచ్చాడు. ఆస్ట్రేలియా ఓపెనర్ మిచెల్ మార్ష్ 44 పరుగులు జోడించాడు. అయితే, ముంబై బౌలర్ కోర్బిన్ బాష్ ఒకే ఓవర్లో వీరిద్దరినీ అవుట్ చేసి బ్రేక్ ఇచ్చాడు. ఆ తర్వాత ఐడెన్ మార్క్రామ్ (31 నాటౌట్), హిమ్మత్ సింగ్ (40 నాటౌట్) రాణించడంతో లక్నో గౌరవప్రదమైన స్కోరు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో రోహిత్ శర్మ అందించిన మెరుపు ఆరంభంతో ముంబై విజయం సులువైంది. సూర్యకుమార్ యాదవ్ (12), తిలక్ వర్మ (11) తక్కువ పరుగులకే వెనుదిరిగినప్పటికీ.. నమన్ ధీర్ (23), విల్ జాక్స్ (10 నాటౌట్) సమయోచితంగా ఆడి జట్టును విజయతీరాలకు చేర్చారు. విల్ జాక్స్ సిక్సర్‌తో మ్యాచ్ ముగించడం విశేషం. అభిమానులకు కంటి నిండా వినోదాన్ని పంచుతోంది. రోహిత్ శర్మ ఫామ్‌లోకి రావడం ముంబై ఇండియన్స్‌కు కొండంత బలాన్ని ఇస్తుండగా, తదుపరి మ్యాచ్‌లలో ఆయన ధోనీ రికార్డును ఎప్పుడు దాటుతారోనని క్రికెట్ లోకం ఆసక్తిగా ఎదురుచూస్తోంది.

# మరో వివాదంలో భారత స్టార్ రెజ్లర్ వినేష్ ఫోగాట్



భారత స్టార్ రెజ్లర్ వినేష్ ఫోగాట్ మరో వివాదంలో చిక్కుకున్నారు. డోపింగ్ నిరోధక నిబంధనల్లో భాగంగా ‘వేర్ ఎబౌట్స్’ (అందుబాటులో ఉండే సమాచారం) విఫలమైనందుకు అంతర్జాతీయ టెస్టింగ్ ఏజెన్సీ ఆమెకు నోటీసులు జారీ చేసింది. 2025 డిసెంబర్ 18న ఔట్-ఆఫ్-కాంపిటీషన్ డోపింగ్ పరీక్ష కోసం అధికారులు ప్రయత్నించినప్పుడు వినేష్ ఫోగాట్ అందుబాటులో లేకపోవడాన్ని ఐటీఏ తీవ్రంగా పరిగణించింది. గత 12 నెలల్లో వినేష్ ఫోగాట్ ఇలా నిబంధనలు పాటించకపోవడం ఇదే మొదటిసారి. మే 4, 2026 నాటి అధికారిక సమాచారంలో ఈ విషయాన్ని రికార్డు చేసినట్లు ఏజెన్సీ స్పష్టం చేసింది.నిబంధనల ప్రకారం.. ఎంపిక చేసిన అథ్లెట్లు తాము ఎక్కడ ఉంటామో ముందే సమాచారం అందించాలి. తద్వారా డోపింగ్ నియంత్రణ అధికారులు ఎప్పుడైనా వచ్చి నమూనాలను సేకరిస్తారు. 2025 డిసెంబర్ 18న అధికారులు వినేష్ ఫోగాట్ కోసం వెళ్లగా.. ఆమె నిర్దేశించిన సమయానికి అక్కడ లేదు. ఆ సమయంలో తాను హర్యానా అసెంబ్లీ శీతాకాల సమావేశాలకు హాజరైనట్లు వినేష్ ఫోగాట్ వివరణ ఇచ్చారు. బెంగళూరు నుంచి చండీగఢ్‌కు ప్రయాణించడం వల్ల దినచర్య మారిపోయిందని.. అలాగే ఇటీవల పండంటి బిడ్డకు జన్మనివ్వడం వల్ల వ్యక్తిగత బాధ్యతలు పెరిగాయని ఆమె పేర్కొన్నారు. అయితే, తన ప్రయాణ వివరాలను ముందుగానే అప్‌డేట్ చేయడంలో వినేష్ నిర్లక్ష్యం వహించారని ఐటీఏ తేల్చి చెప్పింది.ప్రస్తుతానికి ఇది యాంటీ డోపింగ్ నిబంధనల ఉల్లంఘన కిందకు రాదు, కేవలం హెచ్చరి మాత్రమే. కానీ, వరల్డ్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ నిబంధనల ప్రకారం.. ఒక అథ్లెట్ 12 నెలల కాలంలో మూడు సార్లు ఇలా పరీక్షలకు అందుబాటులో లేకపోయినా లేదా సమాచారం ఇవ్వడంలో విఫలమైనా, దానిని నిబంధనల ఉల్లంఘనగా పరిగణిస్తారు. అటువంటి పరిస్థితిలో సదరు అథ్లెట్‌పై రెండేళ్ల వరకు నిషేధం విధించే అవకాశం ఉంటుంది. వినేష్‌కు ఇది మొదటి విఫల ప్రయత్నం కాబట్టి ప్రస్తుతం ఎలాంటి నిషేధం ఉండదు. 2024 పారిస్ ఒలింపిక్స్‌లో అధిక బరువు కారణంగా అనర్హతకు గురైన తర్వాత వినేష్ రిటైర్మెంట్ ప్రకటించి.. మళ్లీ గతేడాది డిసెంబర్‌లో రీ-ఎంట్రీ ఇస్తున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం ఆమె గోండాలో జరగనున్న నేషనల్ ఓపెన్ ర్యాంకింగ్ టోర్నమెంట్ ద్వారా తిరిగి పోటీల్లోకి దిగాలని భావిస్తున్నారు. ఈ క్రమంలో ఇలాంటి నోటీసులు రావడం ఆమె కెరీర్‌పై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ నోటీసుపై అడ్మినిస్ట్రేటివ్ రివ్యూ కోరడానికి ఐటీఏ ఆమెకు ఏడు రోజుల సమయం ఇచ్చింది. ఒకవేళ ఆమె సరైన ఆధారాలు చూపలేకపోతే, ఈ ‘మిస్డ్ టెస్ట్’ ఆమె రికార్డులో శాశ్వతంగా ఉండిపోతుంది.

# కోలుకుంటున్న నితీష్ కుమార్ రెడ్డి

ఐపీఎల్ 2026 సీజన్‌లో అద్భుత ఫామ్‌లో ఉన్న సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు ఊరటనిచ్చే వచ్చింది. ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి గాయంపై జట్టు హెడ్ కోచ్ డేనియల్ వెట్టోరీ కీలక అప్‌డేట్ ఇచ్చారు. గత మ్యాచ్‌లో అనారోగ్యం కారణంగా కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుతో ఆడని నితీష్, బుధవారం పంజాబ్ కింగ్స్‌తో జరగనున్న మ్యాచ్‌కు అందుబాటులోకి వచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని వెట్టోరీ వెల్లడించారు. “ఈ ఉదయం నేను నితీష్‌తో మాట్లాడాను, అతను ఇప్పుడు చాలా మెరుగ్గా ఉన్నాడు. ఈరోజు ప్రాక్టీస్ సెషన్‌లో కూడా పాల్గొంటాడు. రేపటి మ్యాచ్‌లో అతను ఆడతాడనే నమ్ముతున్నాం” అని కోచ్ మీడియాకు వెల్లడించారు. నితీష్ కుమార్ రెడ్డి గైర్హాజరీలో కేకేఆర్‌తో జరిగిన గత మ్యాచ్‌లో సన్‌రైజర్స్ భారీ ఓటమిని చవిచూసింది. నితీష్ స్థానంలో జట్టులోకి వచ్చిన స్మరణ్ రవిచంద్రన్ ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. బ్యాటింగ్, బౌలింగ్‌లో సత్తా చాటుతున్న నితీష్ జట్టులో ఉండటం ఎంతో కీలకమని కోచ్ అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా గత అక్టోబర్‌లో తొడ గాయం, మెడ నొప్పితో బాధపడిన ఈ యువ ఆటగాడు, ఇప్పుడు కోలుకుని జట్టుకు బలాన్ని ఇస్తుండటం విశేషం. ప్రస్తుతం



పాయింట్ల పట్టికలో పంజాబ్ కింగ్స్ 13 పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా.. సన్‌రైజర్స్ 12 పాయింట్లతో మూడో స్థానంలో కొనసాగుతోంది. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియం వేదికగా జరగనున్న ఈ మ్యాచ్ ఇరు జట్లకు ప్లే-ఆఫ్ బెర్త్ ఖరారు చేసుకోవడానికి అత్యంత కీలకం. ప్యాట్ కమిన్స్ సారథ్యంలోని హైదరాబాద్ జట్టు, పంజాబ్‌ను ఓడించి మళ్లీ విజయాల బాట పట్టాలని పట్టుదలగా ఉంది. నితీష్ కుమార్ రెడ్డి తిరిగి రావడం ఆరెంజ్ ఆర్మీకి పెద్ద ప్లస్ పాయింట్ కానుంది.

# పాండ్యా భవితవ్యంపై చర్చ..!



ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ముంబై ఇండియన్స్ జట్టుకు 2024లో కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టినప్పుడు హార్దిక్ పాండ్యాకు ముందున్న సవాళ్లు ఏంటో అతనికి బాగా తెలుసు. అంతకుముందు గుజరాత్ టైటాన్స్‌ను 2022లో విజేతగా, 2023లో రన్నరప్‌గా నిలిపి తన నాయకత్వ పటిమను నిరూపించుకున్నాడు. కానీ, ముంబైకి తిరిగి వచ్చాక పరిస్థితి పూర్తిగా మారిపోయింది. 2024 సీజన్‌లో ముంబై పట్టికలో అట్టడుగు స్థానంలో నిలవగా, 2025లో నాలుగో స్థానానికి చేరుకుని కాస్త మెరుగుపడింది. అయితే, ప్రస్తుత 2026 సీజన్ ముంబైని మరింత సంక్షోభంలోకి నెట్టింది. ఇప్పటివరకు ఆడిన 10 మ్యాచ్‌ల్లో కేవలం 3 విజయాలు మాత్రమే సాధించి, ప్లేఆఫ్స్ రేసు నుంచి దాదాపు నిష్క్రమించే స్థితికి చేరుకుంది. ‘ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్’ నివేదిక ప్రకారం, ముంబై ఇండియన్స్ యాజమాన్యం ఇప్పటికీ హార్దిక్ పాండ్యాకే మద్దతుగా నిలుస్తోంది. జట్టు వైఫల్యానికి అతని నాయకత్వమే కారణమని వారు భావించడం లేదు. దానికి బదులుగా, ఐపీఎల్‌లో మారుతున్న ఆట తీరుకు జట్టు త్వరగా అలవాటు పడలేకపోవడమే ప్రధాన కారణమని వారు విశ్లేషిస్తున్నారు. ముఖ్యంగా పవర్ ప్లేలో ఓపెనర్ల నుంచి లభించాల్సిన మెరుపు ఆరంభాలు, డెత్ ఓవర్లలో బౌలర్ల ప్రభావం తగ్గడం వంటి అంశాలే జట్టును దెబ్బతీశాయని మేనేజ్‌మెంట్ భావిస్తోంది. మరోవైపు, మాజీ క్రికెటర్ సైమన్ డౌల్ రాబోయే మెగా వేలం గురించి ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. “వచ్చే ఏడాది మీ కెప్టెన్ ఎవరు అనేది ముంబై ఆలోచించుకోవాలి. ఒకవేళ హార్దిక్ పాండ్యా కెప్టెన్‌గా కొనసాగకపోతే, అతన్ని వేలంలోకి వదిలేయడమే మంచిది. ఎందుకంటే, గత మూడు ఏళ్లుగా తను, తన జట్టు ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. అటువంటి వాతావరణంలో, కెప్టెన్సీ పోయిన తర్వాత అతను ఎలా ఆడతాడో చెప్పడం కష్టం” అని డౌల్ పేర్కొన్నాడు. కెప్టెన్సీ భారం తగ్గితే హార్దిక్ తన పాత ఫామ్‌ను తిరిగి సాధించగలరా అన్న ప్రశ్నకు డౌల్ స్పందిస్తూ.. “అది అతనికి స్వేచ్ఛను ఇవ్వవచ్చు లేదా నేను విఫలమయ్యాను అనే భావనను కలిగించవచ్చు. హార్దిక్ ఫిట్‌గా ఉంటే ప్రపంచంలోనే అత్యుత్తమ ఆల్ రౌండర్లలో ఒకడు.

# ఆర్. బాల్కీకి దాసరి జాతీయ అవార్డు ప్రదానం



దర్శకరత్న దాసరి నారాయణరావు జయంతిని పురస్కరించుకుని తెలుగు చలనచిత్ర దర్శకుల సంఘం (టీఎఫ్‌డీఏ) 'దర్శకుల దినోత్సవం' ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా 2026 సంవత్సరానికి గాను ప్రతిష్ఠాత్మక 'దాసరి జాతీయ పురస్కారాన్ని' ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు ఆర్. బాల్కీకి ప్రదానం చేశారు. అలాగే, 'కోర్ట్' చిత్రంతో విమర్శకుల ప్రశంసలు పొందిన యువ దర్శకుడు రామ్ జగదీశ్‌కు 'దాసరి డెబ్యూ డైరెక్టర్ అవార్డు'ను అందజేశారు. ఈ కార్యక్రమంలో భారత సినీ పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ముఖ్యంగా తమిళ, కన్నడ దర్శకుల సంఘాల ప్రతినిధులు, సినిమాటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు హాజరవడం విశేషం. అవార్డు అందుకున్న ఆర్. బాల్కీ మాట్లాడుతూ.. దాసరి వంటి మహనీయుడి జ్ఞాపకార్థం జరిగే కార్యక్రమంలో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. తెలుగు ప్రేక్షకుల సినిమా పట్ల ఉన్న అభిరుచి, అభిమానమే తెలుగు సినిమాను నేడు భారత చలనచిత్ర రంగానికి కేంద్రంగా నిలిపిందని ప్రశంసించారు. తెలుగు చిత్ర పరిశ్రమ ఇలాంటి మంచి కార్యక్రమాలను నిర్వహిస్తూ భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిస్తోందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మోహన్ బాబు, జయసుధ, జయప్రద వంటి సీనియర్ నటులు, పలువురు దర్శకులు పాల్గొన్నారు.

# నన్ను బెంగాల్ నుంచి గెంటేశారు..

## మమతా బెనర్జీపై స్టార్ డైరెక్టర్ సంచలన ఆరోపణలు




పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీపై 'ది కశ్మీర్ ఫైల్స్' ఫేమ్, బాలీవుడ్ స్టార్ డైరెక్టర్ వివేక్ అగ్నిహోత్రి చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశం అయ్యాయి. తన కశ్మీర్ ఫైల్స్ సినిమాను రాష్ట్రంలో ఆడకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. పైగా తనని పూర్తిగా రాష్ట్రంలో అడుగుపెట్టకుండా బహిష్కరించారని తెలిపారు. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో మమత నేతృత్వంలోని 'తృణమూల్ కాంగ్రెస్' ఘోర పరాజయం మూటగట్టుకున్న విషయం తెలిసిందే. స్వయంగా దీదీ సైతం భవానీపూర్‌లో ఎమ్మెల్యేగా ఓడిపోయారు. ఈ తరుణంలో అగ్నిహోత్రి వీడియో రూపంలో విడుదల చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. 'ది బెంగాల్ ఫైల్స్' చిత్రాన్నీ మమతా బెనర్జీ రాష్ట్రంలో నిషేధించారని అగ్నిహోత్రి ఆరోపించారు. చివరకు ట్రైలర్ లాంచ్‌ను సైతం అడ్డుకున్నట్లు పేర్కొన్నారు. తమపై దాడులు జరిగాయని, అనేక కేసులు నమోదయ్యాయని తెలిపారు. అయినా వెనకడుగు వేయకుండా ఎన్నికల సమయంలో 'బెంగాల్ ఫైల్స్' సినిమాను రహస్యంగా అనేక మందికి చూపించినట్లు వెల్లడించారు. తన పోరాటానికి తగిన ఫలితం దక్కిందని.. ఎట్టకేలకు ఎన్నికల్లో గొప్ప విజయం సాధించామని వ్యాఖ్యానించారు. ఇక నుంచి బెంగాల్‌లో ఎవరూ భయపడాల్సిన అవసరం లేదంటూ ఫలితాల అనంతరం విడుదల చేసిన వీడియోలో పేర్కొన్నారు.

# సెన్స్ ఆఫ్ హ్యూమర్ అంటే అల్లు అర్జునే!



మెగా కుటుంబంలో కోడలిగా అడుగుపెట్టిన తర్వాత కూడా తనకంటూ ప్రత్యేక గుర్తింపును కొనసాగిస్తున్నారు హీరోయిన్ లావణ్య త్రిపాఠి. అందాల రాక్షసితో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చి, తన సహజ నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్న లావణ్య, కెరీర్ ప్రారంభం నుంచే కథా ప్రధాన సినిమాలకు ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగారు. తర్వాత పలు సక్సెస్‌ఫుల్ సినిమాల్లో నటించిన ఆమె, మిస్టర్ సినిమా టైమ్ లో తన కో యాక్టర్ వరుణ్ తేజ్ తో ఏర్పడిన స్నేహం, తర్వాత ప్రేమగా ఆ తర్వాత వివాహ బంధంగా మారింది. పెళ్లి తర్వాత కూడా లావణ్య సినిమాల్లో కొనసాగుతూ వస్తున్నారు. ప్రస్తుతం లావణ్య ప్రధాన పాత్రలో తెరకెక్కిన సతీ లీలావతి సినిమా రిలీజ్ కు సిద్ధమవుతోంది. ఆనంది ఆర్ట్స్ సమర్పణలో డైరెక్టర్ తాతినేని సత్య తెరకెక్కించిన ఈ సినిమా మే 8న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే రిలీజైన ట్రైలర్ మంచి రెస్పాన్స్ ను రాబట్టగా, ఈ సినిమాతో లావణ్య మరోసారి తన నటనతో ఆకట్టుకునే అవకాశముందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ట్రైలర్‌ను మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ రిలీజ్ చేయడం కూడా సినిమాపై హైప్‌ను పెంచింది. ఇది మెగా కుటుంబం నుంచి లావణ్యకు లభిస్తున్న మద్దతుకు నిదర్శనంగా చెప్పొచ్చు. ఇక వ్యక్తిగతంగా మెగా మరియు అల్లు కుటుంబ సభ్యులతో లావణ్యకు మంచి అనుబంధం ఉన్న విషయం తెలిసిందే. లావణ్య ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. సెన్సాఫ్ హ్యూమర్ విషయంలో ఎవరి నుంచి నేర్చుకోవాలనుకుంటారనే ప్రశ్నకు లావణ్య ఎలాంటి సందేహం లేకుండా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పేరును ప్రస్తావించారు. ఆయనకు ఉన్న టైమింగ్, సెన్సాఫ్ హ్యూమర్ తనకు చాలా ఇష్టమని, అలాంటి క్వాలిటీ ఎవరికైనా ఉండాలి అనిపిస్తుందని ఆమె పేర్కొన్నారు.

# జులై నుంచి సెట్స్‌పైకి చరణ్-సుకుమార్ సినిమా!

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తన అభిమానులకు ఒకేసారి రెండు పెద్ద శుభవార్తలు అందించారు. ఒకవైపు ఆయన నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'పెద్ది' విడుదలకు సిద్ధమవుతుండగా, మరోవైపు టాలీవుడ్‌లో సంచలనాలు సృష్టించిన 'రంగస్థలం' కాంబినేషన్ మళ్లీ సెట్స్ మీదకు వెళ్లేందుకు ముహూర్తం ఖరారైంది. దర్శకుడు సుకుమార్‌తో చరణ్ చేయబోతున్న కొత్త సినిమా రెగ్యులర్ షూటింగ్ ఈ ఏడాది జులై నుంచి ప్రారంభం కానుంది. ఈ వార్తతో మెగా అభిమానుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.

ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ భారీ చిత్రంపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. 'రంగస్థలం' వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత ఈ క్రేజీ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో దర్శకుడు సుకుమార్ స్క్రిప్ట్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. పక్కా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రానికి సంబంధించిన స్క్రిప్ట్ పనులు ఇప్పటికే పూర్తయ్యాయని, ప్రస్తుతం తుది మెరుగులు దిద్దుతున్నారని సమాచారం. జులైలో రెగ్యులర్ చిత్రీకరణ ప్రారంభించనున్నట్లు మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలలో ఒకరైన చెర్రీ స్వయంగా ధ్రువీకరించారు. 'రంగస్థలం'కు బ్లాక్‌బస్టర్ ఆల్బమ్ అందించిన దేవిశ్రీ ప్రసాద్ ఈ చిత్రానికి కూడా సంగీతం అందిస్తుండటం విశేషం.

2018లో వచ్చిన 'రంగస్థలం' రామ్ చరణ్ కెరీర్‌లోనే ఒక మైలురాయిగా నిలిచిపోయింది. చిట్టిబాబు పాత్రలో చరణ్ నటన విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఆ చిత్రం బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించడమే కాకుండా జాతీయ అవార్డును కూడా గెలుచుకుంది. అందుకే 'ఆర్‌సీ 17' ప్రాజెక్ట్‌పై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. సుకుమార్ ఈసారి ఎలాంటి కొత్త ప్రపంచాన్ని సృష్టిస్తారోనని అందరూ ఎదురుచూస్తున్నారు.



# నేను డబ్బు మనిషిని కాదు .. ఇష్టం లేని పని చేయను: ఎల్బీ శ్రీరామ్

ఎల్బీ శ్రీరామ్ .. తెలుగు తెరపై రచయితగా .. నటుడిగా తనదైన హాస్యాన్ని పరిగెత్తించిన ప్రతిభాశాలి. ఆయన బాడీ లాంగ్వేజ్ ను .. డైలాగ్ డెలివరీని ప్రేక్షకులు ఇష్టపడుతూ ఉంటారు. 'సుమన్ టీవీ'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో, ఆయన తన కెరియర్ గురించిన అనేక విషయాలను గురించి ప్రస్తావించారు. "రచయితగా ఉన్న నన్ను, నటుడిగా ఎక్కడికో తీసుకెళ్లి నిలబెట్టింది ఈవీవీ సత్యనారాయణ గారు. ఆయన చలవే ఇది" అన్నారు.

"రచయితగా నా స్పీడ్ చూసి మా ఇంట్లో వాళ్లే చాలా కంగారు పడ్డారు. మున్ముందు వచ్చే సినిమాలకు ఏం రాస్తాడు? అని మా పెద్దన్నయ్య వాళ్లు టెన్షన్ పడేవాళ్లు. నేను మాత్రం అదే తపనతో దూసుకుపోయేవాడిని. నటుడిగా 500 సినిమాలు చేసి ఉంటాను. ఆ తరువాత ఎక్కువగా తెరపై కనిపించడం లేదు. నటుడు తెరపై కనిపిస్తూ ఉంటేనే ఆడియన్స్ గుర్తుపెట్టుకుంటారు. ఎందుకు కనిపించడం కాలేదని ఆలోచన చేసేంత తీరిక ఎవరికీ ఉండక పోవచ్చు. అందుకే షార్ట్ ఫిలిమ్స్ చేసుకుంటున్నాను" అని అన్నారు.





# ప్రభాస్ సినిమా షూటింగ్..

## ఘోర ప్రమాదం.. ఒకరి మృతి

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న పీరియాడిక్ వార్ డ్రామా 'ఫౌజీ' సెట్స్‌లో విషాదం నెలకొంది. ఈ ఉదయం షూటింగ్ నిమిత్తం వెళ్తున్న యూనిట్ సభ్యుల కారు హైదరాబాద్ శివార్లలోని అబ్దుల్లాపూర్ మెట్ వద్ద ప్రమాదానికి గురైంది. కారు అదుపు తప్పి డివైడర్‌ను బలంగా ఢీకొట్టడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మరణించగా, మరో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను వెంటనే చికిత్స కోసం సమీప ఆసుపత్రికి తరలించారు. సినిమా షూటింగ్ పనుల్లో బిజీగా ఉన్న సమయంలో తమ సహచరుడు మరణించాడనే సమాచారంతో చిత్ర యూనిట్ తీవ్ర దిగ్భ్రాంతికి లోనైంది. మరోవైపు, సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. భారీ అంచనాలతో రూపొందుతున్న ఈ సినిమా యూనిట్‌లో ఈ ఘటన విషాద ఛాయలను నింపింది. మృతుడి కుటుంబానికి చిత్ర బృందం తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసింది.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com